Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు


Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 118 Issue No :118 | గురువారం Thursday | జనవరి 08, 2026 08 JANUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : శ్రీలంక సమీపంలోని ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా బలపడిందని, ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ బుధవారం నాటికి నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం వెల్లడించింది.


- మిగతా 2లో..

### నీటి విషయంలో రాజకీయాలు చేయొద్దని

# తెలంగాణను కోరుతున్నా

## సీఎం చంద్రబాబు

- సముద్రంలోకి పోతున్న నీటిని ఎవరైనా వాడుకోవచ్చన్న చంద్రబాబు
- కొందరు మాట్లాడుతున్న మాటలు తనకు అర్థం కావడం లేదని వ్యాఖ్య
- రెండు రాష్ట్రాల మధ్య విరోధాలు పెంచొద్దని హితవు
- వైసీపీ అక్రమాలపై దర్యాప్తు చేస్తున్నామని వెల్లడి
- రాయలసీమ ఎత్తిపోతలపై ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపాటు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు ఈరోజు పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడుతూ తెలంగాణతో నీటి వివాదాలపై సున్నితంగా, స్పష్టంగా స్పందించారు.గోదావరి నదిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, సముద్రంలోకి పోతున్న నీటిని ఎవరైనా వాడుకోవచ్చని చంద్రబాబు అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు అభ్యంతరం చెప్పడం సరికాదని, నీటి విషయంలో రాజకీయాలు చేయొద్దని తెలంగాణను కోరారు. "తెలుగు జాతి ఒక్కటే... ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. రెండు రాష్ట్రాల మధ్య విరోధాలు పెంచుకుని ఇతరులు ఆనందించే పరిస్థితి రావొద్దు" అని హితవు పలికారు.కొందరు మాట్లాడుతున్న మాటలు వింటుంటే... ఆ రాజకీయాలేమిటో తనకే అర్థం కావడం లేదని చంద్రబాబు అన్నారు. గోదావరి నది పైభాగంలో దేవాదుల ఉందని.దేవాదుల నుంచి నీళ్లు వస్తే కింద ఉన్న పోలవరానికే వస్తాయని, కిందికి వచ్చే నీళ్లకు అభ్యంతరం చెబితే అర్థమేమీ ఉండదని అన్నారు.

2 పేజీలో..

తాము ఎప్పుడూ దేవాదులకు వ్యతిరేకం కాదని, తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టు కడుతున్నప్పుడు కూడా అభ్యంతరం చెప్పలేదని గుర్తు చేశారు. నీళ్ల పొదుపు చేస్తే తెలంగాణకూ లాభమేనని, మిగులు నీటిని శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో నిల్వ చేసుకోవచ్చని సూచించారు. కృష్ణా నదిలో నీళ్లు తక్కువగా ఉండటంతో పైన ప్రాజెక్టులు కడితే నష్టమని, కానీ గోదావరి డెల్టాను కాపాడుకుని కృష్ణా-గోదావరి అనుసంధానం చేస్తే ఇబ్బంది ఉండదని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై కొందరు చేస్తున్న వ్యాఖ్యల్లో అర్థం లేదని, అబద్ధాలను వందసార్లు చెబితే నిజమవుతుందని అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

### గ్రీన్‌ల్యాండ్ స్వాధీనం కోసం

## ట్రంప్ యత్నం



వాషింగ్టన్ : వెనిజులా అధ్యక్షుడు మదురోను నిర్బంధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారు. గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు అవసరమైన ఎంపికలపై అధ్యక్షుడు ట్రంప్, ఆయన బృందం చర్చిస్తోందని వైట్‌హౌస్ మంగళవారం ప్రకటించింది. లక్ష్యన్ని సాధించేందుకు 'మిలటరీ'ని ప్రయోగించడాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను అడ్డుకునేందుకు గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవడం అమెరికా జాతీయ భద్రతా ప్రాధాన్యతగా ట్రంప్ భావిస్తున్నారని జాతీయ మీడియా ప్రశ్నలకు ప్రతిస్పందనగా వైట్‌హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది.

2 పేజీలో..



## ఢిల్లీని వణికిస్తోన్న చలి

న్యూఢిల్లీ : ఢిల్లీలో గాలి నాణ్యతలు పడిపోయాయి. చలి తీవ్రత కూడా పెరిగింది. ఈరోజు ఉదయం, మధ్యాహ్నం దట్టమైన పొగమంచు కురవడంతో భారత వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్‌ని జారీ చేసింది. బుధవారం ఉదయం ఢిల్లీలో ఎక్యూఐ 336 స్థాయి వద్ద నమోదైంది. దీంతో వీటి స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) వెరీ పూర్ కేటగిరీలో వర్గీకరించింది. నెహ్రూ నగర్‌లో ఎక్యూఐ 360 స్థాయిలు నమోదయ్యాయి. 21 పర్యవేక్షణా కేంద్రాల్లో ఎక్యూఐ స్థాయిలు వెరీ పూర్, 14 కేంద్రాల్లో పూర్ కేటగిరీలో ఎక్యూఐ స్థాయిలు నమోదయ్యాయని సిపిసిబి పేర్కొంది.



### రాజధానిలోపలు ప్రాజెక్ట్‌లకు ప్రారంభమైన

## ల్యాండ్ పూలింగ్

**వడ్డమాను,ఎండ్రాయిలో మంత్రి నారాయణకు ఘన స్వాగతం పలికిన రైతులు**

- ఎమ్మెల్యేలు శ్రావణ్ కుమార్,భాష్యం ప్రవీణ్‌తో కలిసి ఆయా గ్రామాల్లో మంత్రి నారాయణ పర్యటన
- ల్యాండ్ పూలింగ్ కాంపిటెంట్ అథరిటీ కార్యాలయాలు ప్రారంభించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించిన మంత్రి
- తమ భూములను ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చేందుకు అంగీకారం తెలియజేస్తూ ఫారం - 1ను మంత్రి నారాయణకు అందజేసిన పలువురు రైతులు
- ఎండ్రాయిలో ఒకేరోజు 400 ఎకరాలు భూమిని ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చిన రైతులు
- సీఎం గారి సూచనతో కొత్తగా ల్యాండ్ పూలింగ్ ద్వారా భూమిలిచ్చే రైతు కుటుంబాలకు 1.5 లక్షల రుణమాఫీ ప్రకటించిన మంత్రి నారాయణ
- రైతుల కౌలు పెంచేందుకు ముఖ్యమంత్రి ప్రాథమికంగా అంగీకరించారని వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : రాజధానిలో కొత్తగా ల్యాండ్ పూలింగ్ కు భూములిచ్చే రైతు కుటుంబాలకు లక్షన్నర వరకూ రుణమాఫీ చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు.500 కోట్ల మేర భారం పడుతున్నప్పటికీ సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి చెప్పారు.

2 పేజీలో..

### 2026 డిసెంబరు నాటికి

## బందరు పోర్టు పూర్తి

**మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి**

- కృష్ణా జిల్లా కలెక్టరేట్లో బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్ పనులపై మంత్రులు, బి.సి.జనార్ధన్ రెడ్డి, కొల్లు రవీంద్ర సమీక్ష



2 లో..

ప్రజాభూమి ప్రతినిధి,కలక్టరేట్/ కృష్ణా : బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్‌లను పూర్తి చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి తెలిపారు. గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రతో కలసి కృష్ణా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్ అధికారులు, మేఘా ఇంజనీరింగ్ సంస్థ ప్రతినిధులతో బుధవారం సమీక్షంచారు.

## మిర్చి ధరల స్థిరీకరణకు ముందస్తు చర్యలు

**మిరప రైతులకు భరోసా....ఇ-క్రాప్ 100% అమలుకు చర్యలు**

- రసీదులు, మౌలిక వసతులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- మిర్చి సీజన్‌పై ముందస్తు సమీక్ష సమావేశంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : మిర్చి ధరల విషయంలో గతేడాది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో, ఈసారి అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడానికి సమీక్ష సమావేశం నిర్వహించామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గుంటూరులోని వ్యవసాయ మార్కెటింగ్ కార్యాలయంలో మిర్చి ధరలపై నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఈ ఏడాది మిర్చి ధరలు ఆశాజనకంగా ఉన్నాయని చెప్పారు.

గతేడాది ధరలు అధికంగా ఉండటంతో రైతులు విపరీతంగా మిర్చి సాగు చేశారని, దాని ప్రభావంతో మార్కెట్లో సమస్యలు ఏర్పడ్డాయని వివరించారు. ఎంత విస్తీర్ణంలో మిర్చి సాగు చేస్తే ధరలు నిలకడగా ఉంటాయో రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టంగా సూచించారని మంత్రి తెలిపారు.

గత ఏడాది క్వింటాల్ కు రూ.11,750 మద్దతు ధర ఉందని చెప్పారు. ఈ ఏడాది 44 శాతం వరకు ఉత్పాదకత తగ్గిందన్నారు. క్రయ విక్రయాలకు అనుకూల వాతావరణం ఏర్పాటుకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గత ఏడాది 1.96 లక్షల హెక్టార్లలో పండించడం జరిగిందని, ఈ ఏడాది 1.06 లక్షల హెక్టార్లలో పండించడం జరిగిందని వివరించారు.

2 లో



## ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉచిత సలహాలు

- అవేవీ పట్టించుకోకుండా భారత్ భద్రతపై దృష్టి
- విదేశాంగమంత్రి జైశంకర్ వ్యాఖ్య

వివరాలు 2లో..

## ఏపీలో టాటా పవర్ భారీ పెట్టుబడి..


**రూ. 6,675 కోట్లతో నెల్లూరులో సోలార్ యూనిట్**

- 10 గిగావాట్ల ఇంగాట్, వేఫర్ తయారీ కేంద్రం ఏర్పాటు
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర పెట్టుబడుల మండలి ఆమోదం
- ప్రత్యక్షంగా 1,000 మందికి ఉద్యోగ అవకాశాలు
- ఇది ఏపీపై విశ్వాసానికి నిదర్శనమన్న మంత్రి నారా లోకేశ్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : భారీ పెట్టుబడిపై రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. "ఆంధ్రప్రదేశ్‌లో టాటా గ్రూప్ మరో చారిత్రక పెట్టుబడి పెట్టడం గర్వంగా ఉంది. మా ప్రభుత్వ పాలనా స్థిరత్వం, మౌలిక వసతులు, స్వచ్ఛ ఇంధన తయారీకి ఇస్తున్న ప్రాధాన్యతపై ఉన్న విశ్వాసానికి ఇది నిదర్శనం.

2 పేజీలో..





## అమర్త్యసేన్‌కి ఎన్నికల కమిషన్ నోటీసులు

కోల్‌కతా : ప్రముఖ ఆర్థికవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్‌కి భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ) బుధవారం నోటీసులు పంపింది. పశ్చిమబెంగాల్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కి సంబంధించి బుధవారం ఉదయం వార్డ్ బిఎల్ఓ అమర్త్యసేన్ నివాసం 'శాంతినికేతన్'లో నోటీసు ఇచ్చారు. జనవరి 16న ఆయన నివాసంలో చేపట్టనున్న విచారణకు హాజరుకా వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. "మీ డిక్లరేషన్ ప్రకారం.. మీకు మరియు మీ తల్లిదండ్రులకు మధ్య వయస్సు వ్యత్యాసం 15ఏళ్ల కంటే తక్కువని, ఇది సాధారణంగా ఊహించనిదని, చివరి ఎస్ఐఆర్ జాబితా విడుదల లోపు డాక్యుమెంటేషన్ ద్వారా నిర్ధారించాలి" అని పేర్కొంది. అమర్త్యసేన్ పశ్చిమబెంగాల్‌లోని బిర్భూమ్ జిల్లాలోని బోల్పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటరుగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన విదేశాల్లో ఉన్నారు.

# సంపాదకీయం

## ప్రపంచ మనుగడకు సవాల్‌గా ట్రంప్ !



అమెరికా ఇతర దేశాల మీద దాడిచేస్తే...కారణాలు ఉంటాయి. కానీ ఇతర దేశాలు దాడి చేస్తే అది తప్పంటాడు. ఎవరి కారణాలు వారికి ఉంటాయి. అయితే ట్రంప్ రెండోసారి అధ్యక్షుడు అయ్యాక టెంపరితనం పెరిగింది. ప్రపంచంలో పెద్దన్న పాత్ర పోషించాలని చూస్తున్నారు. సామ్రాజ్యవాద విస్తరణ కాంక్ష కనిపిస్తోంది. తన కనుసన్నల్లో అన్ని దేశాలు నడవాలన్న నిరంకుశ రాజరికం కనిపిస్తోంది. ఏ దేశం కూడా తన కనుసన్నల్లోనే నడవాలను హుంకరిస్తున్నారు. పన్నుల టారిఫ్‌లతో విరుచుకు పడుతున్నారు. మొత్తంగా రెండురకాలుగా ట్రంప్ ప్రపంచాన్ని గిప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్నారు. చెప్పినట్లు వింటే టారిఫ్‌ల బాదుడు ఉండదు. చెప్పినట్లు వినకుంటే టారిఫ్‌లు విధిస్తున్నారు. ఈ క్రమంలో చైనా,భారత్ వంటి దేశాలపై పన్నులతో విరుచుకు పడుతున్నారు. ఇలా కాని పక్షంలో బడిత ఉన్నోడిదే బర్రె అనే సామెతలో వెనిజువెలా లాంటి దేశాలపై సైనిక దాడికి దిగుతున్నాడు. ఇప్పటికే ఇరాన్, ఖతార్, సిరియాలపై విరుచుకుపడి బాంబులు వేశారు. వెనెజువెలాను తామే పాలిస్తామని చెప్పడం ఏరకమైన న్యాయం అన్నది అర్థం కాదు. ప్రపంచంలో సైనిక పాటవశక్తి ఉంటే ఏ దేశం మీదయినా దాడి చేయవచ్చా అన్న సందేహాలు వస్తున్నాయి. అలా అయితే మన దేశం నుంచి విడిపోయిన పాక్, బంగ్లా దేశ్‌లపై మనం కూడా దాడి చేసి భారత్‌లో కలిపేసుకుని, అఖండ భారత్ కలను సాకారం చేసుకోవచ్చు. అందుకు కొన్నిదేశాల మద్దతు అంటే, అమెరికాను ఎదిరించే దేశాల మద్దతు కూడగడితే చాలన్నమాట. భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న పాక్‌కు బుద్ధి చెప్పేందుకు దాడి చేస్తే అడ్డుకోవాలని ట్రంప్ చూశారు. తానే పాక్, భారత్ యుద్ధాన్ని ఆపానని అంటాడు. ఉక్రెయిన్, రష్యాల మధ్య యుద్ధం వద్దని పెత్తనం చెలాయిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేయవద్దని అంటాడు. ఇలా ట్రంప్ తన తలకెక్కిన అహంకారంతో వ్యవహరి స్తున్నాడు. నిజానికి ఇప్పుడు భారత్ బంగ్లాదేశ్‌పై దాడి చేయాలి. అక్కడ మైనార్టీ హిందువులను ఊచకోత కోస్తున్నందుకు కలగచేసుకోవాలి. కానీ ఇది అంతర్జాతీయ సమస్య అవుతుంది. అదే అమెరికా వెనెజువెలాపై దాడిచేసి, ఆ దేశ అధ్యక్షుడిని పట్టుకుని వెళితే ఏ దేశం కూడా అడ్డుకోలేక పోయింది. దీంతో లాటిన్ అమెరికాలోని వెనిజులా ప్రస్తుతం ఒక విచిత్ర పరిస్థితిలో ఉంది. జనవరి మూడవ తేదీన రాజధాని కారకాస్ పై దాడి చేసిన అమెరికా నిద్రలో ఉన్న అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణి సిసిలీ ఫ్లోర్స్‌ను కిడ్నాప్ చేసి ఏకంగా అ÷-ఎరికాకే తీసుకుపోయింది. నార్కో టెర్రరిస్టు అని అభియోగం మోపి న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టింది. తాను వెనిజులా అధ్యక్షుడినని, ఎలాంటి నేరం చేయలేదని మదురో కోర్టులో చెప్పాడు. తదుపరి ఏం జరుగుతుందో తెలియదు. తామే వెనిజులాను నడిపిస్తామని ట్రంప్ ప్రకటించాడు. అంతర్జాతీయ సంస్థలు ఏం చేస్తున్నాయో తెలియడం లేదు. ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగజ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక తమకు సహకరిం చకపోతే మదురో కంటే ఎక్కువగా అనుభవించాల్సి వస్తుందని ట్రంప్ ఆమెను కూడా బెదిరించాడు. అయితే అంతర్జాతీయంగా వస్తున్న సమాచారం మేరకు . వెనిజులా లోని చమురు నిక్షేపాలను ఆక్రమించుకోవడం అమెరికా ఎత్తుగడగా ఉంది.. అమెరికా చర్యను ఐరాస ఖండించింది. మదురోను ఎలా పట్టుకున్నారు, అందుకు అనుసరించిన పద్ధతేమిటి అనే అంశాలు ఎలా ఉన్నా ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకోవాల్సిన అవసరం మాత్రం ఉంది. దీనిపై ప్రపంచ దేశాలను కూడాగట్టాల్సి ఉంది. ముదురో అపహరణ సమయంలో జరిగిన ప్రతిఘటనలో 80 మంది మరణించారని, వారిలో 32 మంది క్యూబన్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మన్ నియంత అడాల్ఫ్ హిట్లర్ కూడా యూదుల మారణకాండకు పాల్పడ్డాడు. నరమేధం సృష్టించాడు. గ్యాస్ ఛాంబర్‌లు పెట్టి లక్షల మందిని పొట్టన పెట్టుకున్నాడు. అనేక దేశాలను ఆక్రమించుకుంటూ పోయినా ప్రజాస్వామిక ముసుగు వేసుకున్న దేశాలేవీ అడ్డుకోలేదు. అప్పట్లో అమెరికా ఆయుధాలు కూడా అందించింది. అయితే రష్యా అధినేత స్టాలిన్ నాయకత్వంలో ప్రతిఘటించిన తరవాతనే హిట్లర్ ఆత్మహత్య చేసుకొని దిక్కులేని చావు చచ్చాడు. ఇండియాలో కూడా బ్రిటిషర్లు ఇలాగే వ్యవహరించాలరు. అంతకు ముందు మొగలులు కూడా దాడులు చేసి హిందూ ఆలయాలను ధ్వంసం చేసి ప్రజలను ఊచకోత కోశారు. మతమార్పిళ్లు చేశారు. తెలంగాణలో నైజాం నిరంకుశ రజాకార్లు కూడా ప్రజలను ఊచకోత కోశారు. ఇవన్నీ కూడా హిట్లర్‌ను మించి జరిగాయి. కాశ్మీర్‌లో మారణహోమం చూశాం. మతమార్పిళ్లు చూశాం. ఊచకోతలు చూశాం. ఇకపోతే దేశాన్ని ముక్కలు చేసేలా బ్రిటిషర్లు కుట్రలు చేశారు. అయితే ఇప్పుడు ప్రపంచ వ్యవస్థ మారంది. ఆధునిక ప్రపంచంలో ఇటీవల ఉక్రెయిన్‌పై రష్యా దాడిని, ఇప్పుడు వెనిజువెలాపై అమెరికా దాడిని చూస్తున్నాం. ఈ రెండు దేశాలు సైనికంగా బలంగా ఉండడంతో తమను ఎవరేమీ చేయలేరన్న ధీమాతో దాడులకు తెగించారు. చరిత్రను చూస్తే ప్రజాస్వామ్యం, మానవ హక్కుల గురించి ప్రపంచానికి నిత్యం నీతిసూత్రాలను బోధించే అమెరికా అడుగడుగునా వాటిని ఉల్లంఘించడం చూస్తున్నాం. తమ దారికి రాని వారిని ఏం చేస్తామో ఇది ప్రారంభం మాత్రమే అని మదురో అపహరణ తరువాత ట్రంప్ చెప్పాడంటే రానున్న రోజుల్లో ఇంకా ఎన్ని దాడులు చూడాల్సి వస్తుందో, ప్రపంచానికి ఎలాంటి ముప్పరానుందో అన్నది ప్రపంచ దేశాలు ఆలోచించాల్సి ఉంది. ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ రూపంలో ఉన్న అమెరికన్ ఫాసిస్టు శక్తిని నిలువరించేది ఎవరనేదే కాలమే చెప్పాలి. తమ తదుపరి లక్ష్యం మెక్సికో, కొలంబియా, క్యూబా అని కూడా ట్రంప్ చెప్పాడు. ట్రంప్ సామ్రాజ్య విస్తరణ కాంక్ష వెనిజులా ఉదంతం స్పష్టం చేసింది. అంతకు ముందు డెన్మార్క్ స్వయంపాలిత గ్రీన్‌లాండ్ తమకు కావాలని చెప్పిన సంగతి తెలిసిందే. అది కూడా త్వరలోనే స్వాధీనం చేసుకునేదాకా వదిలేట్టుగా లేడు. కెనడాను కూడా ఇలాగే బెదరించాడు. ఏది కావాలంటే దాన్ని స్వాధీనం చేసుకొనే ట్రంప్ తరహా సామ్రాజ్యవాదం ముదరితే మళ్లీ బ్రిటిష్ తరహా సామ్రాజ్యం అమెరికా ప్రారంభిస్తుందా అన్న ఆందోళన

## ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉచిత సలహాలు



**న్యూఢిల్లీ :** పాకిస్థాన్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో పశ్చిమ దేశాలు కపటత్వం ప్రదర్శించడంపై విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు వేల మైళ్ల దూరంలో ఉన్న ఆ దేశాలు ఉద్రిక్తతల సమయంలో ఆందోళన చెందినట్లు చెప్పాయని.. కానీ అవేవీ తమ సొంత ప్రాంతంలో జరుగుతున్న వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. లక్సెంబర్గ్‌లోని భారత కమ్యూనిటీ సభ్యులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సాయం చేయాలనుకునే వారితో కలిసి పని చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంటుందని జైశంకర్ పేర్కొన్నారు. అదే.. పాకిస్థాన్‌లా ప్రవర్తిస్తే మాత్రం వాటికి అలాగే సమాధానం చెబుతామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలు దేనిని ఏమేరకు ప్రభావితం చేస్తాయో చెప్పడం కష్టమన్నారు. ఆలోచన లేకుండా ఎక్కడో దూరంగా కూర్చొన్నవారు.. ఉచిత సలహాలు ఇస్తున్నారని, అవి కొన్నిసార్లు స్వార్థంగా, నిర్లక్ష్యంగా ఉంటున్నాయన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు తమ స్వార్థం కోసం మాత్రమే పని చేస్తున్నాయన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎలా వ్యవహరించాలనే దానిపై పలు దేశాలు భారత్‌కు సలహాలు ఇచ్చాయన్నారు. కానీ అవేవీ పట్టించుకోకుండా దేశ భద్రత కోసం భారత్ ముందుకుసాగిందన్నారు.

### రాజధానిలోపలు ప్రాజెక్ట్‌లకు ప్రారంభమైన

# ల్యాండ్ పూలింగ్



దీంతో పాటు భూములిచ్చే రైతులకు ప్రస్తుతం మార్కెట్ అవసరాలకు అనుగుణంగా కౌలు రేట్లు పెంచేందుకు కూడా సీఎం సూత్రప్రాయంగా అంగీకరించారని చెప్పారు..రైతుల తరపున సీఎం చంద్రబాబుకు మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలిపారు.అమరావతి విస్తరణలో భాగంగా కొత్తగా చేపట్టే ప్రాజెక్ట్ లకు ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను మంత్రి నారాయణ ప్రారంభించారు.అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు,ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ,రైల్వే లైన్,రైల్వే ట్రాక్ కోసం అమరావతి,తుళ్లూరు మండలాల్లోని 7 రెవెన్యూ గ్రామాల్లో మొత్తం 16,666.57 ఎకరాల భూమిని భూసమీకరణ ద్వారా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది...దీనికి కేబినెట్ కూడా ఆమోదం తెలిపింది.బుధవారం ఉదయం గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వడ్డమానులో స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తో కలిసి ల్యాండ్ పూలింగ్ కాంపిటెంట్ అథరిటీ కార్యాలయాన్ని ప్రారంభించి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను మంత్రి ప్రారంభించారు.గ్రామానికి వచ్చిన మంత్రి నారాయణకు రైతులు ఘన స్వాగతం పలికారు...గ్రామంలోని రైతులతో సమావేశం ఏర్పాటుచేసి వారి వద్ద నుంచి అంగీకార పత్రాలను తీసుకున్నారు మంత్రి.రైతులు మైనేని సత్యనారాయణ 4.01 ఎకరాలు,వడ్లమూడి శ్రీలక్ష్మి 4.22 ఎకరాలు,సాయి తరుణ్ 1.75 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చేందుకు తమ అంగీకారం తెలుపుతూ ఫారం -1 ను అందజేసారు..వడ్డమానులో 1768.01 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకుంటామన్నారు...గతంలో మాస్టర్ ప్లాన్ రూపకల్పన తో పాటు ఇతర కారణాలతో పనులు ప్రారంభం ఆలస్యం అయిందన్నారు..ఎన్నికలకు కేవలం ఏడాదిననర ముందు మాత్రమే పనులు ప్రారంభం కావడంతో పనులు పూర్తి కాలేదన్నారు..అయితే గత ప్రభుత్వం రైతులను అనేక ఇబ్బందులు పెట్టిందని....కానీ ప్రస్తుతం అమరావతి పనులన్నీ వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.రాజధానిలో ప్రస్తుతం 55వేల కోట్ల విలువైన పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ వివరించారు..4026 నివాసాలతో పాటు రోడ్ల నిర్మాణం,మౌళిక వసతుల కల్పన వేగంగా జరుగుతుందని మంత్రి చెప్పారు...మూడేళ్లలోగా నిర్మాణ పనులు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేసారు.సమావేశంలో ఒకరిద్దరు రైతులు తమ అభిప్రాయాలను వివరించారు...రిటర్నబుల్ ప్లాట్లను త్వరితగతిన అభివృద్ధి చేయాలని కోరారు...దీనికి మంత్రి అంగీకరించారు..రైతులకిచ్చిన ప్లాట్లలో ముందుగా రెండు వరుసల రోడ్లు నిర్మాణం చేస్తామని....దీనిద్దారా రైతులు తమ ప్లాట్ల క్రయవిక్రయాలు చేసుకోవచ్చని చెప్పారు.ఇక బుధవారం మధ్యాహ్నం అమరావతి మండలం ఎంద్రాయిలో స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తో కలిసి ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను మంత్రి ప్రారంభించారు..ఈ కార్యక్రమానికి సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుతో పాటు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తో పాటు పెద్ద ఎత్తున రైతులు హాజరయ్యారు...గ్రామంలో మొత్తం 1925 ఎకరాలు ల్యాండ్ పూలింగ్ కోసం తీసుకోవలసి ఉండగా మొదటిరోజే సుమారు 400 ఎకరాల భూమిని పూలింగ్ లో ఇచ్చేందుకు అంగీకారం తెలుపుతూ ఫారం -1 ను మంత్రి నారాయణకు రైతులు అందజేసారు..ఒకేసారి ఇంతపెద్ద ఎత్తున భూమి ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడంపై మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలిపారు.ఎంద్రాయి లో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ నిర్మాణం చేస్తున్నామని...భూములు ఇచ్చిన మూడు నెలల్లోనే మాస్టర్ ప్లాన్ పూర్తి చేసి ఏడాదిలోగా ఎంద్రాయి ప్రాంతంలో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ నిర్మాణం ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు...రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఖచ్చితంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేసారు.

### 2026 డిసెంబరు నాటికి

# బందరు పోర్టు పూర్తి

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా మంత్రి బి సి. జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లలో రోడ్లపై పడిన గుంతలు కూడా పూడ్చని దుస్థితి నెలకొంది. కానీ కూటమి అధికారంలోకి రాగానే యుద్ధ ప్రాతిపధికన రోడ్లను అభివృద్ధి చేస్తున్నాం. సుమారు రూ.1000 కోట్లతో గుంతలు పూడ్చాం అని మచిలీపట్నం పోర్టును ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేసి జిల్లాకు తలమానికంగా నిలుపుతాం అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి పనులపై సమీక్షించి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందిస్తాం అన్నారు. ఇప్పటికే డ్రెడ్జింగ్, భవన నిర్మాణ పనులను వేగవంతం చేశామన్నారు. ఫిషింగ్ హార్బర్‌కు నడకుదిటి నరసింహారావు పేరు హర్షణీయం అన్నారు. మత్స్యశాఖ మంత్రిగా మత్స్యకారుల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన నడకుదిటి నరసింహారావు పేరును ఫిషింగ్ హార్బర్‌కు పెట్టడం సంతోషంగా ఉంది. 1999లో నరసింహారావు కృషితోనే హార్బర్ ఏర్పాటైంది. వారి సేవలను గుర్తు చేసుకునేలా హార్బర్‌కు పేరు పెట్టినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు. జిల్లాలో రోడ్లన్నింటినీ వీలైనంత త్వరగా అభివృద్ధి చేస్తాం. పోర్టు, హార్బర్, టూరిజం ప్రాజెక్టులను అనుసంధానిస్తూ రోడ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు ఫిషింగ్ హార్బర్‌ను వైసీపీ నేతలు సబ్ లీజుల పేరుతో దోచుకున్నారు. పనులు చేసిన కాంట్రాక్టర్లను ముప్పుతిప్పలు పెట్టారు. వైసీపీ నేతల దుర్మార్గాల నుండి పోర్టును కాపాడుతూ ఐఐటీ చెన్నై నిపుణులు ఇచ్చిన డిజైన్ల మేరకు పనులు చేపడుతున్నాం అన్నారు. వేట నిషేధం ఎత్తివేసే సమయానికి హార్బర్‌ను పూర్తి చేసేలా ముందుకు వెళ్తున్నాం అని స్పష్టం చేశారు.అలాగే మచిలీపట్నం నియోజకవర్గం పరిధిలో ఒకే రోజు రూ.39 కోట్ల విలువైన ఆర్ అండ్ బి పనులకు శంకుస్థాపనలు చేయడం సంతోషంగా ఉంది. రూ.33 కోట్ల వ్యయంతో చిన్నాపురం నుండి కమ్మవారి చెరువు రోడ్డు విస్తరణ పనులు, రూ.6 కోట్లతో కాలేఖాన్ పేట నుండి చిన్నాపురం రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశాం అన్నారు. మరో రూ.5.50 కోట్ల వ్యయంతో శారదానగర్ నుండి కృష్ణా యూనివర్శిటీ-కోన మీదుగా చిన్నాపురం, రూ.6 కోట్ల వ్యయంతో తాళ్లపాలెం నుండి నారాయణపురం వరకు ఆర్ అండ్ బీ రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు , డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ , జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, మారిటైం బోర్డ్ సీఈ రాఘవరావు, మెగా ఇంజనీరింగ్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి ధరల స్థిరీకరణకు ముందస్తు చర్యలు




డిసెంబర్ నుండి జూన్ వరకు పంట మార్కెట్ కు వస్తుందని తెలిపారు. 13.88 లక్షల మెట్రిక్ టన్నుల నిలువ సామర్థ్యం ఉందన్నారు. గత ఏడాది 6.62 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పాదకత ఉండగా, ఈ ఏడాది 5.39 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పాదకత ఉందని చెప్పారు. సీజన్ లో 45 వేల నుండి 55 వేల బస్తాలు మొత్తంగా లక్ష బస్తాలు వస్తాయని తెలిపారు. తేజ రకం మినహా మిగిలిన రకాలకు ధరలు ఆశాజనకంగా ఉందన్నారు. మార్కెట్ ఫీజు రూ.85.37 కోట్లు వసూలైందని తెలిపారు. కొంతమంది రైతులు మిర్చి నుంచి మొక్కజొన్న సాగుకు మళ్లారని తెలిపారు. రైతులు పండించే పంటలకు సరైన ధరలు రాక ఇబ్బందులు పబడుతున్న విషయాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించి ధరలను బ ట్టి పంటను పండించేలా ఒక క్లస్టఅబర్ విధానాన్ని తీసుకొచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారని తెలిపారు. వీటిపై రైతులకు పూర్తి అవగాహన కార్యక్రమాలు అదికారులు చేపబట్టాలని సూచించారు.

**కోల్డ్ స్టోరేజ్‌లో ఉన్న మిర్చికి రుణాలు**

ఈ ఏడాది కోల్డ్ స్టోరేజ్‌లలో నిల్వ ఉంచిన మిర్చికి రుణాలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా మిర్చి మార్కెట్ యార్డులకు వస్తోందని, స్థానిక రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా లావాదేవీలపై పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. మిర్చి సాగు చేసిన రైతుల వివరాలను పూర్తిగా రికార్డు చేస్తున్నామని, నూటికి నూరు శాతం ఇఉక్రాప్ నమోదు జరుగుతోందని మంత్రి స్పష్టం చేశారు. అలాగే నల్లి తామర వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు తగిన నివారణ చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కంప్యూటర్ వెయిట్ మిషన్‌లు ప్రస్తుతం 100 మాత్రమే అందుబాటులో ఉన్నాయని వాటి సంఖ్యను మరింత పెంచేలా వెంటనే చర్యలు చేపట్టాలని అధికారును మంత్రి ఆదేశించారు. రైతులకు తప్పనిసరగా రసీదులు అందచేయాలని చేయని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రవాణాకు ధర నిర్ణయించడం జరుగుతుందని, అంతకంటే తక్కువ ధరకు వచ్చిన వారిని అడ్డుకోవద్దని కోరారు. కోల్డ్ స్టోరేజ్ లలో ఉన్న సరుకు కూడా మిర్చి యార్డుకు రావాలని ఆయన స్పష్టం చేశారు.

మిర్చియార్డ్ లో ఇబ్బందులు లేకుండా రైతులకు సౌకర్యాలు

మిర్చి మార్కెట్ యార్డుల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు ఏర్పాటు, మరుగుదొడ్లు శుభ్రపరచటం, విశ్రాంతి కొరకు బెడ్ షీట్స్ ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థను మొరుగుపరచడం, తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఈ సారి సీజన్ ముందుగా రావడం వలన రైతులకు అన్నదాన కార్యక్రఅబమం ముందస్తుగానే మొదలు చేసేందుకు ప్రఅబశ్రీశ్రీణాళిక రూపొందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మార్కెట్ లో ఉన్న పోటీ ధరలు చెల్లించాలని రవాణా సంఘం ప్రతినిధులు మంత్రిని కోరారు. ఆకస్మిక వర్షాలు కురిస్తే మార్కెట్ యార్డులో ఉన్న బస్తాలు తడిసి పోతున్నాయని ఇందుకు ప్రత్యాహ్నాయ ఏర్పాట్లను చేయాలని రైతులు మంత్రిని కోరారు. రైతులకు మేలు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ఎం. విజయ సునీత, శాసన సభ్యులు నసీర్ అహ్మద్, గల్లా మాధవి, డి.సి.సి.బి ఛైర్మన్ హరిబాబు, ఎగుమతిదారులు, రైతులు, కొనుగోలుదారులు, కమిషన్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం

అనంతరం 48 గంటల్లో తమిళనాడు తీరం వైపు కదిలే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఆ తర్వాత ఇది తీవ్ర వాయుగుండంగా బలపడుతుందని తెలిపింది.అయితే దీని ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై ఉండబోదని వాతావరణ నిపుణులు స్పష్టం చేశారు. తమిళనాడులో మాత్రం విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. రాబోయే మూడు రోజులు ఆంధ్రప్రదేశ్‌లో పొడి వాతావరణం కొనసాగుతుందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. కొన్ని ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. శనివారం దక్షణ కోస్తా, రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉండగా, మిగిలిన ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని పేర్కొంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత కొంత తగ్గే అవకాశముందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## గ్రీన్‌ల్యాండ్ స్వాధీనం కోసం ట్రంప్ యత్నం

గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునే మార్గాల గురించి ఓవల్ కార్యాలయంలో చర్చలు కొనసాగుతున్నాయని మరియు



సలహాదారులు వివిధ మార్గాలపై చర్చిస్తున్నారని అమెరికా సీనియర్ అధికారి తెలిపారు. గ్రీన్‌ల్యాండ్‌కు మద్దతుగా నాటో నేతలు చేసిన ప్రకటనలపై ట్రంప్ భయపడటం లేదని అన్నారు. గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికా కోనుగోలు చేయడం లేదా ఆ భూభాగంతో స్వేచ్ఛా అనుబంధ ఒప్పందం (సిఒఎఫ్ఎ) ఏర్పరుచుకోవడం కూడా ఉందని పేరు వెల్లడించేందుకు నిరాకరించిన ఒక అధికారి తెలిపారు. సిఒఎఫ్ఐ ఒప్పందం గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికాలో భాగం చేయాలనే ట్రంప్ లక్ష్యన్ని నెరవేరుస్తుందని అన్నారు. వెనిజులా అధ్యక్షడు మదురోను నిర్బంధించిన అనంతరం గ్రీన్‌ల్యాండ్‌పై సుమారు రెండు నెలల్లో నిర్ణయం ప్రకటిస్తానని ట్రంప్ ఆదివారం వెల్లడించిన సంగతి తెలిసిందే.

## ఏపీలో టాటా పవర్ భారీ పెట్టుబడి..



ఈ ప్రాజెక్టు ద్వారా నాణ్యమైన ఉద్యోగాలు లభిస్తాయి" అని ఆయన అన్నారు. రాష్ట్రంలో సిద్ధంగా ఉన్న పారిశ్రామిక భూములు, బలమైన మౌలిక వసతులు, పోర్టు కనెక్టివిటీ వంటి అంశాలు ఈ పెట్టుబడిని ఆకర్షించడంలో కీలకపాత్ర పోషించాయి. ఈ ప్రాజెక్టుతో నెల్లూరు ప్రాంతం సోలార్ తయారీ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుంది.

## నీటి విషయంలో రాజకీయాలు చేయొద్దని తెలంగాణను కోరుతున్నా

పోలవరం ఆలస్యంపై గత వైసీపీ ప్రభుత్వాన్ని చంద్రబాబు విమర్శించారు. గత ప్రభుత్వం వల్లే 6-7 ఏళ్లు ఆలస్యమైందని, డయాఫ్రం వాల్ పాడైందని ఐఐటీ హైదరాబాద్ నిపుణులు చెప్పిన తర్వాతే వాళ్లకు తెలిసిందని విమర్శించారు. ఇప్పుడు కొత్తగా డయాఫ్రం వాల్ కడుతున్నామని, ఫిబ్రవరి 15లోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ అక్రమాలపై దర్యాప్తు జరుగుతోందని, కానీ దర్యాప్తు పేరుతో కాలయాపన చేసుకుంటూ పోతే, పనులు పూర్తి చేయడానికి చాలా కాలం పడుతుందని చెప్పారు. అనుమతులు లేని ప్రాజెక్టులకు రూ. 2 వేల కోట్లు ఖర్చు పెట్టారని... ఎన్జీటీకి రూ. 100 కోట్ల జరిమానా కట్టారని దుయ్యబట్టారు.

# రహదారి భద్రతలో జిల్లాను నెం.1గా నిలుపుదాం

**- సమష్టి కృషితో రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేద్దాం**
**- ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తు.చ. తప్పకుండా పాటించాలి**
**- చిన్నచిన్న జాగ్రత్తలే మన కుటుంబాలను నిలబెడతాయి**
**- ఆచరిస్తే అభినందిస్తాం.. ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదు**
**- శాస్త్రీయ దృక్పథంతో ట్రాఫిక్ ప్రణాళిక అమలు**
**- రహదారి భద్రత మాసోత్సవాల్లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: ప్రయాణ సమయంలో తీసుకునే చిన్నచిన్న జాగ్రత్తలే కుటుంబాలను సురక్షితంగా నిలబెడతాయని.. సమష్టి కృషితో రహదారి భద్రతలో ఎన్టీఆర్ జిల్లాను నెం.1గా నిలుపుదామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎంజీ రోడ్డు, ఈట్‌స్ట్రీట్ వద్ద ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. డీసీపీ షేక్ షరీన్ బేగం, ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ తదితరులతో పాటు రవాణా, పోలీసు, ట్రాఫిక్ తదితర శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి రహదారి భద్రత వాక్‌థాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రహదారులు భద్రంగా ఉంటే మన ఊరు భద్రం, మన రాష్ట్రం భద్రం, మన దేశం భద్రమని.. ప్రతిఒక్కరూ బాధ్యతా యుతంగా రహదారి ప్రమాదాల నివారణకు కృషిచేయాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ప్రధానమంత్రి ప్రతి ప్రాంతంలోనూ రహదారుల భద్రతకు దిశానిర్దేశం చేస్తున్నారన్నారు. ట్రాఫిక్ సెన్స్, సివిక్ సెన్స్.. ముఖ్యమని, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం, అధిక వేగాన్ని నివారించడం వంటి జాగ్రత్తలు కుటుంబాలకు భద్రత కల్పిస్తాయని చెప్పారు. రహదారి భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించకుండా సహకరించిన వారికి అభినం దనలు తెలియజేస్తామని, ఇదే సమయంలో నిబంధనలు ఉల్లంఘించిన ఊరుకునేది లేదని, వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రవాణాశాఖ, పోలీసు శాఖ.. వివిధ భాగస్వామ్య పక్షాల భాగస్వామ్యంతో తీసుకున్న చర్యలు వల్ల 2024తో పోల్చితే 2025లో 80 వరకు మరణాలను తగ్గించగలిగామని.. ఇదే స్ఫూర్తితో ముందడుగు వేసి ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పాల్గొని జిల్లాను రహదారి భద్రతలో ఆదర్శంగా నిలుపుదామని, శాస్త్రీయ దృక్పథంతో ట్రాఫిక్ ప్రణాళికలను అమలుచే సేందుకు తీసుకుంటున్న చర్యల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.డీసీపీ షేక్ షరీన్ బేగం మాట్లాడుతూ.. రహదారి భద్రతకు సంబంధించి జిల్లాలో పోలీసు శాఖ తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని, రోడ్డు ప్రమాదాలతో పాటు మరణాలు కూడా తగ్గాయని పేర్కొన్నారు. మనకోసం మనం పెట్టుకున్న నిబంధనలను మనమే పాటించకుంటే ఎలా? అని ప్రశ్నించారు. ద్విచక్ర వాహన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. బండి నుంచి హెల్మెట్‌ను వేరుచేయకుండా సురక్షితంగా ప్రయాణించి గమ్యాన్ని చేరుకోవాలన్నారు. బాధ్యతాయుత వాహన డ్రైవింగ్ కుటుంబాలను కష్టాల్లోకి నెట్టకుండా కాపాడుతుందని పేర్కొన్నారు. ట్రిపుల్ రైడింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రం నుంచి కూడా జిల్లా రవాణా శాఖకు ప్రత్యేక గుర్తింపు ఉందని, రవాణా శాఖ ఆధ్వర్యంలో ఇంత మంచి కార్యక్రమాలు జరుగుతుండటం అభినందనీయమన్నారు. ఆర్టీసీ డ్రైవర్ల తరహాలోనే మిగిలిన వారు కూడా బాధ్యతా యుత డ్రైవింగ్‌ను ఓ మంచి అలవాటుగా మార్చుకొని జిల్లాను రహదారి భద్రతలో ముందంజలో నిలుపుదామన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు జిల్లా యంత్రాంగం చేపట్టే కార్యక్రమాల్లో ఉద్యోగులు కీలకపాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఎ.మోహన్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన ఎప్పటికప్పుడు రహదారి భద్రతపై సమావేశాలు జరుగుతు న్నాయని.. వీటిలో తీసుకున్న నిర్ణయాలను సమన్వయ శాఖల భాగస్వామ్యంతో అమలు



చేస్తున్నట్లు వెల్లడించారు. స్వచ్ఛంద సంస్థలనూ భాగస్వామ్యం చేసుకుంటూ ముందుకెళ్తున్నట్లు తెలిపారు. మాసోత్సవాల సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో ఆర్టీవోలు ఆర్.ప్రవీణ్, ఎ.వెంకటేశ్వరరావు, రవాణా శాఖ ఉద్యోగుల సంఘ జోనల్ అధ్యక్షులు ఎం.రాజుబాబు, ఎన్ఎస్ఎస్ జిల్లా సమన్వయకర్త డా. కొల్లేటి రమేష్, సుదీప్న ఫౌండేషన్ నుంచి సీహెచ్ విమల, పెద్దఎత్తున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడం తగదు

**-ప్రజాపరిపాలన కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్న నారా లోకేష్**
**-అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి**
**-ఐక్య విద్యార్థి సంఘం నాయకుల డిమాండ్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థి, యువజన సంఘం నాయకులపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడం తగదని ఐక్య విద్యార్థి సంఘం నాయకులు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని విద్యార్థి యువజన సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న నాయకులపై అక్రమ కేసులు బనాయించి రౌడీషీట్లు ఓపెన్ చేయడాన్ని ఖండించారు. ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ ఐక్య విద్యార్థి సంఘం నాయకులు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. వైకాపా యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు మనోజ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహామూర్తి, పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి, వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు కదిరిష్, ఎన్.ఎస్.యు.ఐ పట్టణ అధ్యక్షులు భరత్ చంద్ర మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై రాష్ట్రవ్యాప్తంగా కొన్ని జిల్లాలలో అక్రమ కేసులు బనాయిస్తూ రౌడీషీట్లు ఓపెన్ చేస్తూ జైలుకు పంపడం తగదన్నారు.

రాష్ట్రంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఆస్తులు అడగడం లేదని, ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమాలు చేస్తే గత ప్రభుత్వంలో, ప్రస్తుత ప్రభుత్వంలో పెట్టినటువంటి అక్రమ కేసులను తిరిగి తోడి విద్యార్థి,యువజన సంఘాల నాయకులను జైలుకు పంపుతూ రౌడీషీట్లు ఓపెన్ చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థి, యువజన సంఘాల నాయకులను కేసుల ద్వారానో జైళ్లకు పంపడం, రౌడీ షీట్లు ఓపెన్ చేయడం ద్వారా ఉద్యమాలను అణచివేయాలని చూస్తూ రాష్ట్రంలో ప్రజా పరిపాలన కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో వైయస్సార్సీపి ప్రభుత్వం విద్యార్థి, యువజన సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పులు ప్రశ్నిస్తే వారి పైన కేసులు పెడతారా మన ప్రభుత్వం వస్తే మీకు విద్యార్థులకు ఏ సమస్య ఉన్నా మా దృష్టికి నేరుగా తీసుకురండి మేము కేసులు పెట్టడం, అరెస్టు చేయడం, గృహనిర్బంధాలు చేయడం ఇలాంటివి మా ప్రభుత్వంలో ఉండదని చెప్పిన నారా లోకేష్ ప్రస్తుతం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై ఎలా కేసులు బనాయిస్తున్నారని ప్రశ్నించారు.

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని, విశాఖపట్నంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై పెట్టిన రౌడీషీట్ ను తొలగించా లని తక్షణమే డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహి స్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు అనోక్, బాలరాజు, చింటూ, వెంకీ, తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా విభాగంలో అవినీతిపై విచారణ..!

**- నివేదికను పిడికి అందజేస్తున్న అధికారులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్




పురపాలక సంఘంలోని మెప్మా విభాగంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, ముఖ్యంగా విశ్వకర్మ రుణాల పేరుతో దాదాపు రూ.53 లక్షల వరకు వసూలు చేశారని, పొదుపు సంఘాల లావాదేవీలు ఆడిటింగ్ చేయడానికి నిబంధనలు అతిక్రమించి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేశారని, ఇటీవల 8 మంది రిసోర్స్ పర్సన్ ఆర్ పి లకు లాగిన్ లు ఇవ్వడానికి రూ 30 నుండి రూ.50 వేల వరకు వసూలు చేశారని, పొదుపు సంఘాల ప్రొఫైలింగ్ కోసం ఒక్కో సమైక్య నుండి రూ. 2 వేల వరకు వసూలు చేశారని, దీంతోపాటు రుణాలు మంజూరు చేయాలంటే మెప్మా అధికారి ముడుపులు ఇవ్వాలని అడుగుతు న్నట్లు ఆరోపిస్తూ ఆర్ పి యూనియన్ తరపున కొంతమంది పురపాలక సంఘ కార్యాలయంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏలు, మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులు తీసుకున్న బాలకృష్ణ పిఏలు దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని మెప్మా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజు లేఖను పంపారు. వెంటనే స్పందించిన పీడీ సమగ్ర విచారణ చేపట్టడానికి మెప్మా అధికారులు వాసుదేవ రెడ్డి, రమాదేవి లను విచారణ అధికారులుగా నియమించారు. విచారణ అధికారులు బుధవారం మెప్మా విభాగంలో పట్టణ వ్యాప్తంగా ఉన్న రిసోర్స్ పర్సన్స్ లతోపాటు మెప్మా సి ఓ లు, తెలుగు తల్లి పట్టణ సమైక్య, భరతమాత పట్టణ సమైక్య ప్రతినిధులతో విడివిడిగా విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా ఆర్పీలు విశ్వకర్మ రుణాల పేరుతో ఆన్ లైన్ చేయడానికి కోసం ఒక సభ్యురాలు నుంచి ఆన్ లైన్ చేయడానికి వచ్చిన వారు రూ. 200 తీసుకున్నట్లు వివరించారు. అయితే ఇప్పటివరకు ఎవరికీ రుణాలు మంజూరు కాలేదని, దీనికన్నా ముందు మీసేవ, సచివాలయాల్లో దరఖాస్తు చేసుకున్న వారిలో కొంతమందికి రుణాలు మంజూరైనట్లు తెలిపారు. విశ్వ జ్యోతి సంఘంలో రూ.17 లక్షలు అవినీతి జరిగినట్లు టియల్ ఎఫ్ ప్రతినిధులు అధికారులకు వివరించారు. అదేవిధంగా టి యల్ ఎఫ్ ఖాతాలో సైతం అవినీతి జరిగిందని తెలిపారు. అనంతరం సిఓ లత సైతం విచారణ చేశారు. విచారణ అనంతరం అధికారులు మాట్లాడుతూ, పిడి ఆదేశాల మేరకు మెప్మా విభాగంలో వచ్చిన ఆరోపణలపై అందరితోనూ విచారణ చేశామని, నివేదికను జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కు అందజేస్తామన్నారు. ఇదే విషయంపై ఆరోపణలు ఎదుర్కొంటున్న మెప్మా డిఎంసి గంగులయ్య మాట్లాడుతూ, ఎటువంటి తప్పులు చేయకపోయినప్పటికీ కొంతమంది అదే పనిగా ఫిర్యాదు చేశారన్నా రు. విశ్వకర్మ రుణాల విషయంలో జరిగిన ఆన్ లైన్ ప్రక్రియను తమ ప్రమేయం ఏమీ లేదని, గుంటూరుకు చెందిన కొంతమంది ఉన్నతాధికారుల పేరుతో ఇక్కడికి వచ్చి ఆన్ లైన్ చేశారని, ఆన్ లైన్ చేయడానికి, వాటి ప్రింట్ అవుట్ లను ఇవ్వడానికి ఫీజులు వసూలు చేశారని, రుణాలు మంజూరు చేయడానికి ఎక్కడ ముడుపులు తీసుకోలేదని, కేవలం ఇవి ఆరోపణలేనని ఖండించారు.

**మెప్మా విభాగంలో అరకోటి ఆరగించింది ఎవరు....?**

ప్రధానమంత్రి విశ్వకర్మ రుణాల కోసం ఆన్ లైన్ పేరుతో హిందూ పురపాలక సంఘంలో సుమారు రూ.53. 60 లక్షలు అవినీతి జరిగినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పురపాలక సంఘంలో సుమారు 2680 సంఘాలు ఉన్నాయి. ఒక్కో సంఘానికి 10 మంది మహిళల చొప్పున 26800 మంది పీఎం విశ్వకర్మ రుణాల కోసం ఆన్ లైన్ చేయించారు. ఆన్ లైన్ చేయడానికి ఒక్కో మహిళ నుంచి రూ.200 వసూలు చేశారు. మొత్తం రూ. 53. 60 లక్షలు వసూళ్లు జరి గాయి. ఈ మొత్తం డబ్బులు ఎవరు తీసుకున్నారు, ఇందులో ఎవరెవరికి ఎంత వాటా వెళ్ళింది, అన్నది ఆర్ పిలు ప్రశ్నిస్తున్నారు. ఈ కోణంలో విచారణ చేయాల్సిన అధికారులు తూతూ మంత్రంగా విచారణ చేసి చేతులు దులుపుకున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు తీసుకుని ఇతర శాఖల అధికారులను నియమించి, మెప్మాలో విశ్వకర్మ రుణాల పేరుతో జరిగిన అవినీతితో పాటు గత రెండు సంవత్సరాల నుంచి సమైక్యల ద్వారా పెద్ద ఎత్తున రుణాలు మంజూరు పై సమగ్ర విచారణ జరిపితే భారీ అవినీతి బయటపడే అవకాశాలు ఉన్నాయి.

# నీటి కోసం కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించిన మాజీ మంత్రి డా. సాకే శైలజనాథ్


**టెంకాయ కొట్టడం తప్ప...చెరువులకు నీటిని వదలలేని టీడీపీ నాయకులు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి శైలజానాథ్.. క్యూసెక్కులు, నీటి నియామకాలు కూడా తెలియని అధికార పార్టీ నాయకులు అంటూ ఎద్దేవా...**

ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలంలోని పుట్లూరు కోమటికుంట్ల జరుగు చింతలపల్లి చెరువులను వెంటనే నీటితో నింపాలని సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ బుధవారం హెచ్ ఎల్ సి అధికారులకు వినతిపత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅక్రమ, ఇసుక మట్టి తవ్వకాలు అయిపోయే వరకు చెరువులకు నీటిని వదలరేమో? అంటూ కూటమి నాయకులను ప్రశ్నించారు.ఈ నెల 16వ తేదీలోపు నీటిని వదలకపోతే మేమంటో చూపిస్తాం అని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.పుట్లూరు మండల రైతుల సహనానికి హద్దులున్నాయి. రైతులు, ప్రజల సహనాన్ని కూటమి నాయకులు పరీక్షించకండి.ప్రజా సమస్యలపై



మాట్లాడితే రాజకీయం అంటున్న కూటమి నాయకులకు స్పష్టమైన సమాధా నంరైతుల కోసం, ప్రజల సంక్షేమం కోసం చేసే పోరాటమే మీకు రాజకీయం అనిపిస్తే, అవును... మేము అదే రాజకీయం చేస్తాం.సుబ్బరాయ సాగర్ నుంచి పుట్లూరు, గరుకు చింతలపల్లి, కోమటికుంట్ల చెరువులకు తక్షణమే నీరు విడుదల చేయాలి.రైతుల నీటి హక్కుల కోసం వైసీపీ పోరాటం ఆగదు – తేల్చిచెప్పిన మాజీ మంత్రి సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డా. శైలజనాథ్ ఈ కార్యక్రమంలో నార్పల సత్యనారాయణ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



# మాతా, శిశు మరణాలు నమోదు కాకుండా పటిష్ట చర్యలు

**- వైద్య, ఇతర సేవల్లో నిబద్ధతే నిండు ప్రాణాలను కాపాడుతుంది**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జిల్లాలో మాతృ, శిశు మరణాలు సంభవించకుండా ఆశా కార్యకర్త నుంచి వైద్యాధికారి వరకు ప్రతిఒక్కరూ నిబద్ధతతో, క్రమశిక్షణతో సేవలందించాలని, ఇలా అందించే సేవలే నిండు ప్రాణాలను కాపాడుతాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.కలెక్టర్ లక్ష్మీశ.. బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో మాతృ, శిశు మరణాల పర్యవేక్షణ, ప్రతి స్పందన కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ, వైద్యాధికారులు, స్పెషలిస్ట్ వైద్యులు, క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్షించారు. ఈ సంద"ర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి ప్రాణమూ అత్యంత విలువైనది.. తీసుకు న్న చిన్నచిన్న జాగ్రత్తలే మాతాశిశు ప్రాణాలకు రక్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఇప్పటి కే నమోదైన మాతా, శిశు మరణాలకు కారణాలను విశ్లేషించి, ఇలాంటి కారణాలతో భవిష్య త్తులో మరణాలు చోటుచేసు కోకుండా సమగ్ర కార్యాచరణను రూపొందించి, అమలుచేయాలని ఆదేశించారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి అవసరమైన అన్ని వైద్య పరీక్షలు చేయించుకునేలా గ్రామ స్థాయిలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని సూచించారు. వీరు తరచు గర్భిణీల ఇళ్లను సందర్శించి రక్తహీనత సమస్య ఏర్పడకుండా పౌష్టికాహారం, అవసరమైన మందులు తీసుకునేలా చర్యలు తీసుకోవాల న్నారు. అంగన్వాడీ సిబ్బంది కూడా పోషకాహారం పరంగా సలహాలు సూచనలు ఇవ్వా లని, నిర్దేశించిన సరుకులు సకాలంలో అందేలా చూడాల న్నారు. రిజిస్ట్రేషన్ దగ్గరి నుంచి గర్భిణీల ఆరోగ్యం వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని, హైరిస్క్ ఉన్న గర్భిణులపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మావేశంలో డీఎంహెచ్ వో డా. ఎం.సుహాసిని, జిల్లా స్త్రీ శిశు సంక్షేమం, సాధికారత అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం, వైద్య నిపుణులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు..

**- చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి**
**- సంయుక్త బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాలి**
**- గ్రామ, మండల, డివిజన్ స్థాయి కమిటీలు అప్రమత్తంగా ఉండాలి**
**-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

సంక్రాంతి పండగ సందర్భంగా ఎక్కడైనా కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని, చట్టాలపై గ్రామాలు మొదలు జిల్లాస్థాయి వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో జిల్లా జంతు సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన గ్రామ, మండల, డివిజన్ స్థాయి కమిటీలు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో క్షేత్రస్థా యిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామసభలు నిర్వహించి, చట్టాలపై అవగాహన కల్పించాలని, వీఆర్‌వో, తహశీల్దార్, ఆర్‌డీవోల సారథ్యంలోని కమిటీలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించి ఎక్కడా కోడి పందేలు జరక్కుండా చూడాలన్నారు. కోడిపందేలు నిర్వహించడం, పాల్గొనడం చట్టరీత్యా నేరమని.. నిబంధనలు ఉల్లంఘిస్తే ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్-1974లోని సెక్షన్-10, జంతు హింస నివారణ చట్టం-1960లోని సెక్షన్ 34 ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. జంతు సంక్షేమ సంఘాల సలహాలు సూచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఇదేవిధంగా ఈ నెల 14 నుంచి 31వ తేదీ వరకు జంతు సంక్షేమ పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని.. ఈ సందర్భంగా జంతు సంక్షేమ సంస్థలు, జంతు సంక్షేమ సంఘాలతో పాటు రెవెన్యూ, విద్య, పంచాయతీరాజ్, మునిసిపల్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. చర్చలు, ఇంటర్వ్యూలు, ర్యాలీలు వంటివాటితో పాటు విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ తదితర పోటీలు నిర్వహించాలన్నారు. ప్రతిపాఠశాలలోనూ కైండ్‌నెస్ క్లబ్‌లు ఏర్పాటుచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, జెడ్‌పీ సీఈవో కె.కన్నమనాయుడు, డీపీవో పి.లావణ్య కుమారి, డీఈవో ఎల్.చంద్రకళ, జంతుసంక్షేమ సంస్థల ప్రతినిధులు రవికుమార్, వెంకటేశ్వర్లు, శ్రీపద్మ, పోలీసు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రక్తదానంతో ప్రాణాలు కాపాడిన అల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణానికి చెందిన ఆల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి ఆపదలో ఉన్న మహిళకు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడారు. కర్ణాటక పావగడకు చెందిన మాజాన్ కు డయాలసిస్ కోసం O+ రక్తం అత్యవసరంగా ఎక్కించాలని వైద్యులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు సంబంధిత రక్త గ్రూపు రక్తం కోసం శ్రమించారు. అయితే రక్తం లభ్యం కాకపో వడంతో చివరికు అల్ - ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ ను సంప్రదించారు. వెంటనే ఆపద సమయంలో ఎన్నో సార్లు ముందుకు వచ్చి రక్తదానం చేసిన టిడిపి నాయకులు ఇందాద్ మానవతా సేవా దృక్పథం తో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఇప్పటికీ తన O+ రక్తాన్ని 26 వ సారి దానం చేసి ప్రాణ దాతగా మిగిలిన టిడిపి యువ నాయకులు ఇందాద్ ను ట్రస్ట్ ప్రతినిధులు అభినందించారు. ఎలాంటి సమయంలోనైనా స్పందించే మహోన్నత మనసు కలిగిన ఈ రక్త దాతల ఉద్యమంలో పాల్గొని ప్రాణదాతలుగా ఉండాలని ఆకాంక్షించారు.

## గుంటుపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం.



ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

మండలంలోని గుంటుపల్లి పంచాయితీ కంఠమనేని వారి గూడెంలో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల పునరుత్పత్తి మరియు ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకంలో నాణ్యమైన మందులు ఈ శిబిరంలో పశువులకు ఉచితంగా అందజేశారు. సూడి కట్టని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పశువులకు గైనకాలజికి సంబంధించిన పరీక్షలు చేసి పెద్ద పశువులు లేక దోడలకు ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో పశుగణ అభివృద్ధి శాఖ డాక్టర్ ఎం నాయక్, డిడి రమేష్, ఏడి లింగయ్య , పశు వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి సిబ్బందితోపాటు గుంటుపల్లి సర్పంచ్ గోరింక దాసు, ఎంపీటీసీ కంటమనేని అంజి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## స్వాధీనం వాహనాల బహిరంగ వేలం

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



నూజివీడు పరిధిలో వివిధ ఎక్సైజ్ నేరాల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను శుక్రవారం బహిరంగ వేలంపాట ద్వారా విక్రయించనున్నట్లు ఎక్సైజ్ సీఐ మస్తానయ్య తెలిపారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఈ వేలంపాట నిర్వహించబడు తుందని చెప్పారు. ఆసక్తి గల వ్యక్తులు నిర్ణీత తేదీ, సమయానికి హాజరై పాల్గొనవచ్చని సూచించారు. వేలంపాటకు సంబంధించిన షరతులు, నిబంధనలు మరియు ఇతర వివరాల కోసం నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయాన్ని సంప్రదించాలని సీఐ మస్తానయ్య తెలిపారు.

## అమరజీవి పూనెం సత్యనారాయణ జ్ఞాపకార్థంగా రేఖపల్లిలో మినీ క్రికెట్ టోర్నమెంట్

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.



సంక్రాంతి సందర్భంగా అమరజీవి పూనెం. సత్యనారాయణ జ్ఞాపకార్థంగా స్థానిక క్రీడా మైదా నం రేఖపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ బుధవారం అట్టహాసంగా ప్రారం భమైంది. ప్రథమ బహుమతి 10000 రూపాయలు రెండవ బహుమతి7000 వేల రూపాయలు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ కారం లక్ష్మ, స్థానిక సర్పంచ్ పూనెం సరోజినీ, ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు, స్థానిక ఎస్సై సంతోష్ కుమార్ కొబ్బరికాయలు కొట్టి, రిబ్బన్ కట్ చేసి, పెద్ద మట్టపల్లి ఇప్పూరు జట్లు బ్యాటింగ్ బౌలింగ్ చేయడం ద్వారా టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో టోర్నమెంట్ ఐదు పంచాయతీలు క్రీడాకారులు పాల్గొంటారని తెలపారు. ఈ సందర్భంగా ఎంపీపీ కారం లక్ష్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు ఎస్సై సంతోష్ కుమార్ మాట్లాడుతూ. అమరజీవి సత్యనారాయణ సమాజానికి క్రీడలకు చేసిన సేవలను కొనియాడారు. సంక్రాంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థంగా యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు ఇటువంటి టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంత యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు, కామ్రేడ్ పూనెం.సత్యనారాయణ సేవలను స్మరించుకుంటూ యువత చెడు వ్యసనాలకి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా క్రీడా రంగానికి అలవాటు చేసుకోవాలని వారు అన్నారు.?cక్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా.. స్నేహానికి, ఐక్యతకు ప్రతీకలు.c కార్యక్రమం నిర్వహించడం పట్ల కుటుంబ సభ్యులకు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, ఆత్మకూర్ కాంతారావు, సిహెచ్ సుబ్బారావు, వైయస్సార్సీపి నాయకులు చిక్కాల బాలు కమిటీ నెంబర్స్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పోరు బాట పట్టిన సొసైటీ ఉద్యోగులు

### 9 వరకు కొనసాగనున్న రిలే నిరాహార దీక్షలు

### రిటైర్మెంట్ వయసు 62 కు పెంచాలని, గ్రాట్యూటీ చట్ట ప్రకారం చెల్లించాలని డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు



ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం పోరుబాట పట్టారు. ఇప్పటికే ఏపీ రాష్ట్ర వ్యవసాయ సహకార సం ఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక పిలుపుమేరకు ఈనెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వర కు కొనసాగించే విధంగా విజయవాడ ధర్నా చౌక్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ రిలే దీక్షలో ఒక్కో రోజు మూడు ఉమ్మడి జిల్లాల సొసైటీ ఉద్యోగులు పాల్గొంటు న్నారు. ఇందులో భాగంగాపాలకొల్లు నియోజకవర్గం లోని సొసైటీ ఉద్యోగుల సంఘ నాయకు లు పి రామకృష్ణ, కే కృష్ణ కిషోర్, ఎం మురళి కృష్ణ, ఏ వెంకటేశ్వరరావు నేతృత్వంలో సొసైటీ ఉద్యోగులు ఈ రిలే దీక్షలో లో పాల్గొనట్లు తెలిపారు. డిమాండ్లు ఇవే ::జీవో నెంబర్ 36 ను వెంటనే అమలు చేయాలని, రిటర్మెంట్ వయసు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే 62 కు పెంచా లని, గ్రాట్యుటీ చట్ట ప్రకారం అమలు చేయాలని, వేతన సవరణ వెంటనే అమలు చేయాలని, డ్యూ టు లో పెట్టిన జీతాలను రద్దు చేయాలని, 2019 తర్వాత చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, సొసైటీ లాభనష్టాలతో సంబంధం లేకుండా జీతాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని సొసైటీ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్ల వల్ల ప్రభుత్వానికి పెద్దగా భారం లేకపోయినా ప్రభుత్వం జాప్యం చేయడం పట్ల ఉద్యోగ సంఘాలు మండిపడుతున్నాయి. కావున యుద్ధ ప్రాతిపదికన సహకార సంఘాల ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని ఆ దిశగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవాలని సహకార సంఘాల ఉద్యోగులు కోరుతున్నారు.

## నగరపాలక సంస్థ పరిధిలో అన్ని విభాగాల్లో నాలుగవ శ్రేణి సిబ్బందికి యూనిఫామ్ అందజేత

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు



మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న నాలుగవ తరగతి ఉద్యోగులందరికీ వారికి అందవలసిన బెనిఫిట్స్ అన్ని సమయానికి అందిస్తున్నామని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మేయర్ ఛాంబర్ లో బుధవారం జరిగిన కార్యక్రమంలో మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య సూచనల మేరకు సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకుని నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న అన్ని విభాగాలకు చెందిన నాలుగవ శ్రేణి సిబ్బందికి 2024–25, 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పబ్లిక్ హెల్త్ వర్కర్లు,నాన్ పబ్లిక్ హెల్త్ వర్కర్లు, పరిపాలన విభాగానికి సంబంధించిన నాలుగో తరగతి ఉద్యోగులు,పీహెచ్ మేస్త్రిలు, డ్రైవర్లు, ఎంఎన్ ఓలు,ఎఫ్ ఎన్ ఓలు,ఆయాలు మొదలగు 296 మందికి రెండు సంవత్సరాలకు సంబంధించిన యూనిఫామ్ మేయర్ చేతుల మీదుగా అందించారు.మగవారికి రెండు జతలు, ఆడవారికి మూడు జతలు యూనిఫామ్, ఒక్కొక్కరికి మూడు టవల్స్ ఇచ్చామని మేయర్ నూర్జహాన్ తెలిపారు.

అదేవిధంగా నాలుగవ తరగతి ఉద్యోగులకు సంబంధించి రావలసిన అన్ని బెనిఫిట్స్ సమయానికి అందిస్తున్నామన్నారు.ఏలూరు నగర ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి నగరం పరిశుభ్రంగా ఉండడానికి పబ్లిక్ హెల్త్ వర్కర్లు చేస్తున్న సేవలు మరువలేని అని మేయర్ కొనియాడారు.కమిషనర్ ఏ.భాను ప్రతాప్ మాట్లాడుతూ నాలుగవ తరగతి ఉద్యోగులకు అందవలసిన ఇంక్రిమెంట్స్, ఏరియర్స్, పదోన్నతులు ఎప్పటికప్పుడే అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డి.శ్రీనివాస్,డిప్యూటీ కమిషనర్ బి.శివారెడ్డి, మేనేజర్ మూర్తి, సూపర్నెండెంట్ సిరాజుద్దీన్, కార్పొరేటర్లు జిన్నూరు కనక నరసింహారావు,వంకదారు ప్రవీణ్,సబ్బన శ్రీనివాసరావు, పాము శామ్యూల్ పాల్గొన్నారు.

## విద్య ఒక్కటే అభివృద్ధికి మార్గం, ప్రతి విద్యార్థి ఆలోచన చెయ్యాలి

### ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాదు

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు




రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాదు, బుధవారం యువజన అవగాహన వారోత్సవాల్లో' భాగంగా ఏలూరు ప్రభుత్వ జూనియరు కాలేజీనందు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాదు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో అన్ని రంగాలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులను ఉపాధ్యాయులుగా నియమిస్తారని, అటువంటి అత్యుత్తమ ఉపాధ్యాయ పర్యవేక్షణలో శిక్షణ పొందటం విద్యార్థులకు మంచి భవిష్యత్తు వస్తుందని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత విద్య, ఆహారం, తదితర మౌలిక సౌకర్యాలను కల్పించి భవిష్యత్తుకు ఎంతో కృషి చేస్తుందని కావున ఇటువంటి సౌకర్యాలను ఉపయోగించుకుని ఉన్నత చదువులు చదివి, మంచిప్రయోజకులు కావాలని కోరారు. నేడు విద్యార్థులు అన్ని రంగాలలోనూ తమ యొక్క ప్రతిభను కనపరిచి అనేక నిర్ణయాత్మక ఆవిష్కరణ రూపొందిస్తున్నారని, ఇది సమాజాభివృద్ధికి ఎంతో దోహద పడుతుందని సూచించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యార్థులు భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడతారని, వారి కలలు సాకారం కారం చేయడానికి తమవంతు కృషి చేయాలని సూచించారు. మంచి క్రమశిక్షణ సమయపాలన లక్ష్యలను చేరుకోవడానికి ఉత్తమ మార్గమని ఉపాధ్యాయులు సూచించే దిశా నిర్దేశాలను పాటిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాస్టరు ట్రైనరు పి.రత్నరాజు, కళాశాల ప్రిన్సిపాల్ రాజ్ కృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల సమస్యలను ముఖ్యమంత్రికి వివరించిన అశోక్

ప్రజాభూమి ప్రతినిధి–వేలేరుపాడు




పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోయి నిర్వాసితులుగా మారే అర్హులైన ఎందరిమా దగ్గర ప్యాకేజీ అందనీ పరిస్థితి నెలకొందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి వేలేరుపాడు మండల టిడిపి అధ్యక్షుడు అమరవరపూ అశోక్ తీసుకువెళ్లారు. బుధవారం పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు వచ్చిన చంద్రబాబును వేలేరుపాడు మండల టిడిపి అధ్యక్షుడు అమరవరపు అశోక్ కలిసి వివిధ సమస్యలతో కూడిన వెలతి పత్రాన్ని స్వయంగా సీఎంకు అందజేశారు. ముఖ్యంగా అర్హులైన ఎందరినో అనర్హుల్గా నిర్ధారించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి దూరం చేశారని, గత పాలకులు పక్షపాత వైఖరితో ఎందరికో అన్యాయం చేయడం జరిగిందన్నారు. అటువంటి వారినందరిని విచారించి, పోలవరం నష్టపరిహారాలు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు అందించాలన్నారు. ఇక్కడి నుంచి తరలించేనాటికి 18 సంవత్సరాల నిండిన యువతి, యువకులను పరిగణలోకి తీసుకొని ప్యాకేజీలు వర్తింపచేయాలని కోరినట్లు తెలిపారు. ఇదేవిధంగా వేలేరుపాడు మండలంలో అధిక భూములకు సాగునీరు అందించే పెద్ద వాగు ప్రాజెక్టు మరమ్మతులు చేపించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఈ విషయాలన్నీ క్షణ్ణంగా విన్న సీఎం అర్హులందరికీ అందరికీ తప్పకుండా న్యాయం చేస్తానని, అన్ని రకాల ధ్రువ పత్రాలు ఉండి అనర్హుల్గా పక్కన పెట్టిన వారందరికీ న్యాయం జరిగేలా అధికారులను, ఆదేశించనున్నట్లు తెలపడం జరిగిందన్నారు.పెద్ద వాగు ప్రాజెక్టు విషయం పరిశీలించగలమన్నారనీ తెలిపారు.

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు.

### కేక్ కట్ చేసి ఆప్యాయంగా అందజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు.

ప్రజా భూ ప్రతినిధి–జీలుగుమిల్లి




ఏలూరు జిల్లా పోలవరం మండలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన అధికారిక పర్యటనలో భాగంగా పోలవరం ప్రాజెక్టుకు విచ్చేసిన ముఖ్యమంత్రివర్యులకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘనంగా, ఆత్మీయంగా స్వాగతం పలికారు.పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రితో కలిసి పోలవరం ప్రాజెక్టు పనులను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమగ్రంగా పరిశీలించారు. అనంతరం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొని ప్రాజెక్టు పురోగతి, సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై ముఖ్యమంత్రితో విస్తృతంగా చర్చించారు. పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతంగా పూర్తిచేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.సమీక్ష సమావేశం అనంతరం రేపు జరగనున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జన్మదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సమక్షంలో కేక్ కట్ చేసి ఆప్యాయంగా ముచ్చటించారు.ముఖ్యమంత్రి స్వయంగా ముందుగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం పట్ల ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రివర్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏజెన్సీ ప్రాంతంలో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత

### జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి



ఏజెన్సీ ప్రాంతంలో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏలూరు జిల్లా పోలవరం పర్యటనలో భాగంగా పోలవరం నియోజకవర్గానికి విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ కి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ గూటాల గ్రామంలో ఉన్న ప్రసిద్ధ శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కూడా పాల్గొని రాష్ట్ర అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు, ప్రాంత సంక్షేమం కోసం ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పోలవరం నియోజకవర్గ అభివృద్ధి అంశాలు, ప్రజల సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించారు.

ముఖ్యంగా పోలవరం ప్రాంతం లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, తాగునీరు, ఉపాధి అవకాశాలు, యువతకు ఉద్యోగ అవకాశాలపై మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డ మనగు రవికుమార్, జిల్లా కార్యదర్శి కరాటం సాయి, పోలవరం మండల అధ్యక్షుడు గుణపర్తి చిన్ని, కొయ్యలగూడెం మండల ప్రెసిడెంట్ తోట రవి,ఐటీ వింగ్ కోఆర్డినేటర్ ఏవి, మొగళ్ళ హరిబాబు, అయ్యప్ప, మామిడిపల్లి స్వాతి తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో జనసైనికులు, అభిమానులు, స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలంతా సహకరించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరీ..

### ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ నాయక్..





ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు సందర్శనకు బుధవారం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ప్రాజక్ట్ హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరీ, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు..రాష్ట్రంలో ఉన్న క్రీడాకారులకు , క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరీ కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయస్థాయిలో ఎన్ఆర్ఐ కళాశాలకు గుర్తింపు



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాల 2025 సంవత్సరానికి వర్చువల్ ల్యాబ్స్ వినియోగంలో దేశవ్యాప్తంగా మొదటి స్థానంలో నిలిచింది. ఐఐటీ ఢిల్లీ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, దేశంలోని 1056 నోడల్ సెంటర్లలో ఎన్ఆర్ఐ కాలేజ్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఐఐటీ ఢిల్లీ ప్రతినిధి తన్మయి తరుణ్ దాస్ కళాశయానికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

కళాశాల చైర్మన్ ఆర్. వెంకట్రావు మాట్లాడుతూ, ఈ గుర్తింపు తమకు గర్వకారణమని తెలిపారు. ప్రిన్సిపాల్ సి. నాగభాస్కర్, సీఈవో ఎం. తేజసాయి, అకాడమిక్ డైరెక్టర్ జి. సాంబశివరావు, ఈ విజయంలో భాగస్వాములైన అధ్యాపకులను అభినందించారు.

# అదుపులోకి గ్యాస్ లీకేజీ మంటలు

## త్వరలో క్యాపింగ్ పనులు పూర్తి : కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

మల్కిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో ఓఎన్జిసి మోరి 5 బోరుబావి నుండి గ్యాస్ లీకేజీ మంటలు అదుపులోకి వచ్చాయని త్వరలో క్యాపింగ్ పనులు పూర్తవుతాయని ఇరుసుమండ గుబ్బల వారి పాలెం, చింతలపల్లి లక్కవరం గ్రామ ప్రజానీకానికి పూర్తిగా ముప్పు బెడద తప్పిందని దాదాపుగా యధావిధిగా ఇళ్లకు చేరుకొని జీవనాన్ని సాగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అర్. మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ రాజోలు శాసనసభ్యులు దేవవరప్రసాద్, ఓఎన్జిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు విక్రమ్ సక్సేనా, శాంత నూరు దాస్ లు పాత్రికేయులు సమావేశం నిర్వహించి గ్యాస్ లీకేజ్ సంఘటన ప్రస్తుత స్థితిగతులపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈయన ఐదో తేదీ ఉదయం 11:30 గంటలకు గ్యాస్ లీకేజీ సంఘటన జరిగి 12:30 గంటలకు మంటలు వ్యాపించాయని స్థానికంగా ప్రజలు భీతావహులు కావడం భయాం దోళనలకు గురయ్యారని నరసాపురం నుండి ప్రత్యేక రిగ్గును స్థానికంగా తీసుకుని వచ్చి నియంత్రణ చర్యలు 5 పంపులతో వాటర్ అంబ్రెల్లాగా ఏర్పరచి ముందుగా వేడి తీవ్రతను అరికట్టడం జరిగిందని, బుధవారం సాయంత్రానికి పూర్తిగా మంటలు అదుపులోకి వచ్చాయని త్వరలో బోరు బావికి క్యాపింగ్ పనులు చేపడతారని ఆయన వెల్లడించారు. 10 మీటర్ల వ్యాసార్థంలో బృందాల నియంత్రణ చర్యలు కొనసా గుతున్నాయన్నారు. బ్లో అవుట్ మూలంగా ఏర్పడిన ఆస్తి నష్టాలపై అంచనాలు గణన ప్రారంభమైందని, అదేవిధంగా నాలుగు గ్రామాల ప్రజలకు సహాయం అందించేందుకు గణాంకాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాజోలు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ ప్రసంగిస్తూ గ్యాస్ లీక్ అయిన ఇరుసుమండ ప్రక్క మూడు గ్రామాల ప్రజలు భేతావాహులై భయాందోళనలకు గురికా బడ్డారని, వీరిలో 102 సంవత్సరాల వయసున్న వృద్ధులను గర్భిణీ స్త్రీలను, కాలు విరిగి సిమెంట్ కట్టలతో జీవిస్తున్న వారు హుటా హుటీనా ప్రాణ భయంతో అర్ధగంట పక్క గ్రామాలకు భద్రతా పరంగా చేరుకోవడం ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. ఓఎన్జిసి పరంగా మౌలిక వసతులు ప్రికాషన్స్ సరిగ్గా తీసుకొని కారణంగా రిగ్గు రావడానికి పంపులు ఏర్పాటు చేయడానికి చాలా సమయం పట్టిందని అదృష్టవశాత్తు పెద్దగా నష్టం సంభవించలేదని ఆయన స్పష్టం చేశారు ఈ రెండు రోజులలో నాలుగు గ్రామాల ప్రజలకు ఓఎన్జిసి ప్రతి నిధులు బ్లో అవుట్ నియంత్రణ చర్యలు ముమ్మరం చేయడం ద్వారా ప్రజలలో ధైర్యాన్ని నింపి భరోసాను ఇచ్చా రన్నారు కేవలం 10 శాతం మంది తప్ప మిగతా వారందరూ సాధారణ జీవనశీ యధావిధిగా కొనసాగిస్తున్నారన్నారు. ఓఎన్జిసి ప్రతినిధులు బోరు బావులు రీఓపెన్ సందర్భంగా అన్ని ప్రికాషన్స్ ప్రజానీకం భద్రత చర్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అదృష్టం బావుండి పెద్దగా నష్టం సంభవించలేదని నష్టం సంభవించినట్లయితే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులుగా తాము ప్రజలకు జవాబుదారీగా ఉన్నామని ఇటువంటి సందర్భాలలో వారికి ఏమి జవాబు ఇవ్వగలమన్నారు. కోనసీమ ప్రాంతంలో గ్యాస్ బోరు బావులు ఎన్ని ఉన్నాయి, రీ ఓపెన్ సందర్భంలో తీసుకుంటున్న జాగ్రత్త చర్యలు గూర్చి ముందుగా తెలపాలని రీఓపెన్ చేస్తున్నట్లయితే ఆ యొక్క బోరు బావుల వద్ద జాగ్రత్త చర్యల ద్వారా తప్పనిసరి గా భరోసాను ఇవ్వాలని సూచించారు. రీఓ పెన్ చేసే సందర్భాల్లో మాస్ గా సమాచారాన్ని చేస్తూ ప్రజలకు తెలియజేయాలన్నారు. నియంత్రణ యొక్క ఎక్విప్మెంట్ అందుబాటులో ఉంచుకో వాలన్నారు. అదేవిధంగా నియంత్రణ కొరకు మౌలిక సదుపా యాలు ఏర్పరుచుకోవాలన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించకుండా, ప్రజానీకానికి తెలపకుండా చమురు సహజ వాయువులు నిక్షపాల సమాచారం ముంద స్తుగా తెలపకుండా ఎటు వంటి రీ ఓపెన్ కార్యకలాపాలు స్థానికంగా నిర్వహించ రాదని ఆయన ఖరాకండిగా ఓఎన్జిసి ప్రతినిధులకు సూచించారు. భవిష్యత్తులో ప్రికాషన్స్ అన్ని తప్పనిసరిగా పాటించాలన్నారు. ఇరుసమండ గుబ్బల వారిపాలెం లక్కవరం చింతపల్లి గ్రామాలకు ఒక కామన్ ఫెసిలిటీ సెంటర్ ఓఎన్జిసి నిర్మించాలన్నారు. ఈ ప్రాంత చమురు సహజవాయువులను తరలించుకు వెళుతున్నారని కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద స్థానికంగా యువతకు ఓఎన్జిసి కార్యకలాపాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఓఎన్జిసి బ్రాండ్తో చుట్టుపక్కల 60 గ్రామాలకు కేంద్రంగా ఉన్న లక్కవరం గ్రామంలో ఉన్న రెండున్నర ఎకరాలలో సుమారు 25 కోట్ల నిధులు సమకూర్చి ఆరోగ్య ప్రదాయినిగా నిలిచే మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించి ఈ ప్రాంత ప్రజానీ కానికి ఆరోగ్య భద్రతకు అండగా నిలవాలన్నారు. ఈ పాత్రికేయులు సమావేశంలో ఓఎన్జిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్ట ర్లు విక్రమ్ సక్సేన , శాంత నూరు దాసు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఎస్సైలను అభినందించిన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం నాడు ఒక విశేష కార్యక్రమం జరిగింది. 1989 కానిస్టేబుల్ బ్యాచ్‌కు చెందిన ఆరుగురు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లకు సబ్-ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మర్యాదపూర్వకంగా కలిశారు.పదోన్నతి పొందిన వారిలో వై.ఎస్. నారాయణ, బి. వెంకటేశ్వరరావు, టి. ప్రసాద్ రావు, సత్యనారాయణ, ఎస్. రాంబాబు, శ్రీనివాసరావు మరియు ఇతర సహచరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వారందరికీ శుభాకాంక్షలు తెలిపి, మిఠాయిలు తినిపించి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. "పదోన్నతి అనేది కేవలం హోదా పెరగడం మాత్రమే కాదు, బాధ్యత పెరగడం కూడా. సుదీర్ఘ కాలం పాటు శాఖకు సేవలు అందించిన అనుభవంతో, ఇప్పుడు ఎస్సై హోదాలో ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలి" అని దిశానిర్దేశం చేశారు. పదోన్నతి పొందిన అధికారులు తమ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిన ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎంపీ సహకారంతో ఇరుసుమండ బ్లోఔట్ వద్ద రాత్రికి రాత్రి రోడ్డు నిర్మాణం



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో బ్లోఔట్ ప్రాంతానికి రోడ్డు అవసరమని ఓఎన్జీసీ నిపుణుల బృందం కోరడంతో తక్షణమే స్పందించిన అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి రాత్రికి రాత్రి రోడ్డు నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. దీంతో ప్రమాద స్థలంలోని శకలాలను తొలగించే ప్రక్రియను వేగవంతం చేశారు,

## నేడు ఏ.పి.పి.ఎస్.సి. కంప్యూటర్ బేసిక్ డిపార్ట్మెంటల్ రాత పరీక్షలు

### జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు కంప్యూటర్ బేసిక్ డిపార్ట్మెంటల్ రాత పరీక్షలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జనవరి ఎనిమిదో తేదీ గురువారం స్థానిక భట్లపాలెం ఇంజనీరింగ్ కాలేజ్, కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలోని శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల నందు నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టీ. నిశాంతి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల నందు 88 మంది బి వి సి ఇంజనీరింగ్ కళాశాల నందు 175 మంది వెరసి 263 మంది అభ్యర్థులతో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారని అభ్యర్థులు అర్థగంట ముందుగా పరీక్ష హాజరుకావాలని ఆమె సూచించారు పరీక్షల నిర్వహణకు గాను పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. నిష్పక్షపాతంగా జవాబుదారీతనంతో పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.పరీక్షలకు హాజ రయ్యే అభ్యర్థులకు త్రాగునీరు నిరంతరాయంగా విద్యుత్ సదుపాయం, ప్రాథ మిక వైద్య శిబిరం తదితర ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల రూట్ లలో అభ్యర్థుల సౌకర్యార్థం రానుపోను బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ఆర్టీసీ వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీఎస్సీ సెక్షన్ అధికారి డిపిఓ శాంత లక్ష్మ మున్సిపల్ కమిషనర్ వి. నిర్మల్ కుమార్ దుర్గారావు దొర కలెక్టరేట్ సిబ్బంది నాగలక్ష్మమ్మ, రెండు కేంద్రాల ఇన్చార్జిల్ డిప్యూటీ తాసిల్దార్లు బి గోపాలకృష్ణ ఏ సుబ్రహ్మ ణ్యం తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ శతదినోత్సవ సభను జయప్రదం చేయండి




ప్రజభూమి ప్రతినిధి - ఎటపాక

ఈనెల 8 న జరిగే సీపీఐ శత దినోత్సవ సభను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కందుకూరి స్వర్ణ అన్నారు. గన్నవరంలో సీపీఐ మండల ముఖ్య నాయకుల సమావేశం పాల్గొని పార్టీ వందసంత్సరాల ఆవిర్భావ దినోత్సవ సభను విజయ వంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి రామక్రిష్ణ, తెలంగాణ రాష్ట్ర కార్య దర్శి ,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, రంపచోడవరం, చింతూరు డివిజన్ నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము, మండల కార్యదర్శి నాగరాజు, గడ్డం వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, కళావతి పాల్గొన్నారు.

## వృద్ధులకు, అనాధలకు అండగా ఉందాం : డా. చప్పిడి



ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

వృద్ధులకు అనాధలకు మానవతా దృక్పథంతో అండగా ఉందామని రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. కాకినాడ జిల్లా అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు, ఎస్ ఎల్ సి సి మెంబర్ అలై మద్దా వికాష్ అధ్యక్షతన కాకినాడ ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల విముక్తి కాలనీ నందు వై విజయరత్నకుమారి జన్మదినం సందర్భంగా వృద్ధులకు చీరలు, లుంగీలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అదే విధంగా డి సి టి అలై కిరణ్ కుమార్ తల్లి మరియమ్మ క్రిస్మస్ వేడుకను పురస్కరించుకుని కాలనీ వాసులకు అన్నదాన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 106 డిస్ట్రిక్ట్ గవర్నర్ అలయ్ వెంకే గోవిందరాజు, విశిష్ట అతిథిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ కమిటీ మెంబర్, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, గౌరవ అతిథిగా సౌత్ మల్టిపుల్ ట్రెజరర్ అలై వనం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ విముక్తి కాలనీ వాసులకు ముందుగా క్రిస్మస్ నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే ఈరోజు జన్మదినం సందర్భంగా చీరలు పంపిణీ చేస్తున్న విజయ రత్న కుమారి కి జన్మదిన శుభాకాంక్షలు, భోజనాలు ఏర్పాటు చేసిన మరియమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వృద్ధులకు అనాధలకు వికలాంగులకు మనం అండగా ఉంటూ మనకు ఉన్నదాంట్లో వారికి అవసరమైనప్పుడు సహాయం చేస్తూ ముందుకు వెళ్లాలని ప్రతి ఒక్కరూ సమాజంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేసినప్పుడే వారి లోటును మనం తీర్చిన వారు అవుతాం అని అన్నారు. గవర్నర్ మాట్లాడుతూ గతంలో ఈ కాలనీ నందు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని ఇంత మంచి కార్యక్రమం నిర్వహిస్తున్న స్వాతి హెల్పింగ్ హాండ్స్ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ విముక్తి కాలనీ వాసులకు ప్రతినెల క్లబ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని అలాగే వారికి అవసరమైన మందులను కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఇక్కడ ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ముఖ్య కారణమైన కిరణ్ అలాగే రామదేవ్ బాల త్రిపుర సుందరిలను ప్రత్యేకంగా అభినందించారు. క్లబ్ అధ్యక్షులు వికాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పూర్వపు గవర్నర్ లు అలై టీ వరలక్ష్మ, అలై కే మునిరెడ్డి మాట్లాడుతూ మేము గవర్నర్లుగా ఉండగా కూడా స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఇటువంటి కార్యక్రమాలు ఇక్కడ చేశారని తెలియజేశారు. డిసిఎస్ అలై పెంకే శివకుమార్,అలై శ్రీదేవి, డిసీలు అలై కాకరపల్లి శ్రీనివాస్, అలై వనుం ఉపేంద్రనాథ్, పాస్టర్ సురేష్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య చర్మవ్యాధుల హాస్పిటల్ వారిచే ప్రథమ చికిత్స కిట్లు ఏర్పాటు

ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం



స్థానిక ఏపీఎస్ఆర్టీసీ అమలాపురం డిపోలో ప్రయాణికుల సౌకర్యార్థం అత్యవసర సమయంలో ఉపయోగపడే విధంగా ఆర్టీసీ బస్సులలో ప్రథమ చికిత్స కిట్లు ( ఫస్ట్ ఎయిడ్ మెడిసిన్స్) ఏర్పాటు చేయవలసి ఉండగా, డాక్టర్ కడి రమేష్. శ్రీ సూర్య చర్మవ్యాధుల హాస్పిటల్, అమలాపురం వారిచే వంద ప్రథమ చికిత్స కిట్లు బుధవారం నాడు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీ డి.ఎల్.ఎన్ శర్మ కి అందజేశారు. డిపో మేనేజర్ శర్మ ప్రథమ చికిత్స కిట్లు వితరణ చేసినందుకు డాక్టర్ రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ దేవి, అసిస్టెంట్ మేనేజర్ ప్రతిమ, ఓపిఆర్ఎస్ సూపర్వైజర్ వరహాల బాబు, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## ఇంటర్మీడియట్ బోర్డు పబ్లిక్ పరీక్షల నిర్వహణ సజావుగా, నిస్పాక్షకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

### జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ఇంటర్మీడియట్ బోర్డు పబ్లిక్ పరీక్షల నిర్వహణ సజావుగా, నిష్పాక్షకంగా జరిగేలా పగడ్బందీగా చర్యలు గైకొనాలని జాయింట్ కలెక్టర్ నిశాంతి వెల్లడించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై కమిటీ సభ్యులకు సమీక్షంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యాత్మక కేంద్రాలపై నిఘా, ప్రాక్టికల్ పరీక్షలు కఠినతరం చేయాలని ఇంటర్మీడియెట్ బోర్డు ఆదేశించిందన్నారు ఇంటర్మీ డియట్ ప్రాక్టికల్, పబ్లిక్ పరీక్షల నిర్వహణకై అన్ని ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాల్లో సీసీ_మెరాలను తప్పని సరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు సీసీ_మెరాల ను చేసి నేరుగా బోర్డు కార్యాలయానికి అనుసంధానం చేయాలని, దీనివల్ల పరీక్షల నిర్వహణ లో పూర్తి పారదర్శకత సాధ్యమవుతుందని తెలిపారు. సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి, వాటిని రాష్ట్ర కార్యా లయం నుంచే నిరంతరం పర్యవేక్షంచనున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల పబ్లిక్ పరీక్షలు, ఇంటర్ విద్యలో చేపడు తున్న కార్యక్రమాలను వివరిం చారు. ఈ మార్పుల పై పరీక్ష కేంద్రాల సిబ్బంది, అధికా రులు సంపూర్ణ అవ గాహనతో బాధ్యతాయుతం గా విధులు నిర్వర్తించాలని సూచించారు. సీసీ_మెరాల నిఘా నేపథ్యంలో ఎలాంటి అక్రమాలకు ఆస్కారం ఉండదన్నారు.సీసీ_మెరా సౌకర్యాలు అవసరమైన చోట ఏర్పాటు చేయడంపై సంబంధిత అధికారులతో సమన్వయం చేయాలన్నారు. మాల్‌ప్రాక్టీస్ నివారణకు జిల్లాస్థాయిలో ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు, కంట్రోల్ రూమ్ వ్యవస్థను మరింత బలోపే తం చేయాలన్నారు.బోర్డు గుర్తించిన సెన్సిటివ్ సెంటర్ల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ ఉండేలా మైక్రో లెవెల్ ప్లాన్ సిద్ధం చేయాలి హాల్ టికెట్ల తనిఖీ, బయోమెట్రిక్/ఫోటో వెరిఫికేషన్, పరీక్ష కేంద్రానికి మొబైల్ ఫోన్లు, గెజెట్స్ పూర్తిగా నిషేధం, ప్రశ్నాప త్రాల భద్రత, సీల్డ్ ప్యాట్ల ఓపెనింగ్ ప్రక్రియ అంతా హ్యాండ్‌బుక్‌లోని మార్గదర్శకాలకు అనుగుణంగా మాత్రమే జరుగాలని కేంద్ర సూపరింటెండెంట్లు, ఇన్విజి లేటర్లకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలన్నారు. ప్రతి పరీక్ష



అవసరమైన ఇన్విజిలేటర్లు, టెక్నికల్ సిబ్బంది, పోలీస్ బందో బస్తు, ఆరోగ్య సిబ్బంది ముందుగానే డ్యూటీ చార్ట్ ప్రకారం కేటాయించి, వారికి ముందస్తు ఓరియెంటేషన్, బ్రీఫింగ్ నిర్వహించాలన్నారు. బోర్డు మార్గదర్శకాల ప్రకారం అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్స్ విజయవంతంగా, ఏ ఒక్క విద్యార్థికి ఇబ్బంది కలగకుండా, ఏఒక్క సెంటర్ లో కూడా మాల్‌ప్రాక్టీస్ సంఘటనలు లేకుండా నడపడం మన జిల్లా పరిపాలన, విద్యా శాఖ, పోలీసులు, ట్రాన్స్‌పోర్ట్, హెల్త్ తదితర శాఖల సమిష్టి బాధ్యత. అందరూ సమన్వయంతో కృషి చేసి జిల్లా ఆదర్శంగా నిలిచేలా ఈ పరీక్షలను నిర్వహించాలన్నారు. జిల్లా ఇంటర్మీ డియట్ అధికారి కే చంద్రశేఖర్ ప్రసంగిస్తూ ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలు మూడుదశలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లావ్యా ప్తంగా 25, 907 మంది మొదటి రెండో సంవత్సర విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. క్వాలి ఫైయింగ్ పరీక్షలు ఈనెల 21, 23 తేదీలలో మొదటి సంవ త్సర విద్యార్థులు వ్రాయాల్సి ఉందన్నారు ఈ పరీక్షలకు 13,131 మంది హాజరు అవు తారన్నారు రెండో దశలో ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 27 నుండి ఫిబ్రవరి 10 వ తేదీ వరకు ఒకేషనల్ విద్యార్థుల ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయ న్నారు. ఉదయం 9 గంటల నుండి 12:00 వరకు మ ధ్యాహ్నం రెండు నుండి ఐదు వరకు రెండు సంవ త్సరాలు విద్యార్థులకు జరుగుతాయన్నారు. ఫైనల్ రాత పరీక్షలు ఫిబ్రవరి 23 నుండి మార్చి 24 వరకు నిర్వహి స్తారన్నారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు 40 పరీక్ష కేంద్రాలలో నిర్వహించడం నున్నట్లు తెలిపారు. జనర ల్ ప్రాక్టికల్స్ 51 పరీక్ష కేంద్రాలు ఒకేషనల్ పరీక్ష 35 కేంద్రాలలో నిర్వహిస్తారన్నారు ప్రతి కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుం దని సీసీటీవీ_మెరా పర్యవేక్ష ణలో పరీక్షలు నిర్వహిస్తా రని తెలిపారు సురక్షత త్రాగునీరు నిరంత రాయంగా విద్యుత్ సరఫరా ఉండాలన్నారు. ఈ కార్యక్ర మంలో పబ్లిక్ పరీక్షల నియంత్రణ అధికారి హనుమంత రావు, డిఎంహెచ్వో దుర్గారావు దొర పోలీస్ ట్రాన్స్కో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
గురువారం 08 జనవరి 2025

## శివాజీ విగ్రహ ఆవిష్కరణ కరపత్రాల విడుదల



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో ఫిబ్రవరి నెల 19వ తేదీన హిందూపురం పట్టణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కరపత్రాలను బుధవారం వైకాపా కార్యాలయంలో విడుదల చేశారు. వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త దీపిక, వైకాపా నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి తోపాటు విగ్రహ ఏర్పాటు కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఫిబ్రవరి 19వ తేదీన తిరిగి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణకు పెద్ద ఎత్తున తరలిరావాలని కమిటీ ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రవి నాయక్, నవీన్, ప్రాణేష్, అవినాష్, ప్రణయ్, నరేంద్ర, వైఎస్ఆర్సిపి నాయకులు నక్కలపల్లి శ్రీరాం రెడ్డి, నాగమణి, వరుణ్ రెడ్డి, పి.సడ్లపల్లి బాలు, సహేరా భాను తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఆలయ వార్షికోత్సవానికి ఆహ్వానం

హిందూపురం పట్టణంలోని లక్ష్మీపురంలో వెలసిన శ్రీ ఫలసిద్ధి వినాయక స్వామి దేవాలయ 22వ వార్షికోత్సవ కార్యక్రమానికి వైయస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ దీపికా వేణురెడ్డిని ఆలయ కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు ఇన్చార్జిలు నాగరాజు, జయచంద్ర, ఆలయ పూజారి శేషాద్రి, ఆలయ కమిటీ మెంబర్ అశ్వతప్ప, భాస్కర్, హరీష్ ప్రదీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కాలమానిని విడుదల



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కాలమానిని బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సమక్షంలో ఉద్యోగులు విడుదల చేశారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్లికార్జున తదితరులు నూతన సంవత్సర కాలమానిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యతల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవీంద్రారెడ్డి, కార్యదర్శి ప్రహ్లాద రెడ్డి, మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే రోడ్డును పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

### -ప్రత్యామ్నాయ రాకపోకలపై చర్చలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని రైల్వే రహదారిని బుధవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, బాలాజీ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పరిశీలించారు. గురువారం రైల్వే రహదారిని నూతనంగా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో వాహనాల రాకపోకలు తదితర అంశాలపై స్వయంగా పరిశీలించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాలుగు సంవత్సరాలుగా నిలిచిపోయిన రైల్వే రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభించడం జరుగుతుందన్నారు. 70 అడుగుల రోడ్డుతో మధ్యలో డివైడర్, సెంట్రల్ లైటింగ్స్ తో సుందరీకరణ చేసి, త్వరలోనే ఈ రోడ్డు పూర్తి చేస్తామని తెలియజేశారు. రహదారి నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రజలు రాకపోకలను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సాగించాలని సూచించారు. త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సతీష్ కుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహళ్లి ఆనంద్ కుమార్, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, శివశంకర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## "పొలం పిలుస్తోంది లో భాగంగా ఉద్యాన పంటలపై అవగాహన "



ప్రజాభూమి, ఎన్ పి కుంట

మండలంలోని మరికొమ్మదిన్నె గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యాన అధికారి ప్రతాప రెడ్డి మాట్లాడుతూ మామిడి తోటలు మొగ్గ మరియు పూత దశలో ఉన్నందువలన 13-00-45 5 గ్రా/లీ, ఫార్ములా ఫోర్ 5 గ్రా /లీ, బోరాన్ 1గ్రా /లీ కలిపి పిచికారి చేసుకోవాలి అని, తేనె మంచు పురుగు మరియు తెగుళ్ల నివారణకు బుప్రోఫైజెన్ 0.80 మి.లీ, కార్బెండి జిమ్ 1 గ్రా /లీ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. తర్వాత కూరగాయలు మరియు తీగజాతి పండ్లు పెంపకంలో నేల ఆరోగ్యం మరియు ఎరువుల యాజమాన్యం పై ఆయన మాట్లాడుతూ ముందస్తుగా ఎరువుల యాజమాన్యం గురించి వివరిస్తూ 90 కేజీల పేడ ఎరువులో 1 కిలో శిలీంద్ర నాశని ట్రైకోడెర్మా విరిడి మరియు బెల్లం నీళ్లు కలిపి 15 రోజులు వరకు మగ్గపెట్టి ఆ తర్వాత సూడోమోనాస్, ఫాస్ఫరస్ సొల్యూబ్ బ్యాక్టీరియా, పొటాష్ సోల్యూబ్ బ్యాక్టీరియా అన్నిటినీ కలిపి తడిగా ఉన్న భూమిలో చల్లుకోవాలని తద్వారా మనకు భూమిలో తెగుళ్లు మరియు బ్యాక్టీరియా సంబంధించిన అవశేషాలు అరికట్టవచ్చునని వారు తెలిపారు. అదేవిధంగా ఎరువులు వాడకంలో మొదటిగా రైతులు మొదటిగా డ్రిప్ ఎరువులు వాడేటప్పుడు ఎకరానికి అరకిలో లేదా ఒక కిలో చొప్పున వదులుకుంటూ చెట్టు పెరుగుదల బట్టి ఎరువుల మోతాదును పెంచుకుంటూ వెళ్లి చివరి దశల్లో ఎకరాకు నాలుగు నుండి ఐదు కిలోల వరకు వదలవచ్చును. ఇలా చేయడం వలన భూమి ఆరోగ్యంగా ఉంటూ రైతులకు ఖర్చులు తగ్గించుకునే మార్గం ఏర్పడుతుంది. అలాగే ఎప్పటికప్పుడు కూరగాయ పంటలు సాగు చేస్తున్న పొలాల్లో మల్చింగ్ పేపర్ ను పంట అయిన తర్వాత జాగ్రత్తగా తొలగించవలెనని లేని ఎడల నేల ఆరోగ్యం దెబ్బతిని రోగాలు ఎక్కువగా వృద్ధి చెంది నేలలోనే పోషకాలను అందుకోలేక మొక్కలు పెరుగుదల అభివృద్ధి చెందదు. అలాగే అన్ని ఉద్యాన పంటల్లో వేస్ట్ డీకంపోజర్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి రైతులతో మాట్లాడుతూ మండలంలో ఎక్కడ ఎరువుల కొరత లేదని, ఈ పంట నమోదు త్వరగా నమోదు చేయించుకోవాలని అలాగే నానో యూరియా నానో డిఏపి ఎలా వాడాలో అవగాహన కల్పించారు. అలాగే రైతు రిజిస్ట్రేషన్ సంఖ్య వేగవంతం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది కార్తీక్ తో పాటు సర్పంచ్ తిరుమల నాయుడు అభ్యుదయ రైతులు కేపీ అంజనప్ప నాయుడు, చంద్రప్ప నాయుడు, రాఘవరెడ్డి మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# నేరం జరిగిన వెంటనే సంఘటన స్థలంలోకి చేరుకునే విధంగా క్లూస్ టీం బృందాలు ఏర్పాటు : జిల్లా ఎస్పీ

- నేర పరిశోధనలో కీలక ముందడుగు
- అన్ని పోలీస్ సబ్ డివిజన్లకు క్రైమ్ స్పాట్ వాహనాలు
- నేరాలను శాస్త్రీయంగా, వేగవంతంగా ఛేదించడమే లక్ష్యం : జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్
- క్రైమ్ స్పాట్ క్లూస్ టీం వాహనాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ






ప్రజా భూమి, ధర్మవరం

రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో డిజిపి ఆదేశాల మేరకు నేరాలను సమర్థవంతంగా అదుపు చేయడంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లాలోని ప్రతి పోలీస్ సబ్ డివిజన్‌కు జీపీఎస్ సదుపాయాలతో కూడిన ప్రత్యేక క్రైమ్ స్పాట్ వాహనాలను అందజేస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం క్రైమ్ స్పాట్ క్లూస్ టీం ప్రత్యేక వాహనాలను జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ శ్రీమతి అంకిత సురాని ఐపీఎస్, డీఎస్పీ హేమంత్ కుమార్ తో కలిసి జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు జిల్లాలో ఏదైనా నేర సంఘటన జరిగితే ఆధారాల సేకరణ కోసం జిల్లా కేంద్రం నుంచి క్లూస్ టీం రావాల్సి వచ్చేదని, ఆలోపు కీలకమైన ఆధారాలు చాలావరకు కనుమరుగయ్యే పరిస్థితి ఉండేదని చెప్పారు. ఈ లోపాన్ని పూర్తిగా తొలగించేందుకు ప్రతి సబ్ డివిజన్‌కు ఒక ప్రత్యేక క్రైమ్ స్పాట్ వాహనాన్ని కేటాయించడం జరిగిందన్నారు. వేలిముద్రలు, భౌతిక ఆధారాలు, సాంకేతిక ఆధారాలను సేకరించేందుకు అవసరమైన ఆధునిక పరికరాలతో ఈ వాహనాలు పూర్తిగా సన్నద్ధంగా ఉంటాయని, నేర సంఘటన సమాచారం అందిన వెంటనే తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని ఆధారాలను భద్రంగా సేకరించేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ వాహనాలు 24 గంటలు సేవలందించే విధంగా డ్రైవర్లను కేటాయించడంతో పాటు, ప్రతి వాహనానికి ఒక ఇన్‌చార్జి అధికారితో పాటు ఇద్దరు సిబ్బందిని నియమించి, వారికి ప్రత్యేక శిక్షణ కూడా అందించామని ఎస్పీ తెలిపారు. జిల్లాలోని ఐదు పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలో మారుమూల గ్రామాల్లో కూడా దొంగతనాలు, హత్యలు, ఇతర తీవ్రమైన నేర సంఘటనలు జరిగిన వెంటనే క్రైమ్ స్పాట్ వాహనంతో పాటు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని స్థానిక పోలీసులకు పూర్తి సహకారం అందిస్తారన్నారు. సచివాలయంలో పనిచేసే మహిళా పోలీస్ ఉద్యోగులు నేరం జరిగిన సమాచారం తెలిసిన వెంటనే క్లూస్ టీం వారికి తెలియజేస్తే పది నుంచి 15 నిమిషాలలోనే సంఘటన స్థలానికి చేరుకుంటారన్నారు. నేర సంఘటనలు జరిగినప్పుడు ప్రజలు ఘటన స్థలంలోని ఆధారాలను చెరిపివేయకుండా, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ ప్రజలను కోరారు. ప్రజల సహకారం వల్లే నేరాలను వేగంగా ఛేదించి నిందితులను శిక్షించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. అడిషనల్ ఎస్పీ శ్రీమతి అంకిత సురాని ఐపీఎస్ మాట్లాడుతూ. క్రైమ్ జరిగిన వెంటనే క్రైమ్ స్పాట్ వాహనాలు బృందాలు అక్కడికి చేరుకొని నేర సంఘటనలో ఫింగర్ ప్రింట్స్, సీసీ కెమెరాలలో రికార్డ్ అయిన వంటి వాటిని సాక్షదారాలతో సేకరిస్తారని అడిషనల్ ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు, అడిషనల్ ఎస్పీ శ్రీమతి అంకిత సురాని ఐపీఎస్, డీఎస్పీ హేమంత్ కుమార్, సిసి చిరంజీవి, సిఐలు రెడ్డప్ప, బత్తలపల్లి సిఐ ప్రభాకర్, ముదిగుబ్బ సిఐ సునీత, వన్ టౌన్ ఎస్సై ఉమాదేవి, రూలర్ ఎస్ఐ రాజశేఖర్, క్లూస్ టీం ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఆర్ ఐ వలి ఎస్సైలు టీం సిబ్బంది పాల్గొన్నారు.

# గొట్లూరులో ఖరీఫ్ఉ2025 కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన హరీష్ బాబు

### రైతులకు గిట్టుబాటు ధర, సాగునీటి భరోసా, పారదర్శక పాలన ఉ ఇవే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : హరీష్ బాబు





ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలో ఖరీఫ్ఉ2025 పంట కాలానికి సంబంధించిన కందులు కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., రైతులు పండించిన ప్రతి గింజకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాలు రైతులకు బలమైన భరోసాగా నిలుస్తున్నాయని అన్నారు. అధికారులు, రైతు సేవ కేంద్రాల సిబ్బంది రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, కంది కొనుగోలు మరియు విత్తన సేకరణ ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా, ఎటువంటి అవకతవకలు లేకుండా పూర్తి చేయాలని స్పష్టంగా ఆదేశించారు. ప్రభుత్వం ఖరీఫ్ఉ2025 పంట కాలానికి కందుల కొనుగోలు కోసం కనీస మద్దతు ధరను క్వింటాలుకు రూ.8,000గా నిర్ణయించిందని తెలిపారు. ప్రతి రైతు నుండి ఒక ఎకరాకు గరిష్టంగా 4.25 క్వింటాల వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతుకు ఎకరాల పరిమితి ఏదీ లేదని స్పష్టం చేశారు. కందుల సేకరణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ (ఏపీ మార్క్ ఫీడ్) నిర్దేశించిన కనీస నాణ్యత ప్రమాణాలను రైతులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేయడంలో నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ (ఎన్ సి సి ఎఫ్) పర్యవేక్షణలో, రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతు అందిస్తోందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని, మధ్యవర్తుల చేత మోసపోవద్దని హరీష్ బాబు సూచించారు. అదేవిధంగా, రైతు కష్టమే మా కష్టం ఉ రైతుకు నీరే మా తొలి ప్రాధాన్యం అనే భావంతో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గ రైతుల సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అత్యంత చొరవతో చర్యలు తీసుకుంటున్నారని హరీష్ బాబు తెలిపారు. హంద్రీఉనీవా_నాల్ నుంచి పీఏబీఆర్ రిజర్వాయర్‌కు నీటిని తరలించి, అక్కడి నుంచి ధర్మవరం రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి మండలాలకు సాగునీరు అందించే దిశగా అధికారులు పలుమార్లు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేశారని పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, సాగునీటి భరోసా, పారదర్శక పాలన ఇవే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని, రైతు సంక్షమమే ప్రభుత్వ ప్రధాన అజెండా అని హరీష్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మనాయక్, మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, బీజేపీ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, బీజేపీ ఓబిసి జిల్లా అధ్యక్షులు అనిల్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆజాద్ బాబు, గ్రామ కమిటీ సభ్యులు నారాయణస్వామి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాల: డిఆర్ఓ ఏ.మలోల



ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి


గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని డిఆర్ఓ ఏ.మలోల ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై ఆయా శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను బాగా నిర్వహించాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ ఓవరాల్ ఇంచార్జిగా ఉంటారన్నారు. జనవరి 26వ తేదీన నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు ముందుగానే చేపట్టాలన్నారు. పెరేడ్ కోసం ఎన్సిసి, ఇతర స్కౌట్ విద్యార్థుల ఏర్పాటు చేయాలన్నారు. ప్రోటోకాల్ ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓకి సూచించారు. జాతీయ సమైక్యత ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకి సూచించారు. ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేయాలని, ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు తెలియజేసేలా శకటాల ప్రదర్శన చేయాలని, ప్రభుత్వ అభివృద్ధి సంక్షమ పథకాలపై స్టాల్స్ ఏర్పాటు అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. హాజరైన వారికి స్నాక్స్, వాటర్ అందించాలన్నారు. ప్రధాన వేదిక వద్ద స్టేజ్ డెకరేషన్, సిట్టింగ్ ఏర్పాట్ల వద్ద అవసరమైన చర్యలు తీసుకొని పనులను పూర్తి చేయాలన్నారు. జిల్లా ప్రగతిపై సందేశం సిద్ధం చేయాలన్నారు. వివిధ శాఖల ద్వారా ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులకు అందించే ప్రశంసా పత్రాల వివరాలను వెంటనే కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని కార్యక్రమాలను విజయవంతం చేయుటకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పి రియాజ్ భాష,ఆర్డీఓ కేశవనాయుడు, డిఈఓ ప్రసాద్ బాబు, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, జిల్లా సైనిక సంక్షమ శాఖ అధికారి తిమ్మప్ప, డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, డిఈఓ ప్రసాద్ బాబు, డిఆర్డీఏ పిడి శైలజ, ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారి రవి, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, హౌసింగ్ పిడి శైలజ, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్డీసి మల్లికార్జున, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు



ప్రజా భూమి, అనంతపురము ప్రతినిధి

జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ న్యూఢిల్లీ వారి ఆదేశాల మేరకు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు అనంతపురం జిల్లా ప్రధాన న్యాయమూర్తి అయిన ఇ. భీమారావు ఆదేశాల మేరకు బుధవారం ఎలిమినేటింగ్ చైల్డ్ మ్యారేజెస్, 2025 లో భాగంగా 100 రోజుల ప్లాన్ ఆఫ్ యాక్షన్ అనగా డిసెంబర్ 17 తేదీ నుండి మార్చ్ 27 తేదీ వరకు సంబంధించి అనంతపురం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎన్.రా జశేఖర్ పాల్గొనున్నారు. బుధవారం అనంతపురము కోర్ట్ రోడ్ లోని నెహ్రూ మున్సిపల్ హై స్కూల్, శ్రీ కృష్ణ దేవరాయ మున్సిపల్ హై స్కూల్ నందు న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఆడపిల్లలకు చదువు పట్ల జిజ్ఞాసను పెంచి వారి అభివృద్ధిని హితోదికంగా వారి కుటుంబ శ్రేయస్సును కోరుకుందాం అన్నారు. ఈ బాల్య వివాహాలు అన్న దురాచారం పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని, ఇలాంటి వాటి పట్ల జాగరుకతతో ఉండి మెరుగైన సమాజం ఎదుగుదలకు మన వంతు తోడ్పడదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎస్సీ కమిషన్ సభ్యురాలిని సత్కరించిన టిడిపి శ్రేణులు



ప్రజాభూమి, లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షి లో నూతనంగా ఎంపికైన ఎస్సీ కమిషన్ సభ్యురాలు రామాంజినమ్మను టిడిపి శ్రేణులు ఘనంగా సత్కరించారు. బుధవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, మాజీ ఎంపీపీ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్ కుమార్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ క్రిష్టప్ప తదితరులు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి కల్లూరు గ్రామానికి చెందిన రామాంజనమ్మ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసిందన్నారు. అప్పట్లో లేపాక్ష మండల జడ్పిటిసిగా పార్టీ అవకాశం కల్పించిందన్నారు. అదేవిధంగా పార్టీ పదవులను కూడా అధిష్టానం రామాంజనమ్మకు అవకాశం కల్పించిందన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని వారు నాయకులకు కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధార్థ, నాయకులు మారుతి ప్రసాద్,షేక్షవలి, చంద్రశేఖర్ గౌడ్, అంగడి అంజి, తెలుగు మహిళ అరుణమ్మ, డైరీ శ్రీరామప్ప, మంజునాథ్, తిప్పారెడ్డి, మూర్తి, నరసప్ప లతోపాటు అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జన్మనిచ్చిన సీమకే చంద్రబాబు వెన్నుపోటు!

## - జన్మనిచ్చిన నేల పట్ల కృతజ్ఞత చూపాల్సిన చోట, అదే నేలకు వెన్నుపోటు - వైకాపా నాయకులు

ప్రజాభూమి,పులివెందుల




జన్మనిచ్చిన సీమకే చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచారని, తాను పురుడు పోసుకున్న రాయలసీమను కూడా పట్టించుకోకుండా, సీమ ప్రజల ఆకాంక్షలను పక్కనపెట్టి తీసుకున్న నిర్ణయాలు తీవ్ర విమర్శలకు దారి తీస్తున్నాయి అని, మాజీ చైర్మన్ రసూల్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, దేరంగుల చంద్రమౌళి, కనక, నూరుల్లాలు అన్నారు. బుధవారం పాత ఎమ్మెల్యే కార్యాలయంలో వారు విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ కరువుకు ప్రతీకగా మారిన రాయలసీమకు కృష్ణా జలాలు పరుగెత్తాలన్న కలను సాకారం చేసినది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనే విషయం సీమ ప్రజలు మరచిపోలేరు అన్నారు. రాయలసీమ అభివృద్ధి అంటే నీరు, నీరు అంటే సాగునీటి ప్రాజెక్టులే అన్న దూరదృష్టితో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచించారు అన్నారు. రాయల సీమ భవిష్యత్తు నీటి అవసరాలను మూడుదశా బ్దాల క్రితమే అంచనా వేసిన ఆయన, డాక్టర్ మైసూరా రెడ్డి, శేషశయరెడ్డిలతో కలిసి లేపాక్ష నుంచి నంద్యాల వరకు పాదయాత్ర చేపట్టారు అన్నారు. ఆ పాదయాత్ర ముగింపులో జరిగిన రైతు మహాసభలో సీమకు కృష్ణా జలాల విని యోగం ఎంత అవసరమో ప్రజల ముందు స్పష్టంగా వివరించారు అన్నారు. వైయస్ ముఖ్యమంత్రి అయ్యాక ఆ ఆలోచనలకు కార్యరూపం దాల్చింది అన్నారు. అప్పటివరకు కేవలం 11 టీఎంసీల సామర్థ్యం ఉన్న పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ను సుమారు 44 వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యానికి పెంచారు అన్నారు. గండికోట ప్రాజెక్టుకు నీరు తెప్పించడం అసాధ్యం అన్న భావనను చెరిపివేసి, సుసాధ్యం చేసి చూపించిన నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. సాగునీటి రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతూ జలయజ్ఞం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు అన్నారు. ఈ క్రమంలో సుమారు 4500 కోట్లు రూపాయల వ్యయంతో, అమెరికా నుంచి ప్రత్యేక యంత్రాలను ఓడరేవుల ద్వారా తెప్పించి గండికోట సొరంగాన్ని నిర్మింపజేశారు అన్నారు. ఇది కేవలం ఒక ప్రాజెక్టుకాదురాయలసీమకు జీవనాడిగా మారిన చారిత్రక ఘట్టం అని తెలిపారు. ఆ కృషికి ప్రతీకగా 2006 జనవరి 1న బ్రహ్మసాగర్ ప్రాజెక్టుకు తొలిసారిగా నీటిని విడుదల చేసి, సీమ రైతుల కళ్లలో ఆనంద భాష్పాలు తెప్పించారు అన్నారు. నీటి కొరతతో వలసలు, ఆత్మహత్యలు ఎదుర్కొన్న రాయలసీమకు ఇది ఆశాకిరణంగా నిలిచింది అన్నారు. ఇలాంటి చరిత్ర ఉన్న సీమను నిర్లక్ష్యం చేయడం, సాగునీటి హక్కులను కాలరాయడం సీమ ప్రజలు ఎన్నటికీ మన్నించలేని ద్రోహం అన్నారు. రాయలసీమ అభివృద్ధి అంటే మాటలు కాదు వైయస్ చూపిన దారిలో నడిచే సంకల్పం కావాలి అన్నారు. లేదంటే, చరిత్ర క్షమించదు ప్రజలు మరిచిపోరు అన్నారు. శ్రీశైలంలో 880 అడుగుల నీటి మట్టం ఉంటేనే రాయలసీమకు నీటిని తీసుకురావడానికికి ఆస్కారం ఉంది అన్నారు. అందుకే గత వైఎస్సార్ పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 11వేల క్యూసెక్కుల నుంచి 44వేల క్యూసెక్కులకు పెంచారు అన్నారు. ఆనాడు తెలంగాణ కాంగ్రెస్ నేతలు అడ్డుపడినా ఈ ప్రాంత ప్రయోజనాలను కాపాడారన్నారు. 854 అడుగుల వద్ద 7వేల క్యూసెక్కులు, 841 అడుగుల వద్ద 2వేల క్యూసెక్కుల చొప్పున డ్రా చేసుకునేందు కు వీలుంటుంది అన్నారు. శ్రీశైలంలో ఏపీకి 101 టీఎంసీల నికర జలాలు కేటాయించారని, విద్యుత్ ఉత్పత్తి పేరుతో తెలంగాణ 700 అడుగులకు వచ్చేసరికి నీటిని వాడుకోవడం వల్ల ఆ స్థాయిలో నీటిని వాడుకోలేని పరిస్థితి ఉంది అని తెలిపారు. దీంతో ప్రాజెక్టు ఖాళీ అవుతోంది అన్నారు. 2004 నుం ఇప్పటి వరకూ 2018-19, 2019-20 సంవత్స రాల్లో మాత్రమే వరుసగా 115:40, 170.6 టీఎం నీళ్లు వాడుకోవడం జరిగింది, మిగిలిన 100 త్సరాల్లో 50 వేల (టీఎంసీలు వాడుకోలేని పరిస్థితి ఉండేవి చెన్నై నగరానికి తాగునీటికి 15 టీఎంసీలు, ఎస్ఆర్బీసీకి 19 టీఎంసీలు, తెలుగు గంగకు 2 టీఎంసీలు, గాలేరు నగరికి 3 టీఎం సీలు రావాలంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అవశ్యకత ఎంతైనా ఉంది అన్నారు. రాయలసీమలో గాని ఆంధ్రలో కానీ పలానా ప్రాజెక్టును ఐదు సంవత్సరాలలోనే పూర్తి చేశాను అని చెప్పుకునే దమ్ము ధైర్యం నీకుందా అని ప్రశ్నించారు. గుండ్రేవుల వేదవతి ప్రాజెక్టులకు శంకు స్థాపన చేసి పనులు చేయించకుండా విడిచిపెట్టినది చంద్రబాబు కాదా అన్నారు. రాయలసీమలో నేను పుట్టాను అంటాడు సీమకు ఇంత ద్రోహం చేసిన నేత దేశంలో ఎవరు ఉండరన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు కళ్ళు తెరిచి చీమకు మేలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతో ఆరోగ్య రక్షణ - మానవత వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె





మొక్కల పెంపకం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు ఆరోగ్యానికి రక్షణ పొందవచ్చని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో మానవత మాసాంతర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన హజరై మాట్లాడారు. ఉత్తమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని, మానవత విలువలతో నిస్సహాయత, నిరాశ్రయుల పట్ల బాధ్యత కలిగి ఉండాలని అనుగుణంగా పని చేయాలని సూచించారు. సాధించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం ఆరోగ్య రక్షణకు దోహద పడలన్నారు. అలాగే సిపి పుల్లారెడ్డి జ్ఞాపకార్థం వీరి కుమారుడు రామకృష్ణారెడ్డి ల సహకారంతో బాడీ ఫ్రీజర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోరారు. అలాగే ప్రతి మానవత కుటుంబ సభ్యుడు దీనికి మానవత ద్వారా చేసే ప్రతి కార్యక్రమాన్ని మరింత వృద్ధి మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం అని, ప్రజల చక్రాయపేట మండలం, గడ్డంవారిపల్లి గ్రామానికి చెందిన సిపి హేమసుందర్ రెడ్డి, కుమార్తె రాధిక, అల్లుడు వసంతని వితరణ చేశారు. వీటిని రామచంద్రారెడ్డి చేతుల మీదుగా అధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి, కార్యదర్శి సుబ్బయ్య, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి, సుబ్బరాయుడు, వేంపల్లె శాఖ చైర్మన్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు డా.యోగీశ్వర్ బాబు, సహాయ చైర్మన్ కావలి క్రిష్ణతేజ, ఇతరత్రా సభ్యులు జయచంద్రారెడ్డి, శివారెడ్డి, దిలిప్, గంగయ్య, సుభాష్, బాలాజీ, చలపతి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు జీవితంతో చెలగాటం! తొండూరులో నకిలీ ఎరువుల మాయాజాలం.. అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు?

ప్రజా భూమి తొండూరు :



వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్న రైతాంగానికి నకిలీ ఎరువులు, మందులు తీవ్ర ముప్పుగా మారుతున్నాయి. జిల్లాలోని పలు గ్రామాల్లో కొన్ని ఎరువుల అంగడిలు నాణ్యత లేని, అనుమతులు లేని నకిలీ మందులను విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిణామాలు రైతుల్లో తీవ్ర భయాందోళనకు కారణమవుతున్నాయి. ప్రస్తుతం సాగు కాలం కావడంతో పంటలకు ఎరువులు, పురుగుమందుల అవసరం అధికంగా ఉంది. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకొని కొందరు వ్యాపారులు తక్కువ ధర పేరుతో నకిలీ మందులను మార్కెట్లోకి తెస్తున్నారు. ప్యాట్లపై ప్రముఖ కంపెనీల పేర్లు, లోగోలు ముద్రించి రైతులను మభ్యపెడుతున్నట్లు తెలుస్తోంది. ఇవి వాడిన పంటలు ఆశించిన స్థాయిలో ఎదగకపోవడంతో పాటు పూర్తిగా దెబ్బతింటున్నాయి. నకిలీ మందుల వాడకంతో పంట దిగుబడి తగ్గడమే కాకుండా నేల సారత కూడా దెబ్బతింటోందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకసారి నేల నాణ్యత తగ్గితే తిరిగి పూర్వస్థితికి రావడానికి ఏళ్ల తరబడి సమయం పడుతుందని వారు స్పష్టం చేస్తున్నారు. దీంతో రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ఇటీవల పలువురు రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదులు అందజేశారు. కొన్ని ఎరువుల అంగడిలపై తనిఖీలు నిర్వహించిన అధికారులు నమూనాలు సేకరించి ప్రయోగశాలలకు పంపినట్లు సమాచారం. నివేదికలు వచ్చిన అనంతరం నకిలీ మందులు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. రైతులు ఎరువులు, మందులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా లైసెన్సు ఉన్న అంగడిల నుంచే కొనుగోలు చేయాలని, బిల్లులు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సూచిస్తోంది. అనుమానాస్పదమైన మందులు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరుతోంది. నకిలీ ఎరువులు, మందులపై పూర్తిస్థాయి నియంత్రణ లేకపోతే రైతుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారుతుందని రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి, నకిలీ వ్యాపారానికి కళ్లెం వేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# కడప డీఆర్సీ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత

## వైసీపీ నాయకుల తీరుపైనా, జగన్ అసమర్థతపైనా ఇన్చార్జి మంత్రి సవిత మండిపాటు

ప్రజా భూమి, కడప సిటీ :




బుధవారం కడప కలెక్టర్ కా ర్యాలయంలో జరిగిన డిఆర్సి సమావేశంలో పాల్గొన్న కడప ఇంచార్జ్ మంత్రి సవిత మాట్లా డుతు రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచి పోవడానికి ప్ర ధాన కారణం వైయస్సార్ ప్రభు త్వం గత ముఖ్యమంత్రి జగనే కారణం అని ధ్వజమెత్తారు.ఆ ప్రాజెక్ట్కు అనుమతులు లేని కారణంగా ఎన్ జి టి2020లో నే ప్రాజెక్టు అడ్డుకుంది అన్నారు. .జగన్ అసమర్ధ నిర్ణయం వల్ల రూ.2,745 కోట్ల ప్రజాధనం వృ థ అయింది. ఆ ప్రభుత్వానికి ప్రజా సమస్యలపై చర్చించకుం డా పారిపోవడం జగన్కు,వై సి పీ నాయకులకు అలవాటే, ప్రజలపై ప్రేమే ఉంటే జిల్లా సమ స్యలపై డీఆర్సీ సమావేశంలో వైసీపీ నాయకులు చర్చించేవా రు. రాజకీయ ఉనికి కోసం,జగన్ మెప్పుకోసం వైసిపి నాయకులు డీఆర్సీ సమావేశాన్ని బాయ్ కాట్ చేస్తున్నారు. రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరందించేది మేమే అన్నారు. 2014-19 మధ్య రాయలసీమ అబశ్రీశ్రీసాగునీటి ప్రాజెక్టులకు రూ. 13 వేల కోట్లు ఖర్చు చేశాం, 2024 లో కూటమి ప్రభుత్వం ఏర్పడి న అతి తక్కువ కాలంలోనే హెచ్ ఎన్ఎస్ఎస్ ద్వారా కుప్పం వరకు సాగునీరందించాం.వైసిపీ నాయకులు వద్దన్నా, బెదిరి శీచినా రాయలసీమలో ప్రతి ఎ కరాకు నీరందించి తీరుతాం అన్నారు. వరద నీరు సముద్రంలో కి కలవకుండా ఆపి రైతులకు అందించాలన్నదే సీఎం చంద్ర బాబు లక్ష్యం అని మంత్రి సవిత అన్నారు.

# ఇస్మాయిల్ ను సన్మానించిన రాష్ట్ర అధ్యక్షుడు

ప్రజాభూమి,పులివెందుల

కడప జిల్లా యల్లటూరు గ్రామానికి చెందిన ఇస్మాయిల్ పవిత్ర మక్కా యత్రను విజయవంతం చేసుకుని గ్రామానికి చేరుకున్న సందర్భంగా బుధ వారం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్టీ రాష్ట్ర నూర్ భాషా సంఘంఅధ్యక్షుడు ఓతూరు రసూల్, రజాక్, సంపత్, సాయి, తదితర వైసీపీ నాయకులు ఆయన నివాసానికి వెళ్లి దుశ్శాలువతో,పూలహా రంతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఇస్మాయిల్ చేపట్టిన పవిత్ర మక్కా యాత్ర విజయవంతం చేసుకొని రావడం జరిగింది అన్నా రు. మక్కాకు వెళ్లి స్వామి దర్శించుకుని విజయ వంతంగా తిరిగి రావడంతో ఆయనను కలిసి ఆశీర్వదించడం జరిగింది అన్నారు. మక్కా పవిత్ర యాత్ర సుఖమంతం చేసుకుని రావడం సంతోషదగ్గ విషయం అన్నారు. మక్కా నుండి తెచ్చిన పవిత్ర జలాన్ని ఇస్మాయిల్ అందించడం జరిగిందన్నారు.



# రాజముద్రతో పట్టాదారు పాస్ బుక్ రైతులకు గౌరవం-టీడీపీ నేత పుప్పాల శ్రీధర్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

సింహాద్రిపురం మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏపీ రీ-సర్వే ప్రాజెక్టులో భాగంగా నూతన పట్టాదారు పాసుబు క్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు పుప్పాల శ్రీధర్ రెడ్డి , సింగిల్ విండో సొసైటీ అధ్యక్షుడు రాజగోపాల్ రెడ్డి ,మీసేవ లక్ష్మ నారాయణ రెడ్డి పాల్గొని రైతులకు పాసుబుక్కులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ గతంలో పబ్లిసిటీ పిచ్చితో ప్రజాధనాన్ని వృధా చేస్తూ, పాసుబుక్కుల పైన, సర్వే రాళ్ల పైన కూడా ఫోటోలు ముద్రించి ప్రజలను ఇబ్బంది పెట్టారు.మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏ వ్యక్తిగత ప్రచారానికి తావు లేకుండా, కేవలం ప్రభుత్వ రాజముద్రతో అత్యంత పారదర్శకంగా ఈ పాసుబుక్కులను రూపొందిం చారు. ప్రజాధనం వృధా కాకూడదని, రైతులకు నిజమైన హక్కులు కల్పించడమే ధ్యేయంగా ఈ కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అనవసర ఆడంబరాలు లేవు.. కేవలం ప్రజా సంక్షమమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉద్యోగ క్యాలెండర్ విడుదల లో కూటమిప్రభుత్వం వైఫల్య

## ప్రభుత్వంపై అడ్వొకేట్ పాల్ సుధాకర్ తీవ్ర విమర్శలు

ప్రజా భూమి, కడప సిటీ :



టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతి సంవత్సరం జ నవరి 1న విడుదల చేస్తామని హామీ ఇచ్చిన నిరు ఉద్యోగ క్యాలెండర్ను ఇప్పటివరకు వి డుదల చేయకపోవడం ఘోర వైఫల్యము చెందిందని అడ్వకేట్ బి. పాల్ సుధాకర్ తీవ్రంగా విమర్శించారు.నిరుద్యోగ యు వత ఓట్లతో అధికారంలోకి వచ్చి రెండేళు పూర్తయినా ఉద్యోగ క్యాలెండర్పై స్పష్టత ఇవ్వలే కపోయిందని ఆరోపించారు.ఎ న్నికల సమయంలో యువత కు పెద్దఎత్తున హామీలు ఇచ్చి న ప్రభుత్వం, ఇప్పుడు వాటిని గాలికి వదిలేసిందని అన్నారు.ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయకపోవడం వల్ల రాష్ట్రంలో ని లక్షలాది నిరుద్యోగ యువత భవిష్యత్ అంధకారంలోకి నెట్టబడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కారణంగా యువత నిరాశకు గురవుతోందని పేర్కొన్నారు. ఇకా ఆలస్యం చేయకుండా ప్ర భుత్వం వెంటనే ఉద్యోగ క్యాలెశీడర్ను విడుదల చేసి, ఖాళీ పోస్టుల భర్తీకి స్పష్టమైన షె డ్యూల్ ప్రకటించాలి అని డి మాండ్ చేశారు. లేనిపక్షంలో, నిరుద్యోగ యువతతో కలిసి ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉ ద్యమాలు చేపడతామని కూ టమి ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

# రైతుల ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

## -ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

## ప్రజా దర్బార్ లో బీటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల



రైతుల ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని,ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, రాష్ట్రంలో వైకాపా పని అయిపోయింది అని, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బీటెక్ రవి అన్నారు. బుధవారం పులివెందుల పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం నుండి వచ్చిన ప్రజల నుండి పలు సమస్యలను సావదానంగా విని, వారిచ్చిన అర్జీలను స్వీకరించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను విని సంబంధిత అధికారులతో శరవాణిలో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూప్రజలకు ఎదురవు తున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కా రం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను అన్నారు. పులివెందుల అభివృద్ధి, ప్రజలసంక్షమమే నా ప్రధాన ధ్యేయం అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటి ఒకటి నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. రాష్ట్రంలోవైకాపా పని అయిపోయిందని, పులివెందుల నియోజక వర్గంలో ఇప్పటికే చాలాచోట్ల వైకాపా నుండి టిడిపిలోకి చేరికలు జరుగుతున్నాయన్నారు. జరగబోయే ఎన్నికలలో అన్ని టిడిపి కైవశం చేసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలి

## మునిసిపల్ కమిషనర్ పేరు తో సైబర్ నేరగాళ్లు డబ్బు డిమాండ్

ప్రజాభూమి,పులివెందుల

కొందరు అగంతకులు,సైబర్ నేరగాళ్లు టెక్నాలజీ ద్వారా తెలుగు లో మాట్లాడుతూ పులివెందుల మునిసిపల్ కమిషనర్ పేరు వాడుకొని ప్రజల నుండి డబ్బులు వసూలు చేయుటకు నకిలీ ఫోన్ నెంబర్ ద్వారా క్యూఆర్ కోడ్ ద్వారా డబ్బులు డిమాండ్ చేయటంతమ దృష్టికి వచ్చిందని అలాంటి వారు పట్ల జాగ్రత్తగా ఉండాలని ఇన్చార్జ్ మున్సిపల్ కమిషనర్ సురేష్ బాబు తెలియజేశారు. మునిసిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది ఎవరు ఎటువంటి చెల్లింపులు క్యూఆర్ కోడ్ ద్వారా లేదా యూపీఐ, ఫోన్ పే,గూగుల్ పే ద్వారా స్వీక రించుట జరగదు అన్నారు. ఏదైనా పుర సేవలకు సంబంధించి చెల్లింపులు కేవలం మీ సచివాల యం,పుర కార్యాలయం, పురమిత్ర ద్వారా చెల్లించి రసీదు పొందాలన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలను కోరారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 08 జనవరి 2025

# దారా.సుబ్బయ్య కుటుంబానికి మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ ఆర్ధిక సహాయం



ప్రజాభూమి ప్రతినిధి – కోట మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ తరపున తిరుపతి జిల్లా కోట మండలం కోట దళిత వాడలో మృతి చెందిన దార సుబ్బయ్య కుమారుడు దారా ప్రశాంత్ కి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ.. 2026 సంవత్సరం జనవరి ఒకటవ తేదీ నుండి మద్దాలి.సర్వోత్తమ రెడ్డి ద్వారా తామంతా సభ్యులుగా ట్రస్ట్ ప్రారంభించడం జరిగిందని ఈ ట్రస్ట్ ద్వారా ప్రస్తుతానికి కోట పంచాయతీ పరిధిలో ఎవరైనా పేద కుటుంబాల్లో వ్యక్తి చనిపోతే 5000 రూపాయలు ఆర్ధిక సహాయం చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడుతూ సేవా కార్యక్రమాలు చేపట్టే పరిధిని విస్తరిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు తీగల.సురేష్ బాబు, తూపిలి. రాథక్రిష్ణారెడ్డి, పాలెపు.సుధీర్ కుమార్ రెడ్డి, మద్రి.పోలయ్య, బండారు.క్రిష్ణయ్య, మద్రి.అనీల్, తిరువీధుల నాగార్జున, ఉంటా.నీలిమ, ఎంబేటి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు...

# నేడే కలెక్టరేట్లో రెవెన్యూ క్లినిక్

## రైతులు సద్వినియోగం చేసుకోండి.. భూసమస్యలు పరిష్కరించుకోండి -తాహసిల్దార్ యు మధుసూదన్ రావు



ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం చంద్రగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన రైతుల భూ సంబంధిత సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ఈ నెల 8వ తేదీన గురువారం ఉదయము 10:00 గంటలకు కలెక్టరేట్లో రెవెన్యూ క్లినిక్ నిర్వహించనున్నట్లు రామచంద్రపురం మండల తహసిల్దార్ యు మధుసూదన్ రావు తెలిపారు. రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్వో , ఆర్డీవో, తహసీల్దార్లు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొననున్నారు. రెవెన్యూ రికార్డులకు సంబంధించి రైతుల నుంచి వచ్చే వినతులను అధికారులు తక్షణమే పరిశీలించి, అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని తెలియజేయడమైనది. కావున రామచంద్రా పురం మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రెవెన్యూ సిబ్బంది కూడా కచ్చితంగా రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

# ఎస్సై ను కలసిన ఆటో యూనియన్ అధ్యక్షులు

**–నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై నాగరాజు ఆటో డ్రైవర్లకు తొలి సందేశం మందు సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదు ఎస్సై నాగరాజు హెచ్చరికబి**



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు చిట్టమూరు మండలంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై కే.నాగ రాజు కు కొత్తగుంట ఆటో యూనియన్ తరఫున ఘన స్వాగతం లభించింది.యూనియన్ అధ్యక్షులు పటాన్ రసూల్ తో పాటు యూనియన్ సభ్యులు శాలువ కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లకు క్రమశిక్షణ, ప్రజల భద్రత, సామాజిక గౌరవం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. యూనిఫాం ధరించకపోతే వాహనం నడపరాదు.వాహనం నడిపేటప్పుడు మద్యం సేవిస్తే జరిమానా తో పాటు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.అస్తవ్యస్తంగా వాహనాలు నిలపరాదు.ఆటోలను రోడ్డుకు ఇరువైపులా అస్తవ్యస్తంగా నిలపకుండా క్రమశిక్షణ పాటించాలని సూచించారు.మహిళలకు గౌరవం, వృద్ధులు, వికలాంగుల పట్ల మర్యాదతో వ్యవహరించాలని ఆదేశించారు.ప్రజల భద్రతే మా ధ్యేయం క్రమశిక్షణే ఆటో డ్రైవర్లకు గౌరవం తెస్తుంది అని ఎస్సై నాగరాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పఠాన్ రసూల్ తో పాటు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# మామిడి పూత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నెరబైలు లో రైతు శిక్షణ కార్యక్రమం

## రైతులకు అవగాహన కల్పించిన ఉద్యానవనశాఖ అధికారి-ఆసియా


ప్రజాభూమి ప్రతినిధి:యర్రావారిపాలెం

యర్రావారిపాలెం మండలం లో మామిడి రైతులకు ఉధ్యానవనశాఖ అధికారి ఆసియా ఆధ్వర్యంలో మామిడిపూత సమయం లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కార్యక్రమం నెరబైలు లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖఎఖ ఉద్యాన శాస్త్రవేత్త సుధాకర్ మాట్లాడుతూ మామిడి కోత అనంతరం కొమ్మల కత్తిరింపులు, ఎరువులు, నీటి యాజమాన్యం గురించి వివరించారు. ఉద్యానశాఖ అధికారి ఆసియా మాట్లాడుతూ మామిడిపూతను ఉత్తేజపరచడానికి 13- 0 - 45 ఏ10 గ్రాములు, అర్క మాంగో స్పెషల్ ఐదు గ్రాములు, చీడ పీడా నివారణ కు క్లోరోపైరీఫాస్ 20వష ఏ 2.5 గ్రాములు, మంకోజబ్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేయాలన్నారు. పచ్చిపూత దశలో తేనెమంచు పురుగు నివారణకై భూప్రొఫెజైన్ 2గా మరియు హెక్సా కొనజోల్ 2 ఎశ్రీ ఒక లీటర్ నీటికి స్ప్రే చేయవలసిందిగా సూచించారు. కాయ తొలుచు పురుగు, తామర, పండు ఈగ పురుగుల నుండి నాణ్యమైన పంటను తీసుకోవడానికి నిమ్మకాయ సైజులోనే మామిడికాయలకు పండ్ల కవర్లను కట్టవలసిందిగా సూచించారు. పండు ఈగ నివారణకై ఎరబుట్టలను ఎకరాకి ఎనిమిది పెట్టుకోవాల్సిందిగా వివరించారు. అనంతరం కొన్ని మామిడి తోటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు డి. రఘునాథ, ఉద్యానశాఖ సిబ్బంది ఆలియా, రాస్ సంస్థ సిబ్బంది మరియు రైతులు పాల్గొనడం జరిగింది.



# భూ భద్రత కల్పించడం కోసమే రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం లబ్ది దారులకు పంపిణీ చేస్తోంది

- పట్టాదారు పాస్ పుస్తకాల పై మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి ఫోటోను తీసేసి ఏపీ సర్కార్ మంచి పని చేసింది
- ప్రజలకు భూమి పై సర్వ హక్కు కల్పించింది
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధికి ఇదో నిదర్శనం
- భూ పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి



ప్రజాభూమిప్రతినిధి –చిత్తూరు బ్యూరో భూ భద్రత కల్పించడం కోసమే రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను లబ్ది దారులకు కూటమి ప్రభుత్వం పంపిణీకి చేస్తోందనీ.ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధికి నిదర్శనం అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి కొనియాడారు. పారదర్శకతతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందించడం పై అధికారులు దృష్టి సారించి, భూ యజమానులకు ఎటువంటి ఎటువంటి సమస్యకు తావులేకుండా చూడాలని వారు సూచించారు. లబ్దిదారులకు సర్వహక్కులు కల్పిస్తూ.గత వైకాపా ప్రభుత్వం హయాంలో పట్టాదారు పాస్ పుస్తకాల పై ఉన్న మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి ఫోటోను తీసి వేయించి, మంచి పని చేసిందన్నారు. అంతేకాకుండా భూమి పై ప్రజలకు సర్వహక్కులను కల్పిస్తూ పట్టాదారు పుస్తకాలకు రూపకల్పన చేయడం అభినందించదగ్గ విషయమన్నారు.పలమనేరు నియోజకవర్గం, పెద్దపంజాణి మండలం, పెద్దవెలగటూరులో నిర్వహించిన రాజముద్రతతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, లబ్ధిదారులకు రాజ్యముద్రతో కూడిన పట్టాదారు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ.2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉన్నత ఆశయంతో రూపకల్పన చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆస్తులకు సంబంధించిన పట్టాదారు పాస పుస్తకాల పై తన ఫోటో ముద్రించుకొని భూములను కాజేయాలని చూశారని, అయితే ప్రజలు జగన్మోహన్ రెడ్డికి గట్టి గుణపాఠం చెప్పి, కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు భూ భద్రత కల్పిస్తూ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలలో ఏదైనా సమస్య ఉన్నా, ఈ సబ్బులు ఆ సమస్యకు పరిష్కారం మార్గాన్ని కూడా చూపే దిశగా అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. మరి ముఖ్యంగా అధికారులు పట్టాదారు పాస్ పుస్తకాలలో తప్పులకు అవకాశం లేకుండా పారదర్శకతతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను సిద్ధం చేసి లబ్ధిదారులకు అందించాలని ఎంపీ, ఎమ్మెల్యేలు ఆదేశించారు. ఈ విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే. ప్రభుత్వానికి అపఖ్యాతి వచ్చే ప్రమాదం ఉందని, ఈ విషయాన్ని అధికారులు గుర్తుతెరిగి తమ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించాలని తెలియజేశారు. ప్రజా సంక్షమం కోసం పాటు పడుతున్న కూటమి ప్రభుత్వాన్ని ఆదరించి,ఆశ్శీర్వదించాలనీ వారు కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద పంజాణీ మండలం కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, లబ్దిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# చిత్తూరు ప్రభుత్వం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

## ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని రకాల అభివృద్ధి చేసే అంశం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉన్నతాధికారులను ఆదేశించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య ఉన్నతాధికారులకు సూచించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు, జిల్లా కలెక్టర్



ప్రజాభూమిప్రతినిధి –చిత్తూరు బ్యూరో నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు,చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని అత్యవసర విభాగాలు, వార్డులను క్షుణ్ణంగా పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా వార్డులలో వైద్య సేవలను పొందుతున్న రోగులను కూడా పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సేవలు వాటి వివరాలను, ఓపిగ్గా ఆరాదీశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఆధునిక యుగానికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం అమలు పరిచే ఆధునిక వైద్యం పై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు , ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి వైద్యాన్ని అందించాలని ఎంపీ తెలియజేశారు. అదే సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని రకాల అభివృద్ధి చేసే అంశం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.మరి ముఖ్యంగా సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించి, వాటి నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆశయాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్యాధికారులు రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల పై నమ్మకం కలిగేలా మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యాధికారులకు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు సూచించారు.

# ప్రమాద ప్రాంతాలను సరిదిద్దేంకు చర్యలు

## జాతీయ రహదారుల భద్రతా వారోత్సవాల ర్యాలీలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు




ప్రజాభూమిప్రతినిధి – చిత్తూరు బ్యూరో నగరంలో నిర్వహించిన జాతీయ రహదారుల భద్రతా వారోత్సవాల కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు , చిత్తూరు జిల్లా కలెక్టర్ అసుమిత్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేపట్టిన జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం చిత్తూరు నగరంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమై గాంధీ సర్కిల్ వరకు కొనసాగిన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని, నగర ప్రజలను చైతన్య పరిచాను. రహదారి భద్రత నియమ నిబంధనలను పాటిస్తూ.., విలువై ప్రాణాలను కాపాడుకోవాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రజలకు సూచించారు.

# కామధేను అవార్డ్స్ 2025 కార్యక్రమంలో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి టౌన్ విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ద్వారా కామధేను అవార్డ్స్ 2025 నిర్వహణ. గత 10 సంవత్సరాలుగా విశ్వగురు వరల్డ్ పేరుతో కార్యక్రమం నిర్వహణ. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తిరుపతి పార్లమెంట్ ప్రధాన



కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అతిథులతో కలిసి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో కృషి చేసిన ప్రముఖులకు సినీ నటుడు బ్రహ్మానందంతో కలిసి సన్మానించి అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ..యువత అన్నిరంగాల్లో రాణించాలని తెలిపారు. తాను కళలను ప్రోత్సహించడంలో ముందు ఉంటానని యువతకు చేయూత అందిస్తానని తెలిపారు. యువత కూడా కేవలం చదువులో కాకుండా అన్ని రకాల రంగాల్లో ప్రతిభ కనపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు బ్రహ్మానందం, బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె.రామచంద్ర యాదవ్, హ్యాండీ క్రాఫ్ట్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి ఎమ్మెల్యే ఆరని.శ్రీనివాసులు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, బీజేపీ తిరుపతి అధ్యక్షుడు సామంచి.శ్రీనివాస్, కూటమి నాయకులు, ప్రైమ్ కళాకారులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...




# ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరికలు



ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట టౌన్

ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి ఓజిలి మండలంలోని వజ్జావారిపాలెం భువనగిరి పాలెం, అర్మేనిపాడు, చిలమానుచేను గ్రామాల నుండి యువత నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన యువకులకు ఉయ్యాల ప్రవీణ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉయ్యాల.ప్రవీణ్ మాట్లాడుతూ.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖని నిజాయితీగా..పారదర్శకంగా నిర్వహిస్తున్న తీరును చూసి గ్రామాల్లో ఆయనకి పెరుగుతున్న ఆదరణను చూసి పవన్ కళ్యాణ్ లాంటి సమర్థవంతమైన నాయకత్వంలో ముందుకు నడవాలని గ్రామ యువత నిర్ణయించుకొని పార్టీలో చేరారని తెలియజేశారు. ఓజిలి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఎర్రమాకు గోపి, మండల నాయకులు తాటిపర్తి.శోభన్ బాబు, కోటి, కుందాం పిఎసిఎస్ డైరెక్టర్ గురునాథం నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిచారు. యనమాల ప్రేమ్ కుమార్, తురక.శ్రీను, మల్లి సాయికుమార్, మల్లి.శశికుమార్, గోజి.శ్రీను, యనమల.నందగోపాల్, పవన్ కళ్యాణ్, దేవరపల్లి నాగరాజు, ఓజిలి.శ్రీనివాసులు, కరణం.నాని, మణి లతో పాటు పలువురు కార్యకర్తలను జనసేన నాయకులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు అట్ల.కృష్ణారావు, ఏంసి డైరెక్టర్ గిండి.సతీష్, పోలేరమ్మ టెంపుల్ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ బాలు శెట్టి, కుంపటి.శ్రీను, వీరమహిళలు రోహిణి, హేమ జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు...

# మన ఇల్లు -మన సంక్రాంతి సంబరాలు




ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాలు మేరకు టిడ్కో గృహ సముదాయాలలో సంక్రాంతి సంబరాలు మన ఇల్లు – మన సంక్రాంతి నినాదంతో గూడూరు పురపాలక సంఘం వారి యొక్క ఆధ్వర్యంలో నిర్వహించబడింది. లబ్దిదారుల యొక్క సహకారంతో కాలనీని శుభ్రం చేయడంతో పాటు లబ్దిదారులకు టీ స్పూన్ నిమ్మకాయ, మ్యూజికల్ చైర్స్ పోటీలు, జానపద, ఫోక్ సాంగ్స్ వంటి ఆటలు, పాటలు, పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేయం జరిగిందని మునిసిపల్ కమీషనర్ అన్నవరపు.వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఇందు కొనసాగింపుగా రేపు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన లబ్దిదారులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని వారు చూచించారు. లబ్దిదారుల మధ్య స్నేహ పూరిత సంబందాలు మెరుగుపరచుకోవడమే కాక అంతరించి పోతున్న మన సంస్కృతి సాంప్రదాయాలు గుర్తు చేసుకోవడం ఈ కార్యక్రమ ఉద్దేశ్యమని కమీషనర్ చూసించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి. టిడ్కో సిబ్బంది రమణయ్య , సతీష్ కుమార్ మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు...



## నేదురుమల్లి జన్మదిన వేడుకలు జయప్రదం చేద్దాం

ప్రజా భూమి ప్రతినిధి -వెంకటగిరి టౌన్




వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధిప్రదాతలైన మాజీ ముఖ్యమంత్రివర్యులు , దివంగత నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, రాజ్య లక్ష్మమ్మల తనయుడు, వైఎస్ఆర్సిపి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు రేపు గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు వైయస్సార్సీపి పట్టణ కన్వీనర్ పులి ప్రసాద్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేదురుమల్లి సేవ దృక్పథం ప్రతిబింబించేలా నిర్వహించే కార్యక్రమాలు ఇవీ...స్థానిక నేదురుమల్లి బంగ్లాలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు నేదురుమల్లి అభిమానుల ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9:30 గంటలకు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. మధ్యాహ్నం 12.00 గంటలకు వైఎస్ఆర్సిపి యువజన విభాగం నాయకుల ఆధ్వర్యంలో స్థానిక త్రిభుని సెంటర్ ఎన్ జే ఆర్ విగ్రహం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు నేదురుమల్లి అభిమానుల ఆధ్వర్యంలో పట్టణంలోని రాణి పేట బాలసదన్ లో కేక్ కటింగ్, అనాధ బాలికలకు సేవా కార్యక్రమాలు నిర్వహణ కావున వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, నేదురుమల్లి అభిమానులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని మనవి

## ఎమ్మెల్యే ఆదిమూలం చేతులు మీద వరదయ్యపాలెం ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ




ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం ప్రెస్ క్లబ్ క్యాలెండర్ వరదయ్య పాలెం ఎమ్మార్వో, ఎంపీడీవో, కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే ఆదిమూలం, ఎమ్మార్వో సుధీర్ చేతులు ఘనంగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం ప్లస్ క్లబ్ అధ్యక్షుడు సాక్ష సామర్లహరి, ఈనాడు ఉమా మహేష్, ప్రధాన కార్యదర్శి, 10 టీవీ దొడ్డి శేఖర్, ఉపాధ్యక్షుడు రాజ్ న్యూస్ ప్రశాంత్ కుమార్, ఉపాధ్యక్షుడు హెచ్ఎంటీవీ కడివేటి.సురేష్, జాయింట్ సెక్రటరీ ఐ న్యూస్ అయ్యప్ప, ప్రజాభూమి ప్రతినిధి గజేంద్ర తదుపరి మీడియా మిత్రులు, కూటమి నాయకులు పాల్గొని ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ జయప్రదం చేశారు...

## రైతులకు ఇబ్బందులు లేకుండా పగలే వ్యవసాయ విద్యుత్ సరఫరా చేయాలి

### -ఎస్సీ చంద్రశేఖర రావు ఆదేశాలు

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలో నేటి నుంచి వ్యవసాయ విద్యుత్ సరఫరా ఏజీఎల్ సమయాల్లో మార్పులు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ విషయం పై సంబంధిత అధికారులు ఎస్సీ చంద్రశేఖర రావు కి సమాచారం అందించగా.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పగలే విద్యుత్ సరఫరా చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. కొత్తగా నిర్ణయించిన ఏజీఎల్ సమయాల ప్రకారం గ్రూప్ - ఎ రైతులకు ఉదయం 8.45 గంటల నుంచి మధ్యాహ్నం 3.45 గంటల వరకు గ్రూప్ - బి రైతులకు ఉదయం 10.45 గంటల నుంచి సాయంత్రం 5.45 గంటల వరకు విద్యుత్ సరఫరా అందించనున్నారు. పంటల సాగుకు అత్యంత అవసరమైన విద్యుత్‌ను పగటి వేళల్లో అందించడం వల్ల రైతులు సులభంగా వ్యవసాయ పనులు నిర్వహించుకోగలరని అధికారులు తెలిపారు. రైతుల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు...

## ఫ్లెమింగో ఫెస్టివల్ కు 2026 ఏర్పాట్లు

ప్రజాభూమి ప్రతినిధి ఉ తిరుపతి కలెక్టరేట్: ఫ్లెమింగో ఫెస్టివల్ ఉ 2026 సందర్భంగా ఆటగానితిప్పా నందు పులికాట్ పక్షల సంరక్షణ కేంద్రాన్ని అందులో సందర్శకులు విక్షంచుటకు ఏర్పాటు చేసిన హలును తదితర ఏర్పాట్లను సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల





విజయశ్రీ, ఎస్పి ఎల్ సుబ్బారాయుడు, ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, వేంకటగిరి డి ఎఫ్ ఓ, శ్రీకాంత్, ఆర్ డి ఓ లు శ్రీకాళహస్తి, సూళ్లూ రుపేట భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, టూరిజం ఆర్. డి రమణ ప్రసాద్, సంక్షమ శాఖ అధికారి కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలసి పరిశీలించి ఫ్లెమింగో ఫెస్టివల్ కు 2026 ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. ఈ కార్యక్రమం లో పారెస్ట్ అధికారులు, డి ఆర్ డి ఏ పి డి శోభన్ బాబు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పులికాట్ సరస్సు తీరాన జనవరి 10, 11 తేదీలలో ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహణ

- నేలపట్టు పక్షల అభయారణ్యం, ఆటకాని తిప్పా, బివి పాలెం పాయింట్, ఉబ్బలమడుగు జలపాతం, ఇరుక్కం ఐల్యాండ్ లో ఫెస్టివల్ నిర్వహణకు ఏర్పాట్లు.
- సందర్శకుల కొరకు నేలపట్టు, సూళ్లూరుపేట, బివి పాలెం వద్ద ఫ్రీ బస్ లు ఏర్పాటు
- కార్యక్రమాలు నిర్వహించే ప్రదేశాలలో డ్రోన్, సి స్తి మెరాలతో నిఘా..
- ట్రాఫిక్ నియంత్రణ, సందర్శకుల తాకిడి తట్టుకునేలా భద్రత ఏర్పాట్లు- జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు
- ఫ్లెమింగో ఫెస్టివల్ కు జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి ఏర్పాట్లు
- పెద్ద ఎత్తున సందర్శకులు పాల్గొనాలి ఫ్లెమింగో ఫెస్టివల్ ను విజయవంతం చేయండి : సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల.విజయశ్రీ

ప్రజాభూమి ప్రతినిధి - సూళ్లూరుపేట



ఈ సంవత్సరం పులికాట్ సరస్సు తీరాన ఆహ్లాదకర వాతావరణంలో జనవరి 10, 11 తేదీలలో ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహించనున్నామని పెద్ద ఎత్తున సందర్శకులు కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఈ నెల 10, 11 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ కు సంబంధించి ఏర్పాట్ల పై సూళ్లూరుపేటలోని జెడ్పి హై స్కూల్ గ్రౌండ్ నందు బుధవారం జిల్లా కలెక్టర్ పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ లోని అందమైన పులికాట్ సరస్సు తీరాన ఆహ్లాదకర వాతావరణంలో జనవరి 10, 11 తేదీలలో ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహించనున్నామన్నారు. గత సంవత్సరం కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్ల పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుండి జిల్లా యంత్రాంగం ప్రశంసలు అందుకుందని అదే స్ఫూర్తితో గత సంవత్సరం కన్నా మిన్నగా రాజకీయ ప్రతినిధులతో సమన్వయం చేసుకుని ఈ సంవత్సరం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా నేలపట్టు పక్షల అభయారణ్యం, ఆటకాని దిబ్బ, బివి పాలెం పాయింట్ లతో పాటు ఉబ్బలమడుగు జలపాతం, ఇరుక్కం ఐల్యాండ్ తదితర ప్రదేశాలలో ఫెస్టివల్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వీటితో పాటు శ్రీ సిటీలో జీవ వైవిధ్యం, పచ్చదనం పరిరక్షణ అంశాల పై బాంబే నాచురల్ హిస్టరీ సొసైటీ వారి ద్వారా రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. సూళ్లూరుపేట ముఖ్య వేదిక వద్ద పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీ సిటీ, శ్రీహరి కోట, చేనేత కళాకారులు మరియు వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బివి పాలెం బోటింగ్ పాయింట్ వద్ద పారా గ్లైడింగ్, హాట్ ఎయిర్ బెలూన్ వంటి సాహసాత్మక క్రీడలు ఉంటాయన్నారు. ఫ్లెమింగో ఫెస్టివల్ లో భాగంగా స్థానిక మత్స్యకారులకు ప్రత్యక్ష ఉపాధి కల్పించేలా 40 నిముషాలు బోటింగ్ కు రూ.30 మరియు ఇరుక్కం ఐల్యాండ్ కు అప్ అండ్ డౌన్ కు రూ.100 ధరలు నిర్ణయించడం జరిగిందన్నారు. బోటింగ్, అడ్వెంచర్ స్పోర్ట్స్ నిర్వహించడంలో తగిన భద్రతా ఏర్పాట్లు ఉండేలా చూసుకుంటున్నామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా సిసి టివి మెరాలు, డ్రోన్ ల ద్వారా నిఘా ఉంచుతామన్నారు. ఫ్లెమింగో ఫెస్టివల్ కు పెద్ద ఎత్తున సందర్శకులను ఆకర్షించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన కల్పించేలా రోజుకు 3 వేలు చొప్పున రెండు రోజులకు 6 వేల మంది విద్యార్థులను ప్రభుత్వ ఖర్చులతో కార్యక్రమంలోని అన్ని అంశాలను చూపించడం జరుగుతుందన్నారు. సందర్శకుల కొరకు నేలపట్టు, సూళ్లూరుపేట, బి.వి పాలెం వద్ద ఫ్రీ బస్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించి జిల్లా యంత్రాంగం అన్ని విధాల ఏర్పాట్లు చేస్తోందని పెద్ద ఎత్తున సందర్శకులు వచ్చి ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదించాలని కోరారు. జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడు మాట్లాడుతూ..ఫ్లెమింగో ఫెస్టివల్ జరిగే అన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ మేనేజ్మెంట్, సందర్శకుల తాకిడికి తగిన విధంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. డ్రోన్, సీసీ మెరాలు ఏర్పాటు, టెక్నాలజీ ఉపయోగించి వచ్చే సందర్శకులకు ఇబ్బందులు లేకుండా భద్రత కల్పించనున్నట్లు తెలిపారు. ఫ్లెమింగో ఫెస్టివల్ కు వచ్చే సందర్శకులు పోలీస్ శాఖ వారు సూచించిన ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని అందరి సమిష్టితో ఈ సంవత్సరం ఫ్లెమింగో ఫెస్టివల్ ను విజయవంతం చేయడానికి కృషి చేయాలని అన్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ..చాలా సంవత్సరాల తరువాత 2025 సంవత్సరం లో రాష్ట్ర ముఖ్య మంత్రి ఆదేశాలతో జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో ఫ్లెమింగో ఫెస్టివల్ ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం జనవరి 10, 11 తేదీలలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం తరఫున చేస్తుందన్నారు. ఈ ఏడాది ఉబ్బలమడుగు జలపాతం, ఇరుక్కం ఐల్యాండ్ లో కూడా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సందర్శకులను అంచనా వేసి బోటింగ్ కు అనువుగా బోటుల సంఖ్య పెంచడం జరుగుతుందని, బివి పాలెం రిసార్ట్ ల వద్ద హాట్ ఎయిర్ బెలూన్ ఏర్పాటు చేశామని అదనంగా పారా గ్లైడింగ్ ఏర్పాటు చేశామన్నారు. అందుకు తగిన భద్రతా ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, వేంకటగిరి డిఎఫ్ ఓ, శ్రీకాంత్, ఆర్ డిఓలు శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, సూళ్లూరుపేట మునిసిపల్ చెర్మన్ శ్రీమంత్ రెడ్డి, టూరిజం ఆర్ డి రమణ ప్రసాద్, సూళ్లూరుపేట మునిసిపల్ కమీషనర్ చెన్నయ్య, డిఎస్డిఓ శశిధర్, సెట్విన్ సిఈఓ యస్వంత్, ద్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, డిఈఓ కుమార్, పారెస్ట్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు...



## కారుతో సహా 13 లక్షల విలువ చేసే తొమ్మిది ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి



తిరుపతి జిల్లా అటవీశా ఖాధికారి వి.సాయిబాబా ఆదేశాల మేరకు భాకరా పేట రేంజ్ అటవీ క్షత్రా ధికారి ఎన్.వెంకటరమణకు జనవరి 6వ తేదీ రాత్రి సుమారు 9 గంటలకు శ్రీని వాసమంగాపురం సమీప ప్రాంతాల నుండి ఎర్రచం దనం దుంగలు తమిళనాడు రాష్ట్రానికి అక్రమరవాణా చేయుచున్నారని రాబడిన అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు వెంటనే రేంజ్ సిబ్బంది మరియు బేస్ క్యాంపు, స్ట్రైక్ ఫోర్స్ ప్రొటెక్షన్ వాచర్స్ ను అప్రమత్తం చెయ్యగా.. శ్రీనివాసమంగాపురం రైల్వే బ్రిడ్జి సమీపంలో సిబ్బంది కాపుకాయుచుండగా జనవరి 7వ తేదీ తెల్లవారు జామున 03.00 గం.లకు ఒక అనుమానిత కారులో ఎర్రచందనం దుంగలను లోడు చేస్తుండగా..అప్రమత్తమైన ఫారెస్ట్ అధికారులు పట్టుకోవడానికి ప్రయత్నించగా అక్కడి నుండి కొందరు వ్యక్తులు పారిపోయారు. చుట్టుప్రక్కల వెతగగా చీకటిగా ఉండడం వలన ముద్దాయిలు పట్టుబడలేదు. తరువాత సదరు కారులో పరిశీలించగా చెక్కబడిన 09 ఎర్రచందనం దుంగలు, బరువు 280 కిలోలు వుండినవి. ఈ దుంగలు మరియు కారుతో సహా సుమారు 13 లక్షలు మతింపు వేయడమైనది. పారిపోయిన ఎర్రచందనం స్మగ్లర్ల కోసం గాలింపు చర్య జరుగుతున్నవని భాకరాపేట రేంజ్ అటవీ క్షత్రాధికారి ఎన్. వెంకటరమణ తెలియజేయడమైనది. ఈ దాడిలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఆర్.ఎస్. చైతన్య, ఎఫ్.బి.ఓ సి.రవి, డ్రైవర్ హెచ్.శంకర్, ప్రొటెక్షన్ వాచర్లు జి.అంజన్ కుమార్, సి.కుమార్, ఈ.సురేంద్ర, ఎం.హేమచంద్ర, వై.యోగానంద్ పాల్గొన్నారు...

## ఒత్తిడిని అధిగమించేందుకు ధ్యానమే పరమౌషదం:స్వామి స్మరణానంద

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీసిటీ, వరదయ్యపాలెం



ఆధునిక జీవన ఒత్తిళ్లు, ఆందోళనలు అధిగమించేందుకు ధ్యానమే తగు పరిష్కారం అని స్వామి స్మరణానంద స్పష్టం చేశారు. శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో యోగద సత్సంగ సొసైటీ ఆఫ్ ఇండియా వై.ఎస్.ఎస్.ఐ సంస్థ సహకారంతో క్రియా యోగ ధ్యానం, ఒత్తిడి, ఆందోళనలకు శాశ్వత ఉపశమనం అనే అంశం పై బుధవారం శ్రీసిటీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఎనలేని ఆనందాన్ని పొందడమే జీవిత లక్ష్యంగా పేర్కొన్న స్వామి స్మరణానంద, అది ధ్యానం ద్వారా మాత్రమే సాధ్యమని తెలిపారు. ఆనందం కోసం పలు విధాలుగా బయట వెదుకులాడుతున్నామని అది అంతరంగంలో నిక్షప్తమై ఉందన్నారు. తైత్తిరీయ ఉపనిషత్తును ఉదహరిస్తూ..దైవ స్వరూపం 'సచ్చిదానందం' అని ఆ స్థితిని ప్రత్యక్షంగా అనుభవించడానికి ధ్యానమే మార్గమని చెప్పారు. ధ్యానం శారీరక, మానసిక, ఆధ్యాత్మిక సమతుల్యతను పెంపొందించి అంతర్దృష్టిని బలోపేతం చేస్తుందని అన్నారు. పరమహంస యోగానంద బోధనలను ప్రస్తావిస్తూ..నిరంతర సాధన మరియు అంతరంగ నిశ్శబ్దమే ధ్యానానికి పునాదిగా పేర్కొన్నారు. సరస్సులో అలల వలె మనస్సులో ప్రకంపనలు శాంతికి భంగం కలిగిస్తుందని ధ్యానం ఆ సహజ ప్రశాంతతను పునరుద్ధరిస్తుందని వివరించారు. హంస, ఓం, క్రియ యోగా వంటి ధ్యాన పద్ధతులు, వాటి ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమం ముగింపులో పలువురు క్రియా యోగ ధ్యానం అభ్యసించేందుకై ఆసక్తి కనబరుస్తూ వై.ఎస్.ఎస్.ఐ హోమ్ స్టడీ పాఠ్యాంశాల్లో తెలుగు, ఇంగ్లీష్ తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ప్రసంగం అనంతరం స్వామీజీ శ్రీసిటీ పరిసరాలను సందర్శించారు. శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం, నక్షత్ర వనం, నవగ్రహ వనం వీక్షంచారు. పర్యావరణాన్ని పరిరక్షస్తూ ఆహ్లాదభరిత వాతావరణంలో ప్రగతి దిశగా పయనిస్తున్న శ్రీసిటీ అద్భుతంగా ఉందంటూ ప్రశంసించారు...

## ఏపీ యస్సి ఫైనాన్స్ మాల కార్పొరేషన్ సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం



విజయవాడ లోని తాడేపల్లి ఏపీ స్టేట్ యస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా ఏపీ యస్సి ఫైనాన్స్ మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయకుమార్ అద్వారంలో ఏపీ యస్సీ మాల కార్పొరేషన్ ఆఫీసు నందు డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీ స్టేట్ యస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ లు డా.పూరిమిట్ల.కుమారి, సబ్బవరపు.గణేష్, జరుపుకోవడం చెల్లి అశోక్ మరిద్దయ్య, కమలమ్మ,మణి మరియు సత్యవేడు టీడీపీ యస్సి సెల్ అధ్యక్షులు వి సాదు, కేవీబీపురం జనసేన పార్టీ అధ్యక్షులు వి థమస్ పాల్గొన్నారు.

## స్టడీ అవర్స్ ను పరిశీలించిన ఎంఈఓ మునిసుబ్రహ్మణ్యం

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండల పరిధిలోని కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రెండవ మండల విద్యాశాఖ అధికారి ఏ.ముని సుబ్రహ్మణ్యం సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న అధ్యయన గంటను ఆయన పరిశీలించారు. అధ్యయన గంటలో భాగంగా జీవశాస్త్రం విషయం పై బోధన జరుగుతుండగా విద్యార్థుల అభ్యాస స్థాయి ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని ఎంఈఓ గమనించారు. విద్యార్థులు ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన తీరు ప్రశంసనీయమని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు సలహాలు అందిస్తూ పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఆయన సూచించారు...


## వరదయ్యపాలెం ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం



సమస్యలు పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. వరదయ్య పాలెంలో కోనేటి ఆదిమూలం నేతృత్వంలో ప్రజా దర్బార్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణాలతో పాటు మారుమూల గ్రామాల్లోని ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రస్తుతం ఈ కార్యక్రమం ప్రతి మండల కేంద్రంలోనూ స్థానిక ఎమ్మెల్యేలు ద్వారా నిర్వహించి ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపుతున్నారన్నారు. ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఈ ప్రజా దర్బార్ ఘనత మంత్రి నారా లోకేష్ కే దక్కుతుందని ఎమ్మెల్యే ఆదిమూలం కొనియాడారు. అనంతరం ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే కు అందించారు. మొత్తం 70 అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే చిన్న సమస్యలను అక్కడే ఉన్న ఎంపీడీఓ, తహశీల్దారు, ఇతర శాఖలకు చెందిన అధికారుల ద్వారా తక్షణ పరిష్కార మార్గం చూపగా..పెద్ద సమస్యలను జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి వారం లోపల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని అందులో భాగంగానే ప్రజలు అధిక సంఖ్యల మాట్లాడుతూ.. సమస్యలను అర్జీల రూపంలో అందించడం గమనార్హం. తదుపరి వరదయ్య పాళ్యం మండలంలోని గుమ్మడి వెంకటేష్ భార్య మరణించిన నేపథ్యంలో ఆమె కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, తహశీల్దారు, డిప్యూటీ ఎంపిడిఓ, డీ.ఈ, మండలానికి చెందిన ఇతర శాఖల అధికారులు, అన్నీ శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు...

# సీఎం చంద్రబాబును కలిసిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**వేట విరామ సమయంలో ఉన్న అగ్నికుల క్షత్రియులకు జీవనభృతి, తదితర అంశాలపై విజ్ఞప్తి**

**ప్రజాభూమిప్రతినిధి - కొత్తపేట**

కొత్తపేట - ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును బుధవారం సీఎం పేషీలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కలుసుకున్నారు. కొత్తపేట నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై సీఎంకు ఎమ్మెల్యే విన్నవించారు. కొత్తపేట నియోజకవర్గ పరిధిలో ఉన్న అగ్నికుల క్షత్రియులకు వేట విరామ సమయంలో ఓఎన్జీసీ, గెయిల్, రిలయన్స్ తదితర సంస్థల నుంచి జీవనభృతి అందే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. రావులపాలెంలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ మంజూరు, ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి నిధుల మంజూరు, దళిత పారిశ్రామిక వేత్తలకు ఎమ్ఎస్ఎమ్ఈ ల ప్రోత్సాహక రాయితీలు విడుదల చేయవలసిందగా చేయాలని కోరారు. సీఎం రిలీఫ్ ఫండ్ కై నియోజకవర్గంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను అందజేశారు. ఆయా అంశాలపై సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే బండారు తెలిపారు.

## మాజీ సీఎం జగన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ చింతా అనురాధ



**ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం**

తాడేపల్లిలో వైయస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏలేశ్వరం పోలీస్ స్టేషన్‌లో క్సిన్నో సమ్మిట్ 2026 పోస్టర్ ఆవిష్కరణ




**ప్రజాభూమిప్రతినిధి - ఏలేశ్వరం**

ఏలేశ్వరం పట్టణంలో క్సిన్నో సమ్మిట్ 2026 కు సంబంధించిన అధికారిక పోస్టర్‌ను ఏలేశ్వ రం పోలీస్‌స్టేషన్‌లో పెద్దాపురం డివిజన్ డీఎస్పీ శ్రీహరిరాజు బుధవారం ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో ప్రతిపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యేలేశ్వరం సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తదితర పోలీస్ అధికారులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ )పై అవగాహన ప్రతి యువకుడికి, విద్యార్థికి అత్యంత అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో ఈ తరహా పెద్దస్థాయి టెక్నాలజీ సమ్మిట్ నిర్వహించడం అభినందనీయం. క్సిన్నో సమ్మిట్ 2026యువతకు సరైన దిశానిర్దేశం చేస్తుంది" అని తెలిపారు.అలాగే, ఈ సమ్మిట్‌లో సైబర్ నేరాలపై అవగాహన, డిజిటల్ భద్రత,ఏ ఐ వినియోగం,స్టార్టప్ అవకాశాలు వంటి అంశాలు చర్చించబడతాయని పేర్కొన్నారు. ప్రతి యువకుడు, విద్యార్థి ఈ సమ్మిట్‌లో తప్పనిసరిగా పాల్గొని తమ భవిష్యత్తును సురక్షతంగా, సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ క్సిన్నో సమ్మిట్ జనవరి 25, 2026 ఏలేశ్వరం వేదిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించబడనుంది. గ్రామీణ యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీసి, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్టార్టప్స్ రంగాల్లో అవకాశాలను అందించే వేదికగా ఈ సమ్మిట్ నిలవనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ భారీ సమ్మిట్‌ను గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించేందుకు ముందుకు వచ్చిన స్పార్క్ సంస్థను ఆయన అభినందించారు. స్పార్క్ చైర్మన్ సందీప్, సంస్థ సి ఈ ఓ ప్రదీప్‌ను అభినదించారు. గ్రామీణ యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీసి, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్టార్టప్స్ రంగాల్లో మార్గదర్శకంగా నిలిచే వేదికగా క్సిన్నో సమ్మిట్ 2026 నిలవనుందని నిర్వాహకులు తెలిపారు.రిజిస్ట్రేషన్ కొరకు స్పార్క్ ను సంప్రదించాలని కోరారు.

## రాజుమోహన్ చిత్రపటానికి నివాళ్ళు అర్పించిన నాయకులు



**ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి గ్రామానికి చెందిన అమలాపురం నియోజకవర్గ సివిఆర్ రిపోర్టర్ పరమట భీమామహేష్ తండ్రి పరమట రాజ మోహన్ రావు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయమై బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పల్లం రాజు సీనియర్ పాత్రికేయులు మండేలా బాబీ కోనసీమ కేర్ అధినేత డాక్టర్ కారెం రవితేజ, ఇండుగుల ఆనంద్,పేరూరు సర్పంచ్ దాసరి అరుణా డేవిడ్,వన్నె చింతలపూడి మాజీ సర్పంచ్‌లు పాలాటి బాలయోగి, పరమట మోహన్ కుమార్,తాండవపల్లి మాజీ సర్పంచ్ పరమట శరత్ బాబు వీసికే పార్టీ నాయకులు బొంతు రమణ మాల మహానాడు నాయకులు జల్లి శ్రీనివాసరావు, బుద్ధ రాజు, మెండు డేవిడ్ అంబేద్కర్, బీఎస్పీ పార్టీ నాయకులు వడ్డీ వీరాస్వామి , ముత్తాబత్తులు రమణ, కైరశీ రాము, పాత్రికేయులు తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు,

## శ్రీ రాజాధిరాజుగా లక్ష్మ నారాయణ స్వామి



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

పాలకొల్లు దివ్యనగరంలో వేంచేసియున్న శ్రీఅష్టభుజ లక్ష్మ నారాయణ స్వామివారి సన్నిధిలో శ్రీధనుర్మాసవ్రత మహోత్సవములలో భాగంగా ఇరవైరమూడవ రోజున ఆలయ అర్చకులు శ్రీ కరి పవన్ స్వామి శ్రీ స్వామివారిని శ్రీ రాజాధిరాజుగా అలంకరించి ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు.శ్రీమాన్ రంగనాథ స్వామి వారు తిరుప్పావై ప్రవచనం చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్ గారు మరియు ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ రేపాక ప్రవీణ్ భాను, ట్రస్టు బోర్డు సభ్యులు వరదా శేషు కుమార్, మల్లవోలు సురేష్, కాసాని శశి రేఖ, మైగాపుల పద్మజ, పాశం సీతామహాలక్ష్మి, బుడితి నాగ. మాధురి, గోనేటి నాగలీల మరియు ధనుర్మాస కమిటీ సభ్యులు నున్న కోటి, మాజేటి రాంబాబు, మద్దుల లక్ష్మి, మామిడి బాబు ఏర్పాట్లు చేశారు.

## వరుపుల తమ్మయ్య బాబుకు సిపిఎంఎల్ ఆదివాసి గిరిజన సంఘం ఘన నివాళి



**ప్రజా భూమి ప్రతినిధి - ఏలేశ్వరం**

సిపిఐ ఎంఎల్ గిరిజన సంఘం ఆర్గనైజింగ్ కమిటీ సెక్రటరీ కోసిరెడ్డి గణేశ్వరరావు నాయకత్వంలో గిరిజనులు కార్యకర్తలు లింగంపర్తి సిపిఐ ఎంఎల్. పార్టీ కార్యాలయము నందు ఇటీవల మృతి చెందిన జనసేన ప్రత్తిపాడు నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తమ్మయ్య బాబు నియోజవర్గంలో మంచి వ్యక్తి గా గుర్తింపు పొందాలన్నారు.ఉన్న మాట మొఖం మీద మాట్లాడ గలిగే వ్యక్తి వరుపుల తమ్మయ్య బాబు అన్నారు. ఆయన ఎదుగుదల చూడలేని కొంతమంది వ్యక్తులు పార్టీ శ్రేణులు నాయకులు ఆయన్ని మోసం చేసి తప్పుగాని తప్పుకు చిత్రీకరించి జనసేన పార్టీ సస్పెండ్ చేయడం ఆ తీర్పు కు కట్టుబడి పార్టీలో కొనసాగుతున్న పట్టించుకోని జనసేన పార్టీ అయనను మానసికంగా ఆందోళనకు గురి చేయించి హార్ట్ స్ట్రోక్ కారణమైందని కోసిరెడ్డి గణేష్ రావు విమర్శించారు.జనసేన పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు పనిచేసిన మంచి వ్యక్తి తంబయ్య బాబు అని కొనియాడారు. ఆయనకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదని కోరుతూ ఆయన కంటే పెద్ద తప్పులు చేసిన వారికి శిక్షంచలేని ఆ పార్టీ శ్రేణులు నాయకులు ఆత్మ విమర్శ శేషుకోవాలని గణేష్ కోరారు. కనీసం పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా స్పందించి తమ్మయ్య బాబు కుటుంబానికి పార్టీ బాధ్యతలు అప్పగించి , చేసిన తప్పును సరిదిద్దు కోకపోతే జనసేన పార్టీకి కార్యకర్తలు నమ్మకస్తులు దూరమవుయే పరిస్థితి ఉందని ఏర్పడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. అయిన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు సిపిఐ ఎంఎల్ ఆదివాసి పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు తెలిపారు. ముందుగా తమ్మయ్య బాబు చిత్రపటానికి దండ వేసి పలువురు ఆయనకు నివాళులుఅర్పించారు. ఈ కార్యక్రమంలో చిగటాపు రాజబాబు తీగల రాజారావు. బలువు చిన్నయ్య బెన్నోజు సుభద్ర. వెదురుపల్లి ప్రభ కారు రమణ బిన్నోజు రూపులమ్మ తీగల సుబ్బారావు చింత వెంకయ్యమ్మ తదితరులు నివాళులర్పించారు.

# సంక్రాంతి సంబరాలు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన పై పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్**

**పజాభూమిప్రతినిధి - కాకినాడ**

సంక్రాంతి సంబరాలు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. బుధవారం పిఠాపురం ఆర్ఆర్బీహెచ్ఆర్ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాలు, డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లను ఆయన.. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు పిఠాపురంలో ఈనెల 09 నుంచి 11 వరకు మూడు రోజులపాటు సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా నిర్వహించేందుకు అవసరమని ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. ఈ సంక్రాంతి సంబరాల్లో థింసా, కోలాటం, రేలారే.. రేలా జానపద భ, కొమ్ము, కోయ, గరగ నృత్యాలు, డబ్బులు, తప్పెట గుళ్ళు, సినీ కళాకారులతో స్టేజి ప్రదర్శనలు, కూచిపూడి నాట్యం, సంగీత విభావరిలు, ఇతర సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థల శాఖల ద్వారా చేనేత హస్త కళా ప్రదర్శనలు, కొండపల్లి బొమ్మలు ఫుడ్ స్టాల్స్, బొమ్మల కొలువులు, గంగిరెద్దులు, హరిదాసు, శ్రీమంతాలు వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలందరూ ఈ కార్యక్రమాలు అన్నింటినీ ఆస్వాదించేలా ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సంక్రాంతి సంబరాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో పాటు ఇతర రాష్ట్ర మంత్రులు, సినీ కళాకారులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. అధికారులు ఎటు వంటి గందరగోళానికి గురికాకుండా ఈ కార్య క్రమాలు సజావుగా జరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి. బిందు మాధవ్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం పర్యటన నేపథ్యంలో కట్టు దిట్టమైన బందో బస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సంక్రాంతి కార్యక్రమాలకు గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఒకరోజు ముందుగానే 8వ తేదీ సాయంత్రానికి పిఠాపురం చేరుకుంటారన్నారు. ఇందుకనుగుణంగా పటిష్ట ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ఏర్పాట్లు పరిశీలనలో ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాసు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**స్వామి వివేకానంద యువతకు ఆదర్శనీయం : కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి సునీత**




**ప్రజాభూమి ప్రతినిధి - ఏలేశ్వరం**

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని కళాశాల ప్రిన్సిపాల్ డి సునీత అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు ఆదర్శమని, రామకృష్ణ పరమాంసకి అత్యంత ప్రియ శిష్యుడుగా వేదాంత తత్వాన్ని ఆధునిక శైలులో వివరిస్తూ ఆధ్యాత్మికతను సామాజిక సేవలో మిళితం చేశారని,అలాగే అమెరికాలో జరిగిన ప్రపంచ మత సమ్మేళనంలో సోదర సోదరీమణులారా అంటూ ప్రారంభమైన ఆయన ప్రసంగం ప్రపంచాన్ని ఆకట్టుకుని భారత సంస్కృతి, సహనాభావం, సర్వమత సమభావాన్ని అంతర్జాతీయ వేదికపై ప్రతిష్టించిందని యువతను శక్తివంతం చేసే సందేశాలతో లేచిరండి, మేల్కొనండి లక్ష్యాన్ని చేరేవరకు ఆగవద్దు అనే నినాదంతో జాతీయ చైతన్యాన్ని రగిలించారని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు పెండ్యాల రాజు, అధ్యాపకులు కే వెంకటేశ్వరరావు, ప్రయాగమూర్తి ప్రగఢ,శివప్రసాద్,వీరభద్రరావు,రామారావు,శ్రీలక్ష్మి,తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా రాజమహేంద్రవరంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు




**ప్రజాభూమిప్రతినిధి - రాజమహేంద్రవరం**

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం 2026 కార్యక్రమాల్లో భాగంగా బుధవారం రాజమహేంద్రవరం నగరంలోని లాలాచెరువు ట్రాఫిక్ జంక్షన్ వద్ద రోడ్డు భద్రత అమలు మరియు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించి, తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులు, సీట్ బెల్ట్ ధరించకుండా కార్లు నడిపే డ్రైవర్లు, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడే వారు, అలాగే తప్పుడు రోడ్ లైన్లలో వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక దృష్టి సారించి రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నియమాలను అతిక్రమించిన 30 మంది వాహనదారులపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా లాలాచెరువు వద్దనున్న మున్సిపల్ హై స్కూల్లో విద్యార్థినీ, విద్యార్థులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులకు రహదారి భద్రత నియమాలు, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలపై వివరించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులకు హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం అవసరం, ప్రాముఖ్యతను తెలియజేసేలా చైతన్య దూతలుగా మారాలని మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రవాణా అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సి. హెచ్. సంపత్ కుమార్, ఎం. రవికుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బి. ఉమా మహేశ్వర రావు, జి. ప్రణీత్ కుమార్, పి.వి.వి.డి. సాయి కుమార్, మున్సిపల్ హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హామీతో ట్రిబుల్-ఐటీ ప్రొఫెసర్ల దీక్ష విరమణ



**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

వేతనాలు, ఉద్యోగ భద్రత తదితర సమస్యల పరిష్కారం కోరుతూ దీక్షలో ఉన్న నూజివీడు ట్రిబుల్-ఐటీ ప్రొఫెసర్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధితో వర్చువల్‌గా చర్చించారు. సమస్యలు ప్రభుత్వ స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇవ్వడంతో ప్రొఫెసర్లు దీక్షను విరమించి కృతజ్ఞతలు తెలిపారు.

## పాత నేరస్తుల బైండోవర్

**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

ఏలూరు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికా రుల ఆదేశాల మేరకు, నాటు సారా నిర్మూలన లక్ష్యం గా (ప్ ఎ్ శ్ ెం ట్ట్ న న వో ద య ం ఉ 2.0 కార్యక్రమం లో భాగంగా నూజివీడు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పాత ఎక్సైజ్ నేరస్తులను చాట్రాయి ఇంచార్జ్ తహసిల్దార్ బద్రి ఎదుట( 15 మందిని)



ముసు నూరు తహసిల్దార్ ప్రశాంతి ఎదుట( 5 గురిని) మొత్తం 20 మందిని హాజరు పరచి బైండ్‌ఓవర్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ బైండ్ ఓవర్‌కు ఒక సంవత్సరం కాలపరిమితి ఉం టుందని ఈ కాలంలో మరల ఎక్సైజ్ నేరాలకు పాల్పడితే రూ.1 లక్ష జరిమానాతో పాటు ప్రభుత్వ పథకాలు రద్దు చేస్తామని అధికారులు హెచ్చరించారు. ఇకపై నూజివీడు ప్రొహిబిషన్‌ద, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఆగిరిపల్లి నూజివీడు ముసునూరు చాట్రాయి మండ లాలలో బెల్ట్‌షాపులు నడిపేవారు, నాటు సారా తయారీఉఅమ్మకాలు చేసే వ్యక్తులు, బెల్లం సరఫరాదారులు, భూ యజమానులపై కూడా కఠినచర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ మస్తానయ్య హెచ్చరించారు.



## పోలవరంతో పాటు చింతలపూడి పనులు కూడా వేగవంతం చేస్తాం..

- ఎంపీ పుట్టా మహేష్ కుమార్
- పోలవరం పనులు 2027 జూన్‌కి పూర్తి.
- చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు త్వరలో ప్రారంభం.
- నేవీ ఆయుధ డిపో కొయ్యలగూడెంకి మార్పు
- ముఖ్యమంత్రి పోలవరం పర్యటనలో ఏలూరు ఎంపీ



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

పోలవరం ప్రాజెక్టు ఎట్టి పరిస్థితుల్లో 2027 జూన్ నాటికి పూర్తి చేయాలని కాంట్రాక్టు కంపెనీని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. బుధవారం ముఖ్యమంత్రితో పాటు పోలవరం ప్రాజెక్టు సందర్శనలో ఏలూరు ఎం పి పాల్గొన్నారు. పర్యటన ఆసాంతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు నడుస్తూ పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పోలవరం ప్రాజెక్టు పనులను 2027 జూన్ నాటికి పూర్తి చేస్తామని కాంట్రాక్టు కంపెనీ హామీ ఇచ్చిందన్నారు. కుడి, ఎడమ కాలువల కనెక్టివిటీ పనులను ఈ ఏడాది చివరికల్లా పూర్తి చేయాలని జలవనరుల శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఈ సందర్భంగా, వైసీపీ ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను కూడా త్వరలో ప్రారంభించాలని మేఘా ఇంజనీరింగ్ సంస్థను ముఖ్యమంత్రి ఆదేశించారని ఎంపీ తెలిపారు. అదేవిధంగా నేవీ ఆయుధ డిపో ఏర్పాటు కోసం కొయ్యలగూడెం వద్ద స్థల సేకరణ కోసం త్వరలో ప్రజాభిప్రాయసేకరణ చేపడుతున్నట్లు స్పష్టం చేసిన ఎంపీ, ముఖ్యమంత్రి ఇస్తున్న ప్రాధాన్యతతో ఏలూరు జిల్లాకు అన్నీ మంచి రోజులు రానున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

## సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలి



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తండ్రి పేరుతో ఉన్న ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన జరిగే సంక్రాంతి సంబరాలు విజయవంతం చేయాలని కూటమి నాయకులు బుధవారం స్థానిక బిఆర్ ఎంఐ స్కూల్లో నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమాల బ్రోచర్లు ఆవిష్కరించారు. తొమ్మిదో తేదీ నుండి 14వ తేదీ వరకు ముగ్గులు పోటీలు జరుగుతాయని తెలిపారు. 11 నుంచి 14వ తేదీ వరకు కబడ్డీ పోటీలు జాతీయస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముగింపు సంబరాలు 14వ తేదీ సాయంత్రం ఉంటుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ నాగరాణి, మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో పి బాబు, జీవి, బోనం చినబాబు, యూ కబర్ధి, బొప్పన హరి కిషోర్, మామిడిశెట్టి పెద్దిరాజు, మహమ్మద్ జానీ, మీసాల రామచంద్రరావు తులా రామలింగేశ్వర రావు, పీతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పూరిపాక దగ్ధం మహిళ మృతి



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

ప్రమాదవశాత్తు అకస్మాత్తుగా చెలరేగిన మంటల్లో ఒక పూరి పాక దగ్ధం కావడంతో అందులో నివాసం ఉంటున్న మహిళ మంటలకు గాయాలు పాలై మృతి చెందిన ఘటన గొల్ల పాలెం పోలిస్టేషన్ పరిధిలో గల కోలంక గ్రామంలో ఎస్సీ పేటలో చోటుచేసుకుంది. ఈమేరకు బుధవారం గొల్లపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాజులూరు మండలం కోలంక గ్రామానికి చెందిన పడవల ధనలక్ష్మ (55)తన పూరిపాకలో కట్టెల పొయ్యి వెలిగిస్తుండగా అకస్మాత్తుగా మంటలు చిల్లరేగడంతో పూరి పాక మంగళవారం రాత్రి దగ్ధం అయ్యింది. దీంతో బంధువులు స్థానికులు గమనించి ధనలక్ష్మని హూటాహూటీన కాకినాడ ప్రభుత్వం ఆసుపత్రికి తరలించగా అప్పటికే ధనలక్ష్మ మాటల్లో 70 నుండి 80% శరీరం కాలిపోవడంతో బుధవారం ఉదయం ధనలక్ష్మ కాకినాడలో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు గొల్లపాలెం పోలీసులు తెలిపారు.అయితే మృతురాలు ధనలక్ష్మ వాంగ్మూలం మేరకు గొల్ల పాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇది ఇలాఉండగా కోలంక విఆర్ఓ శ్రీ పాదం సూర్యనారాయణ మూర్తి సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ జరిపి రెవెన్యూ ఉన్న తాధికారులకు నివేదిక అందజేసినట్లు తెలియజేశారు.

# మిర్చి ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతానికి ముందడుగు



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరంలోని జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ లో "మిర్చి ఎఫ్ పి ఓ పాలన, కోతానంతర నిర్వహణ మరియు ఎగుమతి మార్కెట్ అనుసంధానాలు" అనే అంశంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం విజయవంతంగా ప్రారంభమైంది. ఈ శిక్షణను సి ఐ ఐ ఫౌండేషన్‌తో కలిసి ఒర్కా ఇండియా లిమిటెడ్ సహకారంతో నిర్వహిస్తున్నారు. జనవరి 7 నుంచి 9 తేది వరకు జరుగనున్న ఈ కార్యక్రమం ద్వారా మిర్చి ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల పాలన, నాణ్యత నిర్వహణ, మార్కెట్ సిద్ధతను బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లాకు చెందిన మిర్చి ఆధారిత ఎఫ్ పి ఓ ల సీఈఓలు, డైరెక్టర్లు పాల్గొంటున్నారు. మిర్చి ఉత్పత్తి, సమీకరణ, మార్కెటింగ్ రంగాల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్న సంస్థలకు వీరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఈ సందర్భంగా సిఐఐ ఫౌండేషన్‌కు చెందిన విక్రమ్ ఎం. నింబాల్ ( ఎఫ్ పి ఓ ప్రోగ్రామ్ మేనేజర్ఉకర్ణాటక) మరియు ఒర్కా ఇండియా లిమిటెడ్‌కు చెందిన ఆర్. సెల్వరాజ్ (సీనియర్ మేనేజర్ఉప్రోక్యూర్మెంట్) సంస్థాగత అనుసంధానాలు, సర్టిఫికేషన్, నాణ్యత ప్రమాణాల ప్రాముఖ్యతను వివరించి, వాటి ద్వారా మిర్చి ఎఫ్ బి ఓ లకు మెరుగైన మార్కెట్ ప్రాప్యత సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ (ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, సి.ఐ.ఐ పేస్), మలతేష్ జె.ఎం. (వీసీడీ స్పెషలిస్ట్, సిఐఐ ఫౌండేషన్ఉ కర్ణాటక), పృథ్వీ (సీనియర్ అగ్రోనమిస్ట్, ఫార్మిటోపియా ప్రైవేట్ లిమిటెడ్), మోహన్ రెడ్డి (ఒర్కా ఇండియా లిమిటెడ్) పాల్గొన్నారు. ప్రారంభ సమావేశంలో ఈ శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన సాంకేతిక బులిటిన్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. ముఖ్య అతిథి గా హాజరైన డా. ఈ. కరుణ (ప్రొఫెసర్, ఉద్యాన కళాశాల, డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వ విద్యాలయం, బలమైన ఎఫ్ బి ఓ పాలన, సర్టిఫికేషన్ మార్గాలు, సమిష్టి మార్కెటింగ్ వ్యూహాల ద్వారా రైతుల ఆదాయం పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు.ప్రధాన అతిథిగా పాల్గొన్న డా. ఎం. శేషు మాధవ్, డైరెక్టర్, ఐకార్ఉనిర్కా, శాస్త్రీయ ఉత్పత్తి విధానాలు, కోతానంతర నిర్వహణ, ఎగుమతి దృష్టితో నాణ్యత ప్రమాణాలు పాటిస్తే భారత మిర్చి కి దేశీయ, అంతర్జాతీయ ప్రీమియం మార్కెట్లలో విస్తృత అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

ప్రారంభ సమావేశం అనంతరం ఎఫ్ బి ఓ పాలన, వ్యాపార నిర్వహణ, మిర్చిలో మంచి వ్యవసాయ పద్ధతులు ( జి ఏ పి ), సమగ్ర పురుగుఉరోగాల నిర్వహణ, అఫ్లాటాక్సిన్ నివారణ వంటి అంశాలపై ఐకార్ఉనిర్కా మరియు భాగస్వామ్య సంస్థల నిపుణులు సాంకేతిక ఉపన్యాసాలు నిర్వహించారు.జనవరి 8తేది న ఆధునిక ఉత్పత్తి సాంకేతికతలు, శాస్త్రీయ ఎండబెట్టడం, పరిశుభ్రమైన నిల్వ, గ్రేడింగ్, విలువ జోడింపు, ఎగుమతి నాణ్యత అవసరాలపై శిక్షణతో పాటు కాథేరు లోని ఐకార్ ఉనిర్కా బి ఎస్ ఆర్ ఫారంలో హీట్ పంప్ ఆధారిత మిర్చి శాస్త్రీయ ఎండబెట్టే సాంకేతికతను ప్రత్యక్షంగా ప్రదర్శించనున్నారు. జనవరి 9 తేది న గుంటూరు మిర్చి మార్కెట్ యార్డ్‌కు పరిచయ పర్యటన నిర్వహించి, నియంత్రిత మార్కెట్లు, ఎగుమతి దృష్టితో మిర్చి వ్యాపారంపై పాల్గొనేవారికి ప్రాయోగిక అవగాహన కల్పించనున్నారు. ఈ శిక్షణ ద్వారా మిర్చి ఎఫ్ బి ఓ నాయకుల నిర్వహణ, సాంకేతిక, మార్కెట్ ఆధారిత సామర్థ్యాలు గణనీయంగా మెరుగుపడి, నాణ్యత పెంపు, విలువ జోడింపు, స్థిరమైన ఆదాయ సాధనకు ఉత్తమ విధానాల అమలుకు దోహదపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# విబి జి రామ్ జి పథకం గ్రామాల అభివృద్ధికి దోహదం

## బిజెపి జిల్లా కన్వీనర్గా సలాది వీరబాబు నియామకం

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు




కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వి బి జి రామ్ జి పథకం ఎంత ఘన దోహదపడుతుందని, ఆ పథకం అవగాహనకు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా బీజేపీ కన్వీనర్గా కోనసీమ జిల్లా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబుని ఎంపికచేశారు. ఈ మేరకు ఆయన బుధవారం మాట్లాడుతూ బిజెపి శ్రేణులతో మాట్లాడుతూ గ్రామీణ భారతావని అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వీబీ జీరామ్ జీ పథకం తోడ్పాటు అందిస్తుందని వీరబాబు తెలిపారు. జిల్లా అధ్యక్షులు ఆడబాల సత్యనారాయణ నేతృత్వంలో జరిగే విబిజిజి రామ్ జి జన జాగరణ అభయాన్ (ప్రజా అవగాహన కార్యక్రమం) వికసిత్ భారత్ గారంటీ ఫర్ రోజ్ గార్ ఏవం అజీవిక మిషన్ (గ్రామీణ) ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో 2025 పార్లమెంట్లో చట్టం చేయబడిందని తెలిపారు. ఎంజీఎన్ ఆర్ ఏ స్థానంలో కొత్తగా ఏర్పడిన చట్టం అన్నారు. అవినీతిని నిర్మూలించడానికి, ఉపాధి దినాలను 100 నుంచి 125 పెంచారని ఆయన పేర్కొన్నారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, రైతులను బలోపేతం చేయడానికి ప్రధాని మోడీ కంకణం కట్టుకున్నారని తెలిపారు. ఈ పథకం గురించి అన్నదాతలకు, వ్యవసాయ కూలీలకు పథకంలోని ప్రయోజనాలపై అవగాహన కల్పించడానికి జిల్లా స్థాయిలో భారతీయ జనతా పార్టీ కన్వీనర్ గా, వీరబాబు, తమ్మయ్యనాయుడు చల్లింగి త్రినాదరావులను భారతీయ జనతా పార్టీ అధిష్టానం నియామకం చేసిందని తెలిపారు. వీరు గ్రామీణ ప్రాంతంలోని జిల్లా పంచాయతీ సభ్యులు, బ్లాక్ పంచాయతీ సభ్యులు, సర్పంచుల సహకారంతో రైతులకు, రైతు కూలీలకు ఈ పథకముపై అవగాహన కార్యక్రమాలు చేయనున్నారు. శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు శాసనమండలి సభ్యులు, సహకార సంస్థలలోని జిల్లా స్థాయి సభ్యుల సహకారంతో అందరూ ఈ కార్యక్రమంలో హాజరు కావాలని కోరారు. గ్రామ స్థాయిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి రైతులతో ముఖాముఖి చర్చలు జరపాలని తెలిపారు. ఈ పథకము ప్రయోజనాలను గ్రామస్థాయిలో ఇంటింటికి ప్రచారం చేయాలని, ఇది కేంద్ర పార్టీ ఆదేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ని కలిసిన విఆర్ పురం టీడీపీ బృందం



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

పాపికొండలు విహార యాత్ర బోట్ల ద్వారా, మండలానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని మండల తెలుగు దేశం పార్టీ బృందం బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్ట్ సైట్లు క్షత్ర స్థాయి పర్యటన చేస్తున్న చంద్రబాబు వ్యూ పాయింట్ నుంచి స్పిల్ వే సహా మొత్తం ప్రాజెక్టును పరిశీలించారు. అధికారులను కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులను జరుగుతున్న పనుల తీరును అడిగి తెలుసుకున్నారు. ఆ పర్యటనలో భాగంగా దెందులూరు నియోజకవర్గ శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ పాపికొండలు పర్యటన చేస్తూ, పోలవరం జిల్లా అయిన వి ఆర్ పురం. మండలాన్ని ఆయన సందర్శించారు. ఈమేరకు దెందులూరు ఎమ్మెల్యే ని కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ. మండల అధ్యక్షులు. బొర్రా.నరేష్ కుమార్, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవళం రాజేంద్రప్రసాద్ ప్రసాద్, శ్రీరామగిరి ఆలయ కమిటీ చైర్మన్ పెందుర్తి సుదర్శన రావు, వడ్డిగూడెం గ్రామ శివాలయం ఆలయ కమిటీ చైర్మన్ బొర్రా. ఆదినారాయణ, బీసీ సెల్ జిల్లా నాయకులు. ముత్యాల సిద్దు, మాజీ ప్రధాన కార్యదర్శి. కారం. సిరమయ్య, సీనియర్ నాయకులు ముల్లి.మోహన్, పొడియం శ్రీరామ్ మూర్తి, బీసీ సెల్ మండల కోట్ల. శ్రీనివాస తదితరులు ఉన్నారు.

# కులాల మధ్య చిచ్చుపెట్టే రాజకీయాలు తగవు

## శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం నాయకులు హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



రావులపాలెం - కులాల మధ్య, విభేదాలు సృష్టించే రాజకీయాలు సమాజానికి హానికరమని శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం నాయకులు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తన స్వార్థ ప్రయోజనాల కోసం కాపు కులాన్ని వాడుకుంటూ, కాపుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని సంఘం నాయకులు నందం వీరవెంకట సత్యనారాయణ తీవ్ర విమర్శలు చేశారు. బుధవారం సాయంత్రం స్థానిక శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపం వద్ద శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నందం వీరవెంకట సత్యనారాయణ మాట్లాడుతూ, రావులపాలెం శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపం సమీపంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కాపు సంఘం ప్రయత్నిస్తే, దానిని అడ్డుకొని అదే స్థలంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టడం దారుణమని అన్నారు. మహనీయుల విగ్రహాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటూ, కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. ఈ విధమైన రాజకీయాలు సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తాయని హెచ్చరించారు. కాపు సమాజం శాంతిని, సామరస్యాన్ని కోరుకుంటుందని, ఇటువంటి విభజన రాజకీయాలను ప్రజలు తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. విగ్రహ ఏర్పాటు కోసం పంచాయతీ అనుమతి కోసం ప్రయత్నించినప్పటికీ, మండలంలో ఏ విగ్రహ ఏర్పాటుకు లేని అడ్డంకులు సృష్టించారని మండిపడ్డారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా విగ్రహం తీసే ప్రసక్తే లేదని కాపు సంఘం అధ్యక్షుడు సాధనాల శ్రీనివాస్ అన్నారు. ఇప్పటికైనా జగ్గిరెడ్డి నీ వెనకేసుకొస్తున్న కాపు సోదరులు గమనించి మా పోరాటానికి సంఘీభావం తెలపాలన్నారు.

ఈ కార్యక్రమంలో నందం సత్యనారాయణ శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం అధ్యక్షులు, సాధనాల శ్రీనివాస్ (నెంబర్-1 శ్రీను) రావులపాలెం మండల కాపు సంఘం అధ్యక్షులు, నందం కాశీ, జక్కంపూడి బాలాజీ ఆత్మా కమిటీ అధ్యక్షులు, మిరియాల రాము ఈతకోట గ్రామ టీడీపీ ప్రెసిడెంట్, తోట చంద్రశేఖర్, సాధనాల శ్రీనివాస్, శ్రీకృష్ణదేవ రాయ కాపు సంఘానికి చెందిన పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజానగరంలో త్వరలో జూపార్కు ఏర్పాటుకు ప్రతిపాదన - క్షేత్ర స్థాయిలో పరిశీలన

## ప్రకృతి పర్యాటకానికి అనుకూలమని వెల్లడించిన ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

ప్రకృతి ప్రేమికులు, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా రాజానగరంలో జూపార్కు ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు.బుధవారం రాజానగరం మండల పరిధిలోని దివాన్ చెరువులో ఉన్న అటవీ భూమిని ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి నేతృత్వంలో ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర బృందం సభ్యులు క్షత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఈ ప్రతిపాదనకు సానుకూల స్పందన లభించిందని, సాధ్యాసాధ్యాల పరిశీలన అనంతరం త్వరలో కార్యాచరణ రూపకల్పన చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రాంత భౌగోళిక పరిస్థితులు, అటవీ విస్తీర్ణం, పర్యావరణ అనుకూలతలపై కేంద్ర పరిశీలన కోసం వొచ్చిన సభ్యులతో కలిసి క్షత్ర స్థాయిలో అధ్యయనం చయడం జరిగిందన్నారు. అనంతరం ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ.. ప్రకృతి పర్యాటక అభివృద్ధికి ఈ ప్రాంతం అన్ని విధాలా అనుకూలమని తెలిపారు. ప్రస్తుతం రాజానగరంలో సుమారు 311 హెక్టార్ల రిజర్వ్ ఫారెస్ట్ ఏరియా ఉందని, అందులో 250 హెక్టార్ల భూమిని జూపార్కు కోసం వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. ఈ ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ దృష్టికి తీసుళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి సాధ్యాసాధ్యాల పరిశీలన కోసం ఆఫీసర్ బెన్ నేతృత్వంలోని బృందాన్ని రాజానగరానికి పంపినట్లు ఎంపీ దగ్గుబాటి వివరించారు. క్షత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం జూపార్కు ఏర్పాటుకు ఈ ప్రదేశం



అనుకూలమని బృందం నిర్ధారించినట్లు ఆమె తెలిపారు. జంతువులు, పక్షలను బంధించినట్లు కాకుండా, సహజ వాతావరణంలోనే సందర్శకులు వీక్షంచేలా సరికొత్త విధానంలో జూపార్కును అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. అన్ని అనుకూలిస్తే రాజానగరానికి త్వరలో జూపార్కు రానుందని, ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎంపీ పేర్కొన్నారు. ఈ పర్యటనలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, సెంట్రల్ జూ అథరిటీ సభ్య కార్యదర్శి డా. వి.మెంట్ బెన్, వన్యప్రాణి, ప్రాజెక్ట్ ఎలిఫెంట్, ఫారెస్ట్ ప్రొటెక్షన్, రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సీజేఎకు చెందిన అజయ్, డీఎఫ్ఓ రాజమహేంద్రవరం బి . ప్రభాకర రావు, రాష్ట్ర సిల్వికల్చరిస్ట్ ఆర్. శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ దావీద్ రాజు, పద్మావతి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ లత, ఎఫ్‌బీఓ రంగారావు అటవీ శాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

# నేటి నుండి 'ఆవకాయ్ -అమరావతి సినిమా, కళా, సంస్కృతి, సాహిత్యోత్సవం'

రాష్ట్ర పర్యాటక శాఖ, టీమ్ వర్క్స్ ఆర్ట్స్ సంయుక్త నిర్వహణలో 3 రోజుల పాటు ఆవకాయ్ అమరావతి ఉత్సవాలు

తెలుగు సినిమా, సాంస్కృతిక, కళా, సాహిత్య వైభవాన్ని ప్రపంచానికి చాటడమే లక్ష్యంగా విజయవాడలోని పున్నమి ఘాట్, భవాని ద్వీపంలో సర్వాంగ సుందరంగా వేడుకలు

సందర్శకులకు ప్రవేశం ఉచితం..ప్రేక్షకులు ఆన్ లైన్ వేదికగా www.avakaifestival.com లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించిన నిర్వాహకులు

మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో ఏర్పాట్ల ప్రక్రియ దిగ్విజయంగా పూర్తి చేసిన పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట, అధికారులు

విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి

విజయవాడ నగరం అద్భుతమైన కళా సంబరానికి ఆతిథ్యం ఇచ్చేందుకు ముస్తాబైంది. సాహిత్యం, కళాకారులు, సాంస్కృతిక సంప్రదాయాలకు నిలయంగా విరాజిల్లుతోన్న ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఘనమైన వారసత్వాన్ని, భాషా ప్రాభవాన్ని, కళా వైభవాన్ని జరుపుకోవడానికి 'ఆవకాయ్ - అమరావతి సినిమా, సంస్కృతి, సాహిత్యోత్సవం' సిద్ధమైంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు చొరవతో, మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో రాష్ట్ర పర్యాటక శాఖ, 'టీమ్‌వర్క్ ఆర్ట్స్' సంయుక్తంగా తెలుగు సినిమా, సాంస్కృతిక, సాహిత్య వైభవాన్ని ప్రపంచానికి చాటడమే లక్ష్యంగా విజయవాడ వేదికగా కృష్ణా నది తీరాన ఉన్న పున్నమి ఘాట్ మరియు భవానీ ఐలాండ్ లో నేటి (జనవరి 8) నుండి ఆవకాయ్ అమరావతి ఉత్సవాలు 3 రోజుల పాటు(జనవరి 10 వరకు) ప్రజలను కనువిందు చేయనున్నాయి. సినిమా ప్రదర్శనలు, సాహిత్య చర్చలు, కవితా పఠనాలు, సంగీతం, నృత్యం, నాటకాలు, వర్క్ షాప్ లు, సాంస్కృతిక భాషణలు, ఆధునిక కళా ప్రదర్శనలతో కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగనుంది. సందర్శకులకు ప్రవేశం ఉచితం.. మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట, అధికారులు ఏర్పాట్లను దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్, ఎండి ఆమ్రపాలి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, టీం వర్క్స్ ఆర్ట్స్ ప్రతినిధి సయ్యద్ శ్యామ్స్ జావిద్ తదితరులు పున్నమి ఘాట్, భవాని ఐలాండ్ లలో పర్యటించి ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా హౌస్ బోట్లు, రొమాంటిక్ ఫ్లోట్ అండ్ డైన్ ను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రయల్ రన్ గా ప్రారంభించిన అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నదీ తీరాల్లో ఈ తరహా హౌస్ బోట్స్ ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. సాంకేతికతతో కూడిన ఆర్థిక వృద్ధిని సాధిస్తూనే, రాష్ట్ర సంస్కృతిని కాపాడుకోవాలనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దూరదృష్టికి ఈ ఉత్సవం ఒక నిదర్శనమని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఈ ఫెస్టివల్ లో సినిమా, సాహిత్య రంగాలకు చెందిన దిగ్గజాలు, ప్రపంచవ్యాప్త కళాకారులు పాల్గొననున్నారు. ప్రధానంగా హెరిటేజ్ వాక్ తో పాటు ఘాట్ ఫెర్రీ ప్రయాణం, ఫుడ్ ఫెస్టివల్ తదితర కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రముఖ గాయకులు జావేద్ అలీతో సంగీత కచేరి ఉండనుంది. వైవిధ్యభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు, సినిమా చర్చలు మరియు సాహిత్య గోష్టులు సందర్శ కులను అలరించనున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్రం సాధించిన పురోగతిని, సాంస్కృతిక మూలాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ వేదికను రూపొందించడం విశేషం. మూడు రోజుల పాటు జరిగే ఆవకాయ్ అమరావతి ఉత్సవా నికి సందర్శకులు భారీ సంఖ్యలో హాజరు కానున్న నేపథ్యంలో పర్యాటకుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ పకడ్బందీ ఏర్పాట్లు జరిగాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్ల ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. నిర్వాహకు లు సందర్శకులకు ప్రవేశం ఉచితంగా కల్పించారు. ఈ సందర్భంగా ఉత్సవాన్ని విజయవంతం చేయాలని పర్యాటక శాఖ పిలుపునిచ్చింది.

నేడు (జనవరి 8) సాయంత్రం 4.45 గం.లకు భారీ తోలుబొమ్మలాట, డ్రమ్స్ ప్రదర్శ నతో ప్రారంభోత్సవం ఊరేగింపు కార్యక్రమం జరుగుతుంది. అనంతరం జమ్మెర్స్ వారిచే సంగీత ప్రదర్శన, పున్నమి ఘాట్ దగ్గర హారతి కార్యక్రమం ఉంటుంది. ఒమాజియో పెర్ఫార్మింగ్ కంపెనీ వారి హర్ ఫ్రేమ్స్, హర్ ఫైర్ కార్యక్రమం ఉండనుంది. అనంతరం 7.50 గం.లకు ముఖ్య అతిథులతో ఉత్సవం ప్రారంభం అవుతుంది. కార్యక్రమంలో సీఎం చంద్రబాబునాయుడుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, యూరోపియన్ యూనియన్ రాయబారి హెచ్.ఇ.హెర్వే డెల్ఫిన్, టీమ్ వర్క్ ఆర్ట్స్ పాలనాధికారి సంజయ్ కె. రాయ్ పాల్గొననున్నారు. ఆ తర్వాత రాత్రి 8.30 నుండి 10 గం.ల వరకు ప్రేమ కథ సంగీత నాటకంతో తొలిరోజు కార్యక్రమం ముగుస్తుంది.రెండవ రోజు(జనవరి 9) ఉదయం 11 గం.ల నుండి భవానీ ఐల్యాండ్ లో, సాయంత్రం 5 గం.ల నుండి పున్నమిఘాట్ లలో వేడుకలు జరుగనున్నాయి. భవానీ ద్వీపంలో సినిమాల్లో ప్రతినాయకుల పాత్రపై జరిగే చర్చలో ఎస్.హుస్సేన్ జైదీ, యండమూరి వీరేంద్రనాథ్, సుధీర్ మిశ్రాలు పాల్గొంటారు. అదే విధంగా తుహిన్ ఆదిత్యరాయ్ తో మార్షల్ ఆర్ట్స్ పై శిక్షణా శిబిరం నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గం. లకు భారతీయ పురాణాలు, కథ చెప్పే విధానంలో పరిణామక్రమం అంశంపై బ్బిం, కస్తూరి మురళీకృష్ణ,సంజీవ్ పస్రిచా, మోతాలీ అనురాధలు సంభాషిస్తారు. ప్రముఖ నగాడా వాయిద్యకారులు నాథులాల్ సోలంకితో నగడా శిక్షణా శిబిరం నిర్వహించబడుతుంది. మధ్యాహ్నం స్టోరీ అవర్ యూకే వారిచే సంగీత, మాటలతో సార్వత్రిక కథలపై కథా కాలక్షేపం నిర్వహించనున్నారు. ప్రముఖ తోలుబొమ్మలాట కళాకారుడు షమీమ్ తో తోలుబొమ్మల తయారీలో శిక్షణ ఉంటుంది. ఓటీటీ యుగంలో సినిమా అంశంపై లీనా యాదవ్, శిబిశిష్ సర్కార్, సౌగుట ముఖర్జీ, సుప్రియ యార్లగడ్డ, సునీల్ చైనాని, శ్రీరూపా మిత్ర చర్చిస్తారు. ప్రఖ్యాత ఫ్రెంచ్ నృత్య కళాకారులు గిల్లెస్ చుయెన్ తో డాన్స్ శిక్షణా శిబిరం నిర్వహిస్తారు. నవల నుండి సినిమా వరకు వల్లి పద్మాంజలితో యండమూరి వీరేంద్రనాథ్, ఎ.కోదండరామిరెడ్డి సంభాషిస్తారు. అనంతరం సాయంత్రం గం.ల నుండి పున్నమిఘాట్ లో చందన బాల కళ్యాణ్ గారెచే కర్ణాటక, అధ్యాత్మిక సంగీత విభావరి జరుగనుంది. ఆ తర్వాత వనశ్రీ రచించిన 'రస' ఐక్యం కూచిపూడి నృత్యం నాటకీయ కథ ప్రదర్శించబడుతుంది.

శ్యామ్ రక్షంద జలీల్ తో ప్రియ సారయ్యా, శేఖర్ రావ్జాని, కాసర్ల సంభాషణ, ప్రియ సర్దెయ లతో సినిమాల్లో సంగీతం, కవిత్వం అంశంపై చర్చ జరగనుంది. అనుభూతినిచ్చే ముషైరా పై అజర్ ఇక్బాల్, ఇక్బాల్ అష్హర్, ఖుష్బీర్ సింగ్ షాద్, డా. నుస్రత్ మెహదీ, పాయల మురళీకృష్ణ, పాపులర్ మెరతి, సైఫ్ నిజామి, సర్దార్ ఖలీమ్ లు చర్చించనున్నారు. అనంతరం ఆజ్ రంగ్ హై కె.శ్రీనివాసరావు, ఆచార్య జయప్రద, ఆచార్య తడకమళ్ల విజయ్ కుమార్ లచే సంగీత విభావరి ఉండనుంది. మూడవ రోజు(జనవరి 10) కథా కాలక్షేపం తో పాటు నీటిపై రాతలు అంశంపై తెలుగులో కథ చెప్పే కళశ్రీ కరుణతో బ్బిం, సన్నపురెడ్డి వెంకట్రామిరెడ్డితో చర్చా కార్యక్రమం ఉంటుంది.సినిమా మరియు పాత్రికేయ వృత్తి అంశంపై చల్లా భాగ్యలక్ష్మీతో వర ముళ్లపూడి, వడ్డి ఓం ప్రకాష్ నారాయణల మధ్య సంభాషణ ఉంటుంది. తెలుగు సాహిత్యం, సినిమా వైభవంపై మోతాలీ అనురాధతో కస్తూరి మురళీకృష్ణ, మామిడి హరికృష్ణ, శ్రీపతి వర్మ వేదాంతం ల మధ్య సంభాషణ ఉంటుంది. ఆ తర్వాత ప్రేమ కథా సంగీత నాటకం ప్రదర్శన అనంతరం 9 గం.లకు ఉత్సవం ముగుస్తుంది.పున్నమి ఘాట్ లో రాత్రి 11 గం.లకు కార్యక్రమం పరిసమాప్తమవుతుంది.





# జీతాల బకాయిలు చెల్లించాలి

-మహిళా కార్మికులపై వేధింపులు ఆపాలి

-సిఐటియూ ఆధ్వర్యంలో ఆందోళన



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న అదనపు కార్మికులకు మూడు నెలల నుంచి వేతనాలు ఇవ్వక పోతే వారు జీవనం ఎలా చేయాలని సిఐటియూ పట్టణ కన్వీనర్ రాము మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. బుధవారం సిఐటియూ ఆధ్వర్యంలో జీతాల బకాయిలు, మహిళా కార్మికులపై వేధింపులు తక్షణమే పరిష్కరించాలి, ఇతర డిమాండ్లతో కమిషనర్ చాంబర్ ముందు అందోళన చేపట్టారు. ఈ సందర్భంగా డిమాండ్లు పరిష్కారించాలని నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు వివిధ డిమాండ్ లతో కూడిన వినతిని అందించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ, కరోనా సమయంలో పురపాలక సంఘంలో 85 మందిని అదనపు కార్మికులను విధుల్లోకి తీసుకున్నారని, వారందరూ కార్మికులతో సమానంగా పని చేస్తున్నప్పటికి వారితో సమానంగా వేతనాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికి సమానంగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. ఇచ్చే అరకొర వేతనాలు సైతం ప్రతినెలా ఇవ్వడం లేదన్నారు. నెల నెలా జీతాలు సక్రమంగా అందకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అదే విధంగా 4వ డివిజన్ లో నలుగురు మేస్త్రీలు కార్మికులను వేధిస్తూ, ముఖ్యంగా మహిళా కార్మికులపై అమానుషంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. పని సమయంలో మూత్ర విరామానికి కూడా అవకాశం ఇవ్వకపోవడం, అధిక పనిభారం కారణంగా అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నా సెలవులు సైతం ఇవ్వక పోవడం తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘనంగా పేర్కొన్నారు. డివిజన్ల వారీగా 150 మందికి పైగా మహిళా కార్మికులు ఉన్నప్పటికీ, బాత్రూంలు, టాయిలెట్లు కూడా లేని దారుణ పరిస్థితి నెలకుందని తెలిపారు. వెంటనే అదనపు కార్మికులకు నెలనెలా జీతాలు సకాలంలో చెల్లించాలని, మహిళా కార్మికులను వేధిస్తున్న మేస్త్రీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, పని భారాన్ని తగ్గించి, పట్టణ విస్తీర్ణానికి అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని, సరైన పనిముట్లు నెలనెలా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ కార్యదర్శి మురళి, కోశాధికారి మల్లయ్య, ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, బాలాజీ, నాయకులు మంజు, శ్రీరాములు, కిరణ్ చంద్ర, వినోద్, రామాంజనప్ప, మహిళా నాయకులు మహేశ్వరమ్మ, చిన్ని, రత్నమ్మ, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పౌరులుగా ఎదగాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం సాగించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని మాజీ ప్రభుత్వ న్యాయవాదులు సుదర్శన్, శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక బిసి బాలుర వసతి గృహంలో యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసలు కావడం వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. స్వామి వివేకానందుడు సూచించిన మార్గంలో విద్యార్థులు పయనించి ఆదర్శవంతులుగా గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. విద్య ద్వారా సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఆ దిశగా ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్సై బ్రహ్మానంద రెడ్డి, లైజనింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు, హాస్టల్ వార్డెన్ సూర్యనారాయణ, పారా లీగల్ వాలంటీర్లు చంద్రకాంత్, మాళప్ప తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు రామాంజనేయులు వైకుంఠ సమారాధనలో పరిటాల సునీత, శ్రీరామ్

గత నెల 24న అమెరికాలో మరణించిన రామాంజనేయులు

బెంగళూరులో జరిగిన వైకుంఠ సమారాధన కార్యక్రమం



ప్రజాభూమి, ధర్మవరం

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మరిది (చెల్లెలు భర్త) గుంటూరు రామాంజనేయులు వైకుంఠ సమారాధన కార్యక్రమం బెంగళూరులో నిర్వహించారు. ఆత్మకూరు మండలం పి.సిద్దరాంపురం గ్రామానికి చెందిన గుంటూరు రామాంజనేయులు గత నెల 24వ తేదిన అమెరికాలో గుండెపోటుతో మరణించారు. పరిటాల సునీత చెల్లెలు లక్ష్మి భర్త అయిన రామాంజనేయులు దంపతులు బెంగళూరులో స్థిరపడ్డారు. వారి పెద్ద కుమారుడు మంజునాథ్ కు ఇటీవల కుమారుడు జన్మించగా గత నెల 13వ తేదీన రామాంజనేయులు దంపతులు అమెరికా వెళ్లారు. కుటుంబ సభ్యులంతా సంతోషంగా గడుపుతున్న సమయంలో.. రామాంజనేయులు తెల్లవారు జామున హఠాత్తుగా గుండెపోటుతో మరణించారు. గత బుధవారం రోజు అమెరికా నుంచి రామాంజినేయులు పార్థివదేహం బెంగళూరుకు తీసుకొచ్చి అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు. ఈ బుధవారం బెంగళూరులో రామాంజినేయులు వైకుంఠ సమారాధన కార్యక్రమం నిర్వహించగా.. ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. రామాంజినేయులు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. రామాంజినేయులు మృతి నుంచి భార్య, పిల్లలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# గంజాయి కేసులో వ్యక్తి కి జరిమానా విధించిన కోర్టు



ప్రజాభూమి,పులివెందుల

2019 వ సంవత్సరంలో గంజాయి విక్రయిస్తున్న సాతుపాటి రాముడు అలియాస్ శివాజీ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు అప్పట్లో కేసు నమోదు చేసి కోర్ట్ ముం దు హాజరు పరిచామని ఆ కేసులో పులివెందుల జ్యుడీషి యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ చంద్రశేఖర్ రెడ్డి 6000 జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి తెలిపారు. నగరిగుట్ట ప్రాంతంలో గంజాయి వికరిస్తున్న సమాచారం రావడంతో దాడులు చేయగా సాతుపాటి రాము డును అరెస్ట్ చేసి కోర్టుకు హాజరపరచడం జరిగిం దన్నారు.కేసులో గల సాక్షులను విచారించి తుది తీర్పుగా సాతు పాటి రాముడు (శివాజీ ) అను ముద్దాయికి రూ.6000 జరిమానా విధించారన్నా రు. మాదక ద్రవ్యాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత కాలంలో చాలా మంది యువత ఇలాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని వాటికి దూరంగా ఉండా ల న్నారు. అలాగే సారా గంజాయి లాంటి అసంఘిక కార్యక్రమాలకు అలవాటు పడిన విక్రయా లు జరిపిన చట్టపరమైన చర్యలతో పాటు కేసులు నమోదు ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి హెచ్చరించారు.

# గండికోట ఉత్సవాల పోస్టర్ ఆ విష్కరణ

ప్రజాభూమి,కడప సిటీ :



బుధవారంకడప జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అభివృ ద్ధి,ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలుపై నే డు పీజీర్స్ హాల్‌లో జిల్లా సమీ క్ష కమిటీ సమావేశం జరి గింది. ఈ సమావేశంలో జిల్లా ఇంచా ర్జి మం త్రి సవిత, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి,vటీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈసమావేశంలో జిల్లాలోని వివిధశాఖల అధికారులతో అభివృ ద్ధి పనుల పురోగతిపై ఆమె సు దీర్ఘంగా సమీక్షించారు.ఈ నెల 11,12,13 తేదీలలో అంగరంగ వైభవంగా జరగబోయే గండికో ట ఉత్సవాలు, 2026 ప్రచార చిత్రాలను ఆవిష్కరించారు.జి ల్లా ఖ్యాతిని చాటేలా ఉత్సవా లను విజయవంతం చేయాల ని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో కడప జిల్లాలోని అ న్ని నియోజకవర్గాల ఎమ్మెల్యే లు,జిల్లా కలెక్టర్,టీడీపీ జిల్లాఅ ధ్యక్షులు భూపేష్ రెడ్డి,అన్నిశా ఖల అధికారులు పాల్గొన్నారు.

# మోడీ బాబు జగన్ రాయలసీ మ ద్రోహులు

ఏపిసిసి నేత డా.నర్రెడ్డి తులసిరెడ్డి



ప్రజాభూమి, కడప సిటీ :

ప్రధాని మోడీ, ఏపి సిఎం చంద్రబాబు, మాజీ సిఎం జగన్ రాయలసీమ ద్రోహులని ఏపిసిసి నేత డా.నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. వీరి ఇరువురు పార్టీల నేతలు పరస్పరం పొగడ్తలు, విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. గత పదకొండు ఏళ్లుగా కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్నారని, రాష్ట్రానికి అనేక అన్యాయాలు జరిగాయన్నారు. సంజీవిని ప్రత్యేకహోదా అమలు, రాజధాని, హైకోర్టు ఒకదానిని రాయలసీమలో ఏర్పాటు కాలేదన్నారు. ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు కూడా ఇవ్వలేదన్నారు. సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు కాలేదని, దుగరాజపట్నం ఓడరేవు నిర్మాణం చేయలేదన్నారు. అలాగే కాంగ్రెస్ హయాంలో నూతన రైల్వేమార్గం మంజూరు చేసి, పెండ్లిమర్రి వరకు నిర్మాణం పూర్తి చేసిందని తర్వాత పనులు ఆగిపోయినట్లు వెల్లడించారు. కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. గాలేరునగరి, హంద్రీనీవా, తెలుగుగంగ సాగునీటి ప్రాజెక్టుల కింద ఒక్క ఎకరాకు కూడా సాగునీరు ఇవ్వలేదన్నారు. నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి ఇలా ఉంటే కొత్త ప్రాజెక్టులు చేపడుతామనడం హాస్యాస్పదమన్నారు. వీటి నిర్మాణాలు పూర్తి చేసి, ఆతర్వాత కొత్త ప్రాజెక్టులపై ఆలోచించడం మంచిదని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# వైకాపా నాయకులారా... బీటెక్ రవిని ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదు

నోరు అదుపులో పెట్టుకోండి మేము నోరు తెరిస్తే మీరు తట్టుకోలేరు

వరప్రసాద్, చిన్నప్ప ల చరిత్ర అందరికి తెలుసు



బీటెక్ రవి గురించి వైకాపా నాయకులు ఇష్టానుసా రంగా మాట్లాడితే సహించేది లేదు :టిడిపి నాయకులు

ప్రజాభూమి,పులివెందుల

వైకాపా నాయకులారా రాజకీయాలలో వ్యక్తిగత విమర్శలను మానుకోవాలని బీటెక్ రవి గురించి ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేని పక్షంలో మీ బండారాలు మొత్తం బయట పెడతాం అని , హజ్ కమిటీ చైర్మన్ షేక్ మహబూబ్ బాషా, మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, నల్లగారి భాస్కర్ రెడ్డి, పుష్ప నాథ్ రెడ్డి లు హెచ్చరించారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాల యం లో వారు విలేకరుల సమావేశములో మాట్లాడుతూ పులివెందుల మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్ ఒక చిన్న కేసులో దొరికితే మా వాళ్ళను పట్టుకొని బయటకు వచ్చాడని అందరూ తెలుసు కోవాలన్నారు.మా నాయకులు బీటెక్ రవి వారం రోజులు ప్రెస్ మీట్ లేటుగా ఇచ్చారని దానికి ఏదో పెద్ద విమర్శలు చేశారని, మా నాయకుడు అమిత్ షాతో ఉండేది మీకు తెలియదేమో, ఫోటోలు చూసినారు వార్త చూసినారు కదా అని వారు ప్రశ్నించ్చారు.పుష్ప నాథ రెడ్డి మాట్లాడుతూ యర్రబల్లె చెరువు నీళ్ల గురించి తాను ఆ పార్టీలో పనిచేసినప్పుడు చాలాసార్లు జగన్ మోహన్ రెడ్డి , ఎంపీ ల దృష్టికి తీసుకుపోయామని, అయినా కూడా యర్రబల్లె చెరువుకు వారు నీరు ఇవ్వలేక పోయారన్నారు.చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లోనే పైప్ లైన్ వేసి పూర్తి చేశారని, రవి ని ఒకసారి అడిగితే జెడ్పీటీసీ ఎన్నికల్లో సహాయం చేయండి నేను నీళ్లు తీసుకువస్తా అని చెప్పి, చెప్పిన మాట ప్రకారం ఆయన నీళ్లు ఇవ్వడం జరిగిందన్నారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మా నాయకుడిని వ్యక్తిగత విషయాలు మాట్లాడారని, వరప్రసాద్ వ్యక్తిగత విషయాలు తమ దగ్గర చాలా ఉన్నాయ న్నారు. అలాగే చిన్నప్ప అధికారాన్ని అడ్డం పెట్టుకుని వాటర్ ప్లాంట్ లో దౌర్జన్యం చేయలేదా? గతంలో బూతు ఫిలిం సీడీలు అమ్ముకుంటూ దొరికిన చరిత్ర చిన్నప్పదన్నారు అలా మానుకోక పోతే రేపు జరిగే ప్రెస్ మీట్ లో అన్ని బయటపెడ తామన్నారు.గ్యాంబ్లింగ్, మట్కా గురించి గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎవరి ఇంట్లో ఏం జరిగిందో అందరికీ తెలుసని. వైఎస్ మధుసూదన్ రెడ్డి , దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి ఐదేసి ఎకరాల భూమి ఎట్లా ఇచ్చినారు? దీనికి మీరు సమాధానం చెప్పాలన్నా రు. . బీటెక్ రవి దొంగ సర్టిఫికెట్లు తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. పులివెందులలో వేల కోట్లతో పనులు చేశామంటున్నారు, ఎక్కడ జరిగినాయి? మీ కార్యకర్తలకు 7 శాతం కమిషన్లు తీసుకుని ఇచ్చారు. ఆ కమిషన్లు కూడా మీ ఇంటికే పోయినా యని వారు గుర్తు చేశారు. హౌసింగ్ కాలనీలో నాసిరకం పనులు చేపట్టారని, ప్రభుత్వం మారగా నే మీ వైకాపా ఎమ్మెల్యే వందల కోట్ల సామాగ్రిని ఎత్తుకెళ్లిపోయారని వారు గుర్తు చేశారు. బీటెక్ రవి తన సొంత నిధులు పెట్టి రైతులకు సహాయం చేస్తున్నారని అవినీతి రాజకీయాలు మార్చుకోక పోతే మీ బ్రతుకు అంతా బయట పడతామని హెచ్చరించారు.

# ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా పని చేస్తూ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

18 నెలల్లో రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ

ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం

ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా పనిచేస్తూ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, 18 నెలల్లో రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి జరిగిందని,కమిటీలతోనే పార్టీ బలోపే తం అవుతుందని, రైతులను దగా చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రజా సమస్యల పరిష్కా రమే వైకాపా లక్ష్యం అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారంఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వమే అని చేతల ప్రభుత్వం కాదని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణం అన్నారు . రైతుల సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.<



ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వకపోవడం ఏమిటి అన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురు చూస్తున్నారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పుడు నుండి పెండింగ్లో ఉన్న పనులు ఇంతవరకు పూర్తి చేయడం లో విఫలమైందన్నారు. దారుణమన్నారు. కూటమి కుట్రలను తిప్పికొ ట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

అంతకు ముందుగా పులివెందులనియోజక వర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయనసుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో శరవాణిలో మాట్లాడి పరిష్కరిం పజేశారు.


Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

# పిల్లల చదువుపై పైకప్పు ముప్పు...!

- విద్యా మందిరమా? ప్రమాద గృహమా?
- దొరవారిసత్రం మండలం పూలతోట హైస్కూల్‌లో కూలిపోతున్న మౌలిక వసతులు

ప్రజాభూమి ప్రతినిధి – సురేష్ దొరవారి సత్రం ప్రత్యేక కథనం :

పాఠశాల అంటే భవిష్యత్తుకు బాట వేసే ఆలయరా కానీ దొరవారిసత్రం మండలం పూలతోట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువు కన్నా భయమే ఎక్కువగా కనిపిస్తోంది. తరగతి గదుల్లో కూర్చున్న విద్యార్థుల తలపై నుంచే ప్లాస్టర్ ఊడిపడుతున్న పరిస్థితి నెలకొంది. ఎప్పుడు ఏ పైకప్పు కూలిపోతుందో తెలియని స్థితిలోనే బోధన కొనసాగుతోంది. వివరాలకు వెళ్తే....దొరవారిసత్రం మండలం పూలతోట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుస్థితి విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో ఆందోళన కలిగిస్తోంది. తరగతి గదులు, కార్యాలయ గదులు, వరండాల పైకప్పులు శిథిలావస్థకు చేరాయి. పైకప్పుల నుంచి ప్లాస్టర్ ఊడిపడుతూ, ఇనుప స్లాబులు బయటపడిన దృశ్యాలు భయానకంగా మారాయి. ఎప్పుడు ఏ భాగం కూలిపోతుందో తెలియని పరిస్థితుల్లోనే పాఠాలు కొనసాగుతున్నాయి.



**పైకప్పుల నుంచి ఊడిపడుతున్న ప్లాస్టర్...**

తరగతి గదులు, కార్యాలయ గదుల పైకప్పులపై పెద్ద ఎత్తున ప్లాస్టర్ ఊడిపోవడంతో పాటు పగుళ్లు ఏర్పడ్డాయి. కొన్ని చోట్ల స్లాబ్‌లోని ఇనుప రాడ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వర్షాకాలంలో పైకప్పుల నుంచి నీరు చుక్కలుగా కారి గదులలోకి చేరుతున్నట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు.

**వరండాలు, స్తంభాల్లో పగుళ్లు...**

పాఠశాల వరండాల్లోని స్తంభాల అడుగుభాగాల్లోనూ, పైభాగాల్లోనూ పగుళ్లు ఏర్పడి ప్రమాదకర స్థితిలో ఉన్నాయి. విద్యార్థులు తరగతులకు వెళ్లే సమయంలో ఈ వరండాలే ప్రధాన మార్గాలు కావడంతో ప్రమాద ముప్పు పొంచి ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

**కార్యాలయ గదుల్లోనూ ఇదే పరిస్థితి...**

ప్రధానోపాధ్యాయ కార్యాలయం, సిబ్బంది గదుల పైకప్పుల పరిస్థితి కూడా అంతే దారుణంగా ఉంది. గోడలపై తేమ, పాత పెయింట్ ఊడిపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. పాఠశాలలో కనీస భద్రతా ప్రమాణాలు కూడా లేవన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**తక్షణమే మరమ్మతులు చేయాలని డిమాండ్**

విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాల భవనాలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాత భవనాల స్థితిని పరిశీలించి, అవసరమైతే తరగతులను ప్రత్యామ్నాయ భవనాల్లో నిర్వహించే ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యా ఆలయాలే ప్రమాద కేంద్రాలుగా మారుతున్న ఈ పరిస్థితిపై ప్రభుత్వం, విద్యాశాఖ తక్షణ చర్యలు తీసుకోకపోతే అనుకోని ప్రమాదాలకు బాధ్యత ఎవరిది?

## శాంతి భద్రతలపై ఆందోళన



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

తెలుగు రాష్ట్రాల్లో శాంతి భద్రతలు దెబ్బతింటున్నాయని, మైనారిటీలకు సంపూర్ణ భద్రత కల్పించాలని కోరుతూ శ్రీకాళహస్తి స్థానిక ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం జరిగింది. క్రైస్తవ, ముస్లిం మైనారిటీలపై జరుగుతున్న దాడులను తక్షణమే అడ్డుకుని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వక్తలు డిమాండ్ చేశారు. గత ఆదివారం అనంతపురం కోర్టు రోడ్డులో సువార్త ప్రచారానికి వెళ్లిన వారిపై దాడి జరిగిందని, వాహనాన్ని ధ్వంసం చేసి భక్తులను గాయపరిచారని పేర్కొన్నారు. దుండగులపై సెక్షన్ల వారీగా కేసులు నమోదు చేసి, బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్ర తెలంగాణ క్రైస్తవ హక్కుల పరిరక్షణ కమిటీ ఫౌండర్. సుందర్ రాజ్, స్థానిక అసోసియేషన్ ప్రెసిడెంట్ వి. అంబ్రూష్ తదితరులు పాల్గొన్నారు. త్వరలో ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు.

## మూడవ రోజుకు ప్యాక్ రిలే నిరాహార దీక్షలు



ప్రజాభూమి ప్రతినిధి – కోట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగస్తుల జెఏసి ఆదేశం మేరకు కోట మండలంలో పని చేస్తున్న ప్యాక్ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరుకొన్నాయి. ఈ సందర్భంగా బుధవారం డీసీసీబీ ఆవరణలో ప్యాక్ ఉద్యోగులు ప్లకార్డులు చేతపట్టి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోట మండల జేఏసీ అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ..సహకార సంఘాల ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ రిలే నిరాహార దీక్షలు 9వ తేదీ వరకు నిఘా ఘట్టంగా జరుగుతాయి అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 36ను భేషరతుగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. 9వ తేదీ వరకు న్యాయమైన తమ డిమాండ్ల కొరకు రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు జరుగుతాయని తరువాత ప్రభుత్వం స్పందించకుంటే జేఏసీ ఆదేశాను సారం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఊనుగుంటపాలెం సీఈవో శ్రీనివాసులు రెడ్డి, ఆర్.అవధానం కోటి, కొత్తపాలెం, శ్రీనివాసులు సిద్ధవరం, కే.శ్రీనివాసులు, తిన్నెలపూడి, కరుణాకర్ రెడ్డి చిట్టెడు, ప్యాక్ సిబ్బంది_.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు...

## కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు...

### – ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్ :



తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తప్పకుండా తగిన గుర్తింపు లభిస్తుందని స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం ఉత్తమ కార్యకర్త అవార్డులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీఉవిద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తించి ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని, కార్యకర్త బాగుంటే పార్టీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, నాయకులు పేట బాలాజీ రెడ్డి, గాదిపాకుల గోపీనాథ్, బషీర్, మురళి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు.

## కోటలో పారిశుద్ధ్య పనులు పరుగులు పెట్టిస్తున్నారు -నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలని వాసుల విజ్ఞాపన మేరకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఇప్పుడు సంక్రాంతి పండుగ సందర్భంగా కోట పంచాయతీలో పారిశుద్ధి పనులు ముమ్మరంగా చేపట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం కోట నార్త్ గిరిజన కాలనీ నందు జెసిబి సహాయంతో పేరుకుపోయిన చెత్తా చెదారం రోడ్లకు అడ్డంగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి ట్రాక్టర్ల ద్వారా వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..కోట పంచాయతీ పరిధిలో ఉన్న దళితవాడ, ముస్లిం వీధి, ఎన్సిఆర్ నగర్, రవి నగర్, ఆకుతోట వీధి, గమల్లపాలెం, శ్యామసుందరపురం అన్ని ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు యంత్రాల సహాయంతో రోజుల వ్యవధిలో పూర్తి చేస్తామని తెలిపారు...

## కంచి గురు ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రై ఫ్రూట్స్ వాటర్ బాటిల్ పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి– వెంకటగిరి టౌన్

వెంకటగిరి మండలం పెట్లూరు గ్రామం నందు వైఎస్ఆర్సిపి కంచి గురు ప్రసాద్ ఆధ్వర్యంలో తిథి భోజన్ కార్యక్ర మంలో భాగంగా విద్యార్థులకు డ్రై ఫ్రూట్స్ ,చైన్ వాటర్ బాటిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పెట్లూరు హైస్కూల్ నందు ప్రతి విద్యార్థులందరికీ వైఎస్ఆర్సిపి కంచి గురు ప్రసాద్ చేతుల మీదుగా వాటర్ బాటిల్, డ్రై ఫ్రూట్స్, చైన్ పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా కంచి గురు ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నా వంతు విద్యార్థులకు సహాయం అందించడం నాకు సంతోషమని నా వంతు సహకారం స్కూలుకు ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణ, నిజాయితీ, నాయకత్వ లక్షణాలు, ఇతరులతో స్నేహంగా ఉండటం, చురుకుదనం, మరియు కొత్త విషయాలు నేర్చుకోవాలనీ తెలియపరిచారు.నాయకత్వ లక్షణాలతో విద్యార్థులు సమాజాన్ని అర్థం చేసుకొనే మంచి నాయకులుగా తయారవుతారని చెప్పారు. మార్కులు మాత్రమే జీవితం కాదని, తమకు ఆసక్తి ఉన్న రంగంలో ప్రతిభచూపాలన్నారు. సాంకేతికత రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతున్నట్లు, విద్యార్థుల ఆలోచనలు సైతం వినూత్నంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ పెంచల బాబు, టీచర్లు లక్ష్మ,స్వర్ణలత, రాంప్రసాద్, లక్ష్మ శ్రీదేవి, ఉమాదేవి, గ్రామస్తులు నక్కల రాజా, జ్ఞానగారి సురేష్, మన మాస నాగరాజు, లాలాపేట నాగరాజా, కంటిపల్లి మురళి, కంటిపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు తదితరులు ఉన్నారు.





## కాకాణీ..నీ జీవితంలో ఏ రోజైనా ఒక్క నిజం చెప్పావా

ప్రజాభూమి ప్రతినిధి – సర్వేపల్లి

నెల్లూరు జిల్లా కండలేరు స్పిల్ వే విషయంలోనూ నోరు పారేసుకున్నావ్.. ఈ రోజు ఏమైంది. స్పిల్ వే నుంచి 100 క్యూసెక్కుల డిశ్చార్జ్ కూడా ఉండదని జంగిల్ క్లియరెన్స్ చేయడం, కాలువలు తవ్వడం వృథ అన్న కాకాణి. కండలేరు జలాశయం నిండు కుండగా మారడంతో నిన్నటి నుంచి స్పిల్ వే ద్వారా నీటి విడుదల. ప్రస్తుత పరిస్థితులను బట్టి 500 క్యూసెక్కులకు పైగా వదలడంతో ఉధృతంగా సాగుతున్న వరద ప్రవాహం. మొంథ, దిత్వా తుఫాన్లను దష్టిలో ఉంచుకుని అధికారులను అప్రమత్తం చేసి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అప్పట్లోనే సూచించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. అధికారులు యుద్ధ ప్రాతిపదికన స్పందించి స్పిల్ వే దిగువ భాగంలో నీరు సాఫీగా పారేందుకు మార్గం సుగమం చేయడంతో పాటు పర్వతాపురం వద్ద వాగులో అడవిలా మారిన కంప్రతుమ్మ చెట్ల తొలగింపు. 500 క్యూసెక్కులు విడుదల చేసినా సాఫీగా సాగిపోతున్న ప్రవాహం. 2015లో 44 వేల క్యూసెక్కుల పైగా ప్రవాహం ఉన్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో పర్వతాపురం, అంకుపల్లి, వావింటపర్తి ప్రజలకు ఇబ్బంది లేకుండా శాశ్వతంగా పనులు చేసేందుకు ప్రతిపాదించిన అధికారులు. సొంత మండలంలో మంచి పనులు జరుగుతున్నా ఓర్వలేక సోమిరెడ్డిని అసభ్య పదజాలంతో దూషించడమే పనిగా పెట్టుకున్న కాకాణి గోవర్ధన్ రెడ్డి..





## పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ

### శ్రీకాళహస్తి రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి రెడ్డిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీకాళహస్తి పుర పాలక సంఘం లో పారిశుధ్య కార్మికులుగా పని చేస్తున్న 80 మంది మహిళలకు బుధవారం శారీస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బి.చెంచు రెడ్డి మాట్లాడుతూ.. ఉడతా భక్తిగా తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు చీరలు పంపిణీ చేశామని తెలిపారు. ఇటీవల వి.బి పురం మండలంలో తుఫాన్ కారణంగా కళతూరు చెరువు తెగిపోవడంతో దళిత కాలనీ కోలుకోలేని విధంగా నష్టపోయారు. ఈ సంఘటన తెలుసుకున్న తాము శ్రీకాళహస్తి రెడ్డిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘటన స్థలానికి చేరుకొని 680 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఇప్పుడిప్పుడే పురుడు పోసుకుంటున్న తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరిన్ని సాంఘిక సేవలో పాల్గొంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి రెడ్డిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.చెంచు రెడ్డి, డి.సునీల్ కుమార్ రెడ్డి, డి.ముని రెడ్డి_.మహేంద్ర నాథ్ రెడ్డి, ఎస్.ప్రభాకర్ రెడ్డి, ఆర్.కే.ప్రసాద్ రెడ్డి, రాజా రెడ్డి, శేషారెడ్డి, చంద్రారెడ్డి, రఘు రామిరెడ్డి, రఘునాథరెడ్డి, రవికుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, గిరిధర్ రెడ్డి, గురవారెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు...



## చంద్రగిరి నియోజకవర్గ భూ సమస్యలపై కలెక్టరేట్ లోరెవెన్యూ క్లినిక్..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని భూసమస్యలకు గురువారంఉదయం 10.00 గం. లకు తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించి రెవిన్యూ క్లినిక్ నిర్వహించబడునని తహాశీల్దార్ శివ రామ సుబ్బయ్య తెలిపారు. ప్రజల భూ సమస్యలకు వీలయినంత వరకు అక్కడే పరిష్కారం చూపుట ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం. కావున మన నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలంలోనిప్రజలందరూ పాల్గొని వారి యొక్క భూ సమస్యలు పరిష్కరించుకోవాల్సిందిగా తెలిపారు.

## తిరుమల పవిత్రత పై జరిగిన కుట్రను ఛేదించిన తిరుపతి పోలీసులు

## ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుమల



తిరుమలలో మద్యం బాటిల్ లు దర్శనం, పోలీస్ అతిథి గృహం సమీపంలో పదుల సంఖ్యలో మద్యం బాటిల్ లు, నిద్రపోతున్న నిఘా..మద్యం మత్తులో గతంలో అనేక మార్లు ఘర్షణ జరిగినా కూడా మేల్కొని భద్రత వ్యవస్థ, అలిపిరి టోల్ గేట్ ద్వారా నిత్యం మద్యం తిరుమలకి అని కొన్ని ఖాళీ బాటిల్ కి సంబంధించిన ఫోటోలతో పాటు వైరల్ అవుతుండగా..టీటీడీ, పోలీస్ మరియు విజిలెన్స్ విభాగాలు అప్రమత్తం అయ్యి తనిఖీలు చేపట్టడం జరిగింది. వివిధ బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేయగా..తిరుమల టూ టౌన్ హెడ్ కానిస్టేబుల్ రూప్ శేఖర్ నాయుడు బృందం వారు తిరుమల బాలాజీ కాలనీ ప్రాంతంలో పరపెట్ గోడ వెనుక చెట్ల సమీపంలో 180 మి.లీ. గల 9 మద్యం పాత ఖాళీ సీసాలు గుర్తించి తగు చర్య నిమిత్తం ఫిర్యాదు చేయగా.. తిరుమల టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. ప్రాథమిక దర్యాప్తులో పాత ఖాళీ మద్యం సీసాలకు మరియు పోలీస్ గెస్ట్ హౌస్ కి ఎలాంటి సంబంధం లేదని నిర్ధారించడం జరిగింది. దర్యాప్తులో భాగంగా చుట్టు ప్రక్కల వున్న కమాండ్ కంట్రోల్ తో పాటు, వివిధ ప్రదేశాలలో సిసి_మెరాలు పరిశీలించి అన్నీ ఆధారాలు సేకరించడం జరిగింది. మరియు సాంకేతిక దర్యాప్తు నిర్వహించడం జరిగింది. ఎక్సైజ్ డిపార్టుమెంటు వారి సహకారంతో ఖాళీ సీసాల పైన వున్న ఆధారాల ద్వారా.. కొనుగోలు చేసిన దుకాణాలను గుర్తించడం జరిగింది. ఈ కేసులో కొంత మంది సాక్షలను మరియు వీడియో రికార్డు చేసిన వ్యక్తులను విచారించడం జరిగింది. ఇప్పటి వరకు జరిగిన దర్యాప్తులో గుర్తించిన విషయాలు..సిసి_మెరాల పరిశీలన, వాహన రాకపోకలు, ఇతర సాంకేతిక దర్యాప్తు ద్వారా తిరుపతి నందు వైసార్సీపీలో కార్యకర్తగా ఉండు ఆళ్ళపాక.కోటి అను వ్యక్తి కొంత మందితో చేతులు కలిపి వారి ప్రోద్బలంతో తిరుమల తిరుపతి దేవస్థానం వారితో పాటు పోలీస్ డిపార్ట్మెంట్ వారిని టార్గెట్ చేసి పథకంలో భాగంగా కొన్ని పాత ఖాళీ మద్యం సీసా బాటిల్లను తిరుపతి నుండి తీసుకొని వచ్చి వారు ముందుగా అనుకున్న విధంగా ఖాళీ మద్యం బాటిల్ లను తిరుమల బాలాజీ కాలనీ ప్రాంతం లోని కౌస్తుభం అతిథి గృహం కాంపౌండ్ వాల్ బయట చెట్ల పొదల వద్ద పడవేసి ఆ తర్వాత 04.01.2026వ తేదీ తిరుమలకు వచ్చి, తమ ముందస్తు ప్లాన్ లో భాగంగా కోటి, నవీన్ కు తెలుపగా.. నవీన్ వెంటనే మోహన్ కృష్ణ కు తెలిపినాడు. పోలీస్ అతిది గృహం వద్ద మద్యం సీసాలు అని ప్రచారం చేయడం ద్వారా తాను పని చేస్తున్న సంస్థలో తన గుర్తింపు పెంచుకోవాలి అని కుట్ర పూరితంగా ముగ్గురు కలిసి రాష్ట్రానికి, టీడీపీ కి మరియు ప్రపంచంలో ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసి, అటుపై సెన్సేషన్ కలుగ జేసి, వారు టీడీపీకి మరియు గవర్నమెంట్ కి చెడ్డ పేరు తెప్పించాలానే విధంగా ఈ దుశ్చర్య కి పాల్పడ్డారు. ఈ నేరపూరిత కుట్రలో ఉమ్మడి ఉద్దేశాన్ని నెరవేర్చడంలో భాగంగా..మొదటి ముద్దాయి ఆళ్ళపాక.కోటి మరియు రెండవ ముద్దాయి సాక్ష స్టాఫ్ ఫోటో గ్రాఫర్ మోహన్ క్రిష్ణ అను వాళ్ళను ఈ దినము అనగా 07-01-2026వ తేది సాయంత్రము 03:00గంటలకు, తిరుపతి, జూపార్క్ రోడ్డు లోని దేవలోక్ వద్ద అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఈ నేరానికి ఉపయోగించిన రెండు మొబైల్ ఫోన్ లను, ఒక షిఫ్ట్ డిజైర్ కారును, ఒక లాప్టాప్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. సదరు మొబైల్ ఫోన్ లను తగు పరిశీలన నిమిత్తం ఫోరెన్సిక్ ల్యాబ్ కి పంపడం జరుగుతుంది. ఈ కేసులో రెండవ ముద్దాయి మోహనక్రిష్ణ ఉద్దేశ్యపూర్వకముగా తన మొబైల్ ను దాచిపెట్టి తన ఫోన్ పోయినట్లుగా చెబుతూ..పోలీసుల దర్యాప్తుకు సహకరించడం లేదు. ఈ ప్రవర్తన అతని నేర స్పృహ మరియు దర్యాప్తుకు సహకరించని ఉద్దేశ్యాన్ని మరింత బలపరుస్తున్నది. ఈ కేసులో మూడవ ముద్దాయి వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కార్యకర్త అయిన నవీన్ పరారీలో ఉన్నందున అతనిని పట్టుకోవడం కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కుట్రలో దాగి వున్న ఇతర వ్యక్తుల పాత్ర గురించి అన్నీ కోణాల్లోనూ దర్యాప్తు చేయడం జరుగుతుంది. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామిని తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క పవిత్రతని కాపాడటంలో టీటీడీ, విజిలెన్స్ వారి సహకారంతో మున్ముందు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షంచేదిలేదు. సోషియల్ మీడియాలో తిరుమల తిరుపతి దేవస్థానంకి సంబంధించిన విషయాలను అధికారిక నిర్ధారణ కాకుండా ఎవరైనా ప్రచారం చేస్తే వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. స్వామి వారి పాదాల చెంత వున్న మనమంతా దేవస్థానం యొక్క పవిత్రతకు కట్టుబడి ఉండాలి అని కోరడమైనది...